రాధాస్వామి

# దయాల్ స్వరూప్ ఆనందరావు మహారాజ్

# వాగమృత వర్షిణి

## (సత్సంగముల సంకలనం)

అనువాదం

**జ్యోతిరాణి**

ప్రోత్సాహకులు

**దయాల్ ఆనందరావు మహారాజ్**

**దయాల్ శివమంగళ్ సింగ్ మహారాజ్**

ప్రకాశకులు

**శివ సాహిత్య ప్రకాశన మండలి**

ప్లాట్ నెం.7, ఏ.ఓ.సి.గేట్

వెస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్.



దయాల్ స్వరూప్ ఆనందరావు మహారాజ్

# పీఠిక

హుజూర్ దయాల్ ఆనందరావు మహారాజ్ గారి సత్సంగములు సత్సంగీయులకు మార్గదర్శనం చేస్తాయి. ఇహపరాలలో ప్రవర్తించే విధానాన్ని సూచిస్తాయి. వారు అనేక సంవత్సరాల పాటు ఆధ్యాత్మిక పీఠంపై ఉండి సత్సంగీయుల సంఖ్య, సత్సంగ కేంద్రాల సంఖ్య విస్తరింప చేశారు. అందరికీ ఆత్మీయుడూ, గురువూ అయ్యాడు. హిందీలో ఉన్న సంత్ సాహిత్యాన్ని తాను తెనిగించాడు. అనువదింపజేశాడు.

ఆయన సత్సంగములను క్యాసెట్లలో ధ్వని ముద్రితం చేసిన శ్రీ దాత్రిక సత్యనారాయణ గారు గ్రంథరూపంలో తేవాలని ఆశించి ఈ ప్రచురణ కార్యాన్ని ప్రోత్సహించారు. ఈ పుస్తకం రావడానికి ఆయన సంకల్పం, పట్టుదలలే కారణం. వారికి నా అభినందనలు! తెలుగు పాఠకులకు ఇది ఎంతో ఉపయోగపడగలదు. వారికి పరమార్థ పథప్రదర్శనం చేయగలదు. అనువదించి, ప్రింటింగ్ ప్రెస్ పనులు నిర్వహించిన శ్రీమతి జ్యోతిరాణిగారిని హుజూర్ మహారాజ్ గారు ఆశీర్వదించి ఆరోగ్యం, ఆనందం, శాంతి ప్రసాదించుగాక.

నిజామాబాద్ ‘శివ్’
27-1-2006 శివ మంగళ సింగ్

# అభినందనలు

హుజూర్ ఆనందరావు మహారాజ్ గారు ప్రవచించిన సత్సంగముల క్యాసెట్‌లలో ఉన్న వాటిని శ్రద్ధగా విని యథాతథంగా రాసి సత్సంగీయులకు అందిస్తున్నటువంటి ఆచార్యులు మరియు రచయిత్రి అయిన చిరంజీవి జ్యోతిరాణికి నా హృదయపూర్వక ఆశీర్వాదములు అందిస్తున్నాను. వీటి ముద్రణకు తగిన పూర్తిభారాన్ని భరిస్తున్న శ్రీ దాత్రిక సత్యనారాయణగారికి నా హృదయపూర్వక అభినందనలు.

విద్యానగర్ ఇట్లు
హైదరాబాద్ ఆచార్యులు ఎం. ఈశ్వరయ్య
27-01-2006

# అమృత మూర్తికి అంజలి ఘటించి...

**దియా సంగ్ సత్ కా మిలా సత్ కా జీవన్।**
**తేరే నామ్ పర్ శీష్ తన్ మన్ హై అర్పణ్॥**

సద్గురువు సత్సంగం ప్రసాదించటం వలన సత్ జీవనం లభించింది. అలాంటి గురువుకు శిరస్సు, మనసు, తనువు అర్పిస్తున్నానంటారు దాతా దయాల్ జీ మహారాజ్. అది ఆయన గురువును ఉద్దేశించి చెప్పినా మనందరికీ మార్గదర్శనం చేస్తోంది.

పూజ్యులు, గురు దేవులు శ్రీ ఆనందరావు మహారాజ్ మనందరికీ ఆరాధ్య దైవం. ఆయన ప్రతి సత్సంగికీ గురువూ, భగవంతుడూ అయ్యారు. తల్లీ, తండ్రీ, తోడబుట్టిన వాడు, ఆత్మ బంధువు, మిత్రుడు సర్వం సమస్తం తనే అయి మనల్ని నడిపించారు. పరమార్థ విద్య నేర్పడమే గాక సత్సంగాలలో తమ అమృత వాక్కులను కురిపించి మనలను కృతార్థులను చేశారు. మన మానసాలను పరమాత్మ వైపు మళ్ళించారు. నిత్యజీవనంలో ఎలా నడుచుకోవాలో నేర్పారు. ప్రాపంచిక కష్టసుఖాల సమస్యలకు సైతం పరిష్కారం చెప్పేవారు. సలహాల నిచ్చేవారు. ఆ అమృత మూర్తి భౌతికంగా మన నుండి దూరమైన రోజున అనాథలమయ్యామన్న భావన ప్రతి వారిలోనూ కలిగి విలవిలలాడి పోయాం. గురువంటే జ్ఞానమనీ, వివేకమనీ ఆయన చెప్పేవారు. అయినా ఆయన మన మధ్య ఉంటే బాగుండేదని ఇప్పటికీ బాధ పడుతూనే ఉన్నాం. సత్సంగీయులందరి హృదయ మందిరాలలో ఆయన ఆనాడూ, ఈనాడూ కొలువు దీరి ఉన్నారు. ఉంటారు.

ఏ సత్సంగిని కదిలించినా మహారాజ్‌తో తమకు గల అనుబంధాన్ని పరిచయాన్ని, ఆయన తమ పట్ల చూపిన ప్రేమాభిమానాలను, దయను, పరమార్థ పథ ప్రదర్శకులైన తీరును, సాధనాభ్యాసాలు చేయించిన వైనాన్ని, తమ లౌకిక సమస్యలను పరిష్కరించిన తీరును కథలు కథలుగా అశ్రునయనాలతో చెబుతారు. అందరి అనుభవాలను ఒక చోట చేర్చి అక్షర బద్ధం చేస్తే ఒక బృహద్గ్రంథం తయారవుతుంది.

ఉత్తరప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ నుండి ఆచార్య ఉమేశ్‌చంద్రవర్మ గారి సంపాదకత్వంలో వెలువడిన 'మహర్షి శివ వార్త' అనే రాధాస్వామి సత్సంగ మాసపత్రికలో దాదాపు ఓ సంవత్సరం పాటు ప్రతినెలా హిందీలో దయాల్ ఆనందరావు మహారాజ్ గురించి 'మేరే గురుదేవ్‌కే బారేమే' అనే శీర్షికలో రాశాను. అది చదివి ఉత్తరాది సత్సంగీయులు చాలా మంది నన్ను అభినందించారు.

మహారాజ్ ఇచ్చిన సత్సంగాలను కేసెట్లలో ధ్వని ముద్రితం చేసి దాత్రిక సత్యనారాయణగారు సత్సంగలోకానికి మహోపకారం చేశారు. వాటిని పుస్తకం రూపంలో తెస్తే బాగుంటుందన్న శుభ సంకల్పం వారికి కలిగి కొన్ని కాసెట్లు ఇచ్చారు. వాటిని విని, రాసి, తెలుగులోకి అనువదించమని ఆదేశించారు. అలా రాసినవే ఈ సత్సంగాలు.

నాకీ అవకాశం కలిగించిన శ్రీ దాత్రిక సత్యనారాయణ గారికి కైమోడ్పులు.

పూజ్యులు, గురుదేవులు శ్రీ ఆనందరావు మహారాజ్ గారి సత్సంగాలను తెనిగించే అదృష్టం సద్గురువు కృప వల్లనే కలిగింది. ఈ పనిని ఆయనే చేయించుకున్నాడని నా విశ్వాసం.

గురు దేవులు ఆనందరావు మహారాజ్‌కూ, దాతా దయాల్‌జీ మహారాజ్‌కూ, పరమ దయాల్ జీ మహారాజ్‌కూ, దయాల్ శివ మంగళ సింగ్‌జీ మహారాజ్‌కూ ఆచార్యులు ఈశ్వరయ్య మహారాజ్‌కూ, సమస్త సత్సంగ సోదర సోదరీమణులకు శత కోటి ప్రణామాలర్పిస్తున్నాను. అందరికీ రాధాస్వామి.

**- జ్యోతిరాణి**

హైద్రాబాద్
25-01-2006.

# విషయ సూచిక


పేజీ నెంబరు

1. గురువు పరిపూర్ణుడు ........ 1
2. విశ్వాసం ........ 12
3. శుభేచ్ఛ ........ 22
4. కర్మ నియమం ........ 28
5. సమవస్థ ........ 37
6. శబ్దసాధన ........ 45
7. గురు జ్ఞానం ........ 55
8. సాయుజ్య స్థితి ........ 64
9. లక్ష్యం కోసం ........ 75
10. సూర్యదర్శనం ........ 85


***

# గురువు పరిపూర్ణుడు

## దయాల్ ఆనందరావు మహారాజ్ సత్సంగం - 1989
## ఏ.ఓ.సి.గేట్, సికింద్రాబాద్.

రాధాస్వామీ నామ్ కీ బలిహారీ, గురు నామ మహా మంగళకారీ।
రాధాస్వామీ నామ్ కో, జో గావే తర్ జాయే॥
కలి క్లేశ్ సబ్ నాశ్ హో, దుఃఖ్ మేటే సుఖ్‌పాయ్॥
ఇస్ నామ్ కీ మహిమా హై భారీ
రాధాస్వామీ నామ్ కీ బలిహారీ॥గురునామ॥1॥

ఐసా నామ్ అపార్ యహ, భేద్ న కోయీ జాన్।
జో జానే సో పార్ హై, జగ నహి జన్మె ఆన్॥
మిలితీ హై బంధ సే ఛుటకారీ,
రాధాస్వామీ నామ్ కీ బలిహారీ॥గురునామ॥2॥

రాధాస్వామీ గాయకర్ జనమ్ సుఫల్ కర్ లే।
యహీ నామ్ నిజ నామ్ హై మన్ అపనే ధర్ లే॥
నహి కృత్రిమ్ నామ్ హో హితకారీ।
రాధాస్వామీ నామ్ కీ బలిహారీ॥గురునామ॥3॥

రాధా సూరత్ కా మూల్ హై, స్వామీ శబ్ద కా మూల్।
నిజ స్వరూప్ కే వృక్ష మే, డాల్ పాత్ ఫల్ ఫూల్।
యహ నామ్ నహీ హై సంసారీ।
రాధాస్వామీ నామ్ కీ బలిహారీ॥గురునామ॥4॥

భైరక్ స్వామీ అద్భుతీ రాధా నిరఖనిహార్।
అవుర్ న కోయీ లఖ సకే, శోభా అగమ అపార్॥
నిజ సురత్ హై శబ్ద కీ దర్‌బారీ।
రాధాస్వామీ నామ్ కీ బలిహారీ॥గురునామ॥5॥

గుప్తరూప్ జహా ధారియా, రాధాస్వామీ నామ్।
బినా మెహర్ నహి పావయీ, జహా కోయీ విశ్రామ్॥
బడభాగీ కోయీ హో అధికారీ ।
రాధాస్వామీ నామ్ కీ బలిహారీ॥గురునామ॥6॥

**అలఖ అగమ్ అనామ్ కా, రాధాస్వామీ నామ్।**
**త్రిలోకీ కే హై పరే, రాధాస్వామీ ధామ్॥**
**వహా రంగ్ న రూప్ న రేఖారీ।**
**రాధాస్వామీ సామ్ కీ బలిహారీ॥గురునామ॥7।**

**గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వరః**
**గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురువేనమః**

రాధాస్వామి

గురుపూర్ణిమ ప్రతిసంవత్సరం కరీంనగర్‌లో జరుపబడుతుంది. గత 34 సంవత్సరాలుగా ఈ ఉత్సవం అక్కడ నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం కూడా అక్కడ గురుపూర్ణిమ జరిగింది. చుట్టుపక్కల ప్రాంతాలనుండి సత్సంగీయులు వచ్చారు. సత్సంగం జరిగింది. అన్నదానం జరిగింది. స్వర్గీయ గౌరిశెట్టి వెంకటయ్యగారి సుపుత్రులు, సోదరుడు తదితర కుటుంబ సభ్యులందరూ ఎంతో శ్రద్ధాభక్తులతో సేవచేశారు. గురుపూర్ణిమ ఏమిటి! గురువు పూర్ణుడు, పరిపూర్ణుడై ఉన్నాడు. మన ఋషులు చాలా పండుగలను ఏర్పాటు చేశారు. దసరా, దీపావళి, రక్షాబంధన పర్వం, జన్మాష్టమి, శ్రీరామనవమి తదితర పండుగ రోజులవలెనే గురుపౌర్ణమిని కూడా నిర్ధారించారు. గురుపూర్ణిమ ఏమిటి? గురువుకు పూర్ణ జ్ఞానం ఉంది. గురుపూజలో అందరి పూజ ఇమిడి ఉంటుంది. ఇస్లాంలో కూడా ముర్షద్ పరస్తి ని అంగీకరించారు. దేవతలు పరిపూర్ణులు కారు. వారికి హద్దులున్నాయి. వాయుదేవుడు గాలినిస్తాడు. జలదేవత జలం ప్రసాదిస్తాడు. అగ్ని దేవుడు అగ్నినిస్తాడు. ఒక్కొక్క దేవతలో ఒక్కొక్క గుణం ఉంటుంది. కానీ గురువు అన్నిటిలో పరిపూర్ణుడు. గురువు పరిపూర్ణుడు కనుక గురువు ధ్యానం చేస్తే నీకు పూర్ణత్వం లభిస్తుంది. అసంపూర్ణుడిని ధ్యానం చేస్తే అసంపూర్ణంగా ఉండిపోతావు. అపూర్ణుడివే అవుతావు. కనుక గురువు గొప్పదనం, మహాత్మ్యం అద్భుతమైనది.

**గురుబ్రహ్మ గురువిష్ణు గురుదేవో మహేశ్వరః**
**గురుసాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురువేనమః**

సృష్టి ఉత్పత్తికి అధిష్ఠాత బ్రహ్మదేవుడు. సృష్టి ఉత్పత్తి ఎలా చేస్తాడు? జ్ఞానం వలన. గురువే జ్ఞానం. జ్ఞానం లేకుండా సృష్టించలేదు. కనుక బ్రహ్మ యొక్క

జ్ఞానం గొప్పది. బ్రహ్మ కంటే బ్రహ్మ యొక్క జ్ఞానం మహత్తరమైనది. విష్ణువు కంటే విష్ణువు యొక్క జ్ఞానం గొప్పది. పాలన, పోషణ ఆయన కర్తవ్యాలు గనుక వాటికి సంబంధించిన జ్ఞానం గొప్పది. గురువు పూర్ణుడు. దేవతల ఉపాసన చేస్తే, దేవతలను ఉపాసిస్తే అసంపూర్ణంగా మిగిలిపోతావు. విష్ణువు ఉపాసన చేస్తే అసంపూర్ణంగా ఉండిరిపోతావు. గురువును ఉపాసిస్తే పరిపూర్ణుడవుతావు. గురువు ప్రాముఖ్యాన్ని అన్నిమతాలూ అంగీకరించాయి.

'ముర్షదేకామిల్' అంటారు. ఈ జ్ఞానం మారుతూ వస్తుంది. దీనికి స్థాయిలున్నాయి. మాతాగురు. మన తొలిగురువు తల్లి. తల్లి కూడా గురువే. ఎంతో జ్ఞానమిస్తుంది. ఆమె తన సంతానానికి ప్రపంచాన్ని పరిచయం చేస్తుంది. "పుత్రా! ఇదిగో నీ తండ్రి. ఇతడు నీ అన్న. ఈమె నీ అక్క" అని చూపిస్తుంది. ఈ జ్ఞానానికీ స్థాయిలున్నాయి. తల్లి తరువాత తండ్రి. ఆయన 'పితాగురు'వై విద్య నేర్పిస్తాడు. ఉద్యోగం ఇప్పిస్తాడు. పెళ్ళి చేసి గృహస్థిని చేస్తాడు. ఈ జ్ఞానం తండ్రి ద్వారా నీకు లభిస్తుంది. మాతాగురువు, పితాగురువు తరువాత విద్యాగురువు. విద్యాగురువు మనకు విజ్ఞానం ప్రదానం చేస్తాడు. చదువుసంధ్యలు నేర్పుతాడు. పరమార్థ జ్ఞానం ఇచ్చేవాడు మహాపురుషుడు. ఆయన పరమార్థ జ్ఞానం ప్రసాదించి పూర్ణగురువు దర్శనం చేయిస్తాడు. అంతర్ముఖులమైన మనం అంతరంగంలో ఏ పూర్ణగురువు దర్శనం చేసుకుంటామో ఆయన సద్గురువు. సద్గురువు ఎవరు? ఏమిటి? సత్యమైన జ్ఞానమే సద్గురువు. దీనిని అర్థం చేసుకొని, సాధన చేసి, ఆధ్యాత్మిక స్థానాలను దాటి మనం మానవ జీవనలక్ష్యం నెరవేర్చుకుంటే అది సత్యజ్ఞానం. గురుపదానికి చేరుకునే మార్గం చూపిస్తాడు. ఎక్కడ మనం భగవంతుని స్థానంలో నివాసులమవుతామో అది సద్గురువు స్థానం. సద్గురువు అంటే దేహధారి కాదు. లోగడ జ్ఞానాలిచ్చిన వారంతా దేహధారులే. గురుసేవ ఏమిటి? మీరు చేసే సేవ లోకాచారం. ఆదర్శం, గౌరవం ఇవ్వటం. కానీ అసలైన గురుసేవ ఏమిటి?

**దర్శన్ కరే బచన్ పుని సునే-సున్ సున్ కర్ నిత్ మన్ మే గునే**
**గున్ గున్ కర్ కాఢ్ లియా తిస్ సారా-సార్ కాఢ్ తిస్ కరే అహారా॥**
**కర్ అహార్ పుష్టి హునా భాయీ-జగ భవ భయ సబ గయే నసాయీ॥**

ఇది లోకాచారం. బాహ్యసేవతో తరించిపోతామని మీరనుకుంటే పొరపాటు.

బాహ్య సేవచేసి తరించలేవు. మరి ఏ సేవ చేస్తే తరించడానికి సాధ్యపడుతుంది? నీ ఇష్ట దైవం పూర్తి సహాయం తీసుకొని ఆయన వచనాలను విని ఆ వచనాల సారం మొత్తం గ్రహించుకొని, అంతరంలో సాధన చేసి ధృపద ధామానికి చేరుకుంటే ఇదీ సత్యమైన సేవ. ఈ సేవ ఎందుకు చేయాలి? మహా పురుషులు నిరంతరం భగవదన్వేషణలో, చింతనలో ఉంటారు. వారు ప్రపంచంలో ఉంటున్నా భగవంతునిలో ఉంటారు. ఆయన ధ్యానంలో ఉంటారు. వారి సాంగత్యం నీవు చేస్తే, వారివెంట ఉంటే వారి ప్రభావం నీ పైన పడుతుంది. దానితో పాటే నీవు వారి సేవ చేస్తావు గనుక, ఆయనకు నీ సుఖదుఃఖాలు తెలుస్తుంటాయి. నీ సేవకు కృతజ్ఞతగా నీ పై వాత్సల్యంతో ఉంటాడు గనుక వారు సాధన స్థితిలో ఉన్నప్పుడు నీవు ఆయనకు జ్ఞాపకం వస్తే నీ కష్టం నివారణవుతుంది. గురుశిష్యుల సంబంధం ఇందుకే ఉంది. గురువు వెంట ఉండాలి. నీ ఆచరణ వలన నీ జీవనం నిర్మించుకో. బాగుచేసుకో. ఆయన ఆచరణ ప్రభావం నీ పై పడుతుంది.

ఆయన లోపలినుండి వచ్చే ఆశీస్సు వల్ల నీ రక్ష జరుగుతుంది. నీవు చెడుపని చేయబోతే ఆయన వచనాలు జ్ఞాపకానికి వస్తాయి. అవి నీ మనసును హెచ్చరిస్తాయి. "జాగ్రత్త! ఈ పనిచేయకు" అని ఆపుతాయి. ఏదైనా కఠిన సమస్య వచ్చినపుడు, దానిని పరిష్కరించుకునే జ్ఞానం లేనప్పుడు దేహధారి గురువు తన అనుభవంతో నీకు సలహా ఇస్తాడు. సత్యమార్గం చూపుతాడు. కానీ పని మాత్రం నీవే చేయాలి. ప్రపంచం పిచ్చిది. అజ్ఞాని. గురువు నీ కర్మను నశింపచేయడు. నీ జన్మజన్మల కర్మలను గురువు తరుగుతాడా? నశింపజేస్తాడా?

దాతాదయాల్ దగ్గరకు ఒక కుష్టు వ్యాధిగ్రస్థుడు వచ్చాడు. దాతాదయాల్ దృష్టి ప్రసరించాక అతని రోగం తగ్గింది. అతడిని చూసి మరో కుష్టురోగి దాతాదయాల్ దగ్గరకు వచ్చాడు. పరోపకారం కోసం పనులు జరుగుతుంటాయి. దాతాదయాల్ కు అతడు కొంత డబ్బిచ్చాడు. సేవచేశాడు. కానీ రోగం తగ్గలేదు. కొన్నాళ్ళకు కన్నుమూశాడు. ఆ రోగి కుటుంబీకులు దాతాదయాల్ గురించి చెడుగా ప్రచారం చేశారు. "ఇంత డబ్బు తిన్నాడు. రోగం నయం చేయలేదు" అని కనిపించిన వారందరికీ చెప్పి దుష్ప్రచారం చేశారు. దాతాదయాల్ వారినేమీ అన్లేదు. "అననీ" అనేవారు. "మహారాజ్! వాళ్ళిలా మీ గురించి అంటున్నారు" అని ఎవరైనా చెబితే "అననీయండి" అనేవారు. ఇక్కడ అసలు విషయమేమిటంటే

కుష్ఠువ్యాధి నయం చేసే శక్తి దాతాదయాల్‌కుంటే మరి ఎందుకు నయం చేయులేదు? మొదటి రోగికి మాత్రం ఆయన తగ్గించాడా? లేదు. ఆ రోగి కర్మలు తరిగిపోయినందున వ్యాధి తగ్గింది. ఎవరికర్మను వారే అనుభవించవలసి ఉంటుంది. ఎవరూ ఎవరికీ ఏమీ చేయజాలరు. దాతాదయాల్ ఒక శబ్దం రాశారు.

**"కోయీ దుఖ్ సుఖ్ కా నహి దాతా, తేరే హీ హై భూల్ సబ్।**
**కర్మ అపనే కర్‌తే హై, అనుకూల్ అవుర్ ప్రతికూల్ సబ్॥**

గురుమహరాజ్ ఎవరి కర్మనూ తరగడు. ఎవరికర్మ వారే అనుభవించాలి. గురువు నీ కర్మను నశింపచేస్తాడని, తగ్గిస్తాడని సేవచేయకండి. ఈ భ్రమలోకి వచ్చి మోసపోకండి.

**కోయీ దుఃఖ్ సుఖ్ కా నహి దాత్, తేరే హీ హై భూల్ సబ్।**
**కరమ్ అపనే కరతే హై అనుకూల్ అవుర్ ప్రతికూల్ సబ్॥**

తనకు సోకిన కుష్ఠువ్యాధిని దాతాదయాల్ జీ నయం చేశాదని ఒక సత్సంగీయుడు చెప్పాడు. దాతాదయాల్ జీ మహారాజ్ దయకు ఆ సత్సంగి ఎంతగానో కృతజ్ఞతలు చెప్పుకున్నాడు. ఆ వ్యాధిని దాతాదయాల్ తగ్గించలేదు. అతని కర్మ వలన తగ్గింది. పరమదయాల్ జీ మహారాజ్ ఎన్నో సార్లు చెప్పారు.

"మహారాజ్! అనేక సంవత్సరాలుగా నాకు సంతానం లేదు. మీరు ప్రసాదం ఇచ్చారు. దాని ఫలితంగా నాకు సంతానం కలిగింది" అని ఎందరో స్త్రీలు పరమదయాల్ జీ మహరాజ్‌కు చెప్పేవారు. పరమదయాల్ జీ మహారాజ్ కూతురికి పెళ్ళై 12 సంవత్సరాలైనా సంతానం కలగలేదు. అనేకసార్లు ఆమె మహారాజ్ నుండి ప్రసాదం తీసుకుంది మరి. అయినా సంతానం కలుగలేదు. మరి "ఇచ్చేవాడిని నేనా? కాదు. వారి వారి విశ్వాసాలు, కర్మఫలితాలు" అనేవారు పరమదయాల్ జీ మహారాజ్. ఏ మహారాజైనా నీ కర్మలు తగ్గింపచేయడు. నీ ఆధ్యాత్మిక మజిలీల, గమ్యాల మార్గం చూపించి, ఆ మార్గం పై నడిపిస్తాడు. నీ అదృష్టవశాన కర్మలు తరిగిపోతే భగవంతుని దయ. కబీర్ ఎంతో స్పష్టంగా చెప్పాడు.

**న కియా న కర్ సకా, కర్ నే యోగ్ శరీర్।**
**జో కుఛ్ కియా హరినే కియా, భయో కబీర్ కబీర్॥**

ఈ సత్యాన్ని చెప్పాక ఎంతైనా సేవచేయి. గురువు పై ఏ భారం ఉండదు. ఇది వాస్తవం. మోసపోకండి. భ్రమలలో పడి సేవ చేయకండి. దాతాదయాల్ జీ మహారాజ్ ధామం నిర్మాణం జరుగుతోంది. దాతాదయాల్ జీ రూపం శిష్యుల అంతరంగంలో సాక్షాత్కరించేది. దాతాదయాల్ జీ మహారాజ్ భగవంతుడని నమ్మేవారు. ఆయనే తమకు పుత్రులను ప్రసాదించాడని నమ్మేవారు. ధామం నిర్మాణం జరుగుతోంది. పరమదయాల్ జీ అక్కడకు వెళ్ళి చూశాడు. ధామం నిర్మాణానికి సత్సంగీయుల నుండి వస్తున్న డబ్బు భ్రమలకు లోనై, మోసంతో వస్తున్నదని గమనించాడు. అందుకే ఆయన “దాతా! నీ ధామం పాడుపడుతుంది. కూలిపోతుంది” అని స్పష్టంగా చెప్పాడు.

దాతాదయాల్ జీ అంటాడు.

**కోయి దుఃఖ్ సుఖ్ కా నహి దాతా తేరే హీ హై భూల్ సబ్।**
**కర్మ అపనే కర్‌తే హై, అనుకూల్ అవుర్ ప్రతికూల్ సబ్॥1॥**

**కర్మ ప్రధానతా కీ, క్యా నహీ తుఝ్ కో సమఝ్।**
**కర్మ సే ఆనంద హై అవుర్, కర్మ హీ హై సూల్ సబ్॥2॥**

**యహ జగత్ హై వాటికా, కర్‌తే హై ప్రాణీ ఆకే కామ్।**
**కర్మ కే అనుసార్ ఇన్ కే, కాంటే హై అవుర్ ఫూల్ సబ్ ॥3॥**

**జో రగేగా వహ రగా జాయేగా నిస్సందేహ ఆప్।**
**ప్రేమీ జన్ హీ పాతే హై అవుర్ ప్రేమ్ కే బహు మూల్ సబ్ ॥4॥**

**అపనీ కర్‌నీ ఆప్ భర్‌నీ, పడతీ హై సంసార్ మే ।**
**అపనే ఘుర్ కీ ఆప్ ఉఠాయ,**
**కర్‌తే హీ హై చూల్ సబ॥5॥**

**కిస్ భరమ్ మే తూ పడా అవురోన్ కీ బాతేం ఛోడ్ దే।**
**కామ్ మే లగ్ అపనా కర్ లే కర్మ నిజ అనుకూల్ సబ్ ॥6॥**
**రాధాస్వామి నామ్ భజ్, ఝగడోం సే బచ్ కర్ రహ సదా।**
**జో నహీ సమఝా తో పఢ్‌నా లిఖనా హోగా ధూల్ సబ్॥7॥**

అపనీ కర్‌నీ ఆప్ భరనీ, కర్ తే హై సంసార్ మే–ఓ మానవా! నీ కర్మలకు నీవే బాధ్యుడివి. ఆ కర్మలను నీవే అనుభవించ వలసి ఉంటుంది. గురువు దగ్గరికైనా వెళ్లు, బాలాజీ దగ్గరికైనా వెళ్ళు, రామేశ్వరానికైనా వెళ్ళు–చేయవలసినది

నీవే. అనుభవించవలసినది నీవే! చూడు, ఇందులో రెండు విషయాలున్నాయి. మనషులతో చెడు కర్మ జరిగి పోతుంది. ఏమనిషైనా చెడు కర్మ చేయడు. **కానీ** తప్పనిసరై గత్యంతరం లేక చేయవలసి వస్తుంది. ఈ తప్పనిసరి-**ఎలా** అవుతుంది? నీ పూర్వ జన్మల కర్మ వలన.

**'బుద్ధి కర్మాను సారణి'**

నీ గతకర్మలు, నీ ప్రస్తుత వాతావరణం, నీ అజ్ఞానం నీతో కర్మలు చేయిస్తాయి. ఈ కర్మ ఫలం నీవు అనుభవించవలసి వస్తుంది. దీనికి పరిష్కార మార్గం ఉంది. సంతుల దగ్గరికి వస్తే, సంతులు చూపించిన మార్గం పై నడిచి ఆచరిస్తే కర్మలు తరిగిపోతాయి. త్రికుటి ఒక మజిలీ. ఆ త్రికుటిలో కర్మలు దగ్ధమవుతాయి. అనగా ఏమిటి? నీవు అనుభవించే అవసరం లేకుండానే స్వప్నంలో నశించిపోతాయి. నీవు సాధకునివి గనుక శబ్దం నీకు దారి చూపించింది. కనుక శరీరంతో ఆ కర్మలను అనుభవించక పోయినా నీవు తరించిపోతావు. అవి ఇక నిన్ను వేధించవు, బాధించవు. పరమ దయాల్ జీ ఈ విషయం గురించే ఒక సత్సంగంలో తన అనుభవాన్ని ఉదహరించాడు. ఆయన బస్రే బగ్దాద్‌లో ఉన్నప్పుడు ఎంతో సాధన చేశాడు. సాధనా సంపన్నుడైన ఆయనకు రాత్రి నిద్రలో ఒక కల వచ్చింది. ఆయన తమ ఊళ్ళోని తమ పురోహితుని కుమార్తెతో సంభోగం చేసినట్లు కనిపించింది. తల బాదుకోసాగాడు. పురోహితుని కుమార్తె దేవకన్య! అయ్యో! నాకిలాంటి ఆలోచన ఏనాడూ లేదు. ఎందుకిలా కల వచ్చింది అనుకుని ఎంతగానో బాధ పడ్డాడు. వెంటనే తన తండ్రికి తన కలను గురించి ఉత్తరం రాసి "నాన్నగారూ! నేనెంతో బాధ పడుతున్నాను." అంటూ ముగించాడు. మరొక ఉత్తరం తన గురువు గారైన దాతా దయాల్ జీ కి రాశాడు. "మహారాజ్! నేను సాధన చేస్తున్నప్పటికీ ఇలాంటి స్వప్నం ఎందుకు వచ్చింది? నాకు ఏ నాడూ ఇలాంటి సంకల్పం లేనే లేదు. మనసులో కోరిక లేదు. మరి ఇలాంటి కల ఎందుకు వచ్చింది?"

తండ్రి దగ్గర నుండి జవాబు వచ్చింది. "నీ గ్రహాలే అలా ఉన్నాయి. వాటి ప్రభావంతో నీవు ఇలాంటి పని చేయవలసి ఉంది. చేశావు. గ్రహాలు వివశుడిని చేశాయి" అని రాశాడాయన. ఆయన జ్యోతిష్యుడు గనుక తన ఆలోచనా విధానాన్ననుసరించి అలా జవాబిచ్చాడు. దాతా దయాల్ జీ ఏమని

జవాబిచ్చాడు? "ఫకీర్! పూర్వజన్మలో నీది ఓ చెడు కర్మ ఉంది. నీవు సాధనా సంపన్నుడవు. సాధన చేస్తావు, అంతరంలో స్థానాలను దాటి వెళ్ళావు. ఇది శరీరంతో అనుభవించవలసి ఉన్నా నీ సాధనా సంపన్నత ప్రభావం వలన స్వప్నంలో జరిగింది. జాగ్రదివస్థలో చేసేది స్వప్నంలో జరిగిపోయింది". గురువు ఇచ్చిన నామముకు, శిష్యుని నిరంతర సాధనకు ఇంతటి ఫలితం ఉంటుంది. గురువు ఈ సహాయం చేస్తాడు. గురువు పూర్ణుడు. మనను పూర్ణులను చేస్తాడు. ప్రతి మనిషీ తన కర్మను అనుభవిస్తాడు. కొందరు చెడు కర్మలు చేస్తారు. తరువాత దాన ధర్మాలు చేస్తారు. పరోపకారం చేస్తారు. ఇక ఆ చెడు కర్మ చేసినందుకు శిక్ష పడదనుకుంటారు. "ధర్మశాలలు కట్టించాను. అన్నదానం చేశాను. ఫలానా దేవాలయానికి సహాయం చేశాను ఇక నా చెడు కర్మలు తరిగిపోతాయి" అని భావిస్తారు. తరిగిపోవు. చెడు కర్మల ఫలం నీకు లభిస్తుంది. మంచి కర్మల ఫలం నీకు లభిస్తుంది. భగవంతుడు నీకు ధనమిచ్చాడు. సంపదలిచ్చాడు. బంగళాలిచ్చాడు. అందమైన భార్య నిచ్చాడు. వాటన్నిటితో పాటు ఒక వ్యాధినీ ఇచ్చాడు. ఒక్క రోగం వలన పై సుఖాలన్నీ సమాప్తం అవుతాయి. ఆనందాన్ని హరిస్తాయి. సంతోషం ఉండదు. ఆ రోగం కారణంగా మిగిలిన వస్తువులన్నీ వృధా అవుతాయి. ఏం లాభం? ఈ భ్రమలో ఉండకూడదు. చెడు కర్మల శిక్ష కూడా పడుతుంది. మంచి కర్మల ఫలితం కూడా లభిస్తుంది.

కార్లో వెళ్ళేవారు ఎంతో సుఖ పడుతున్నారని కాలినడకన వెళ్ళే వారను కుంటారు. కార్లో వెళ్ళేవారినడుగు! ఎన్ని కష్టాలో చెబుతారు. కారు ఉండటం అంటే తేలికైన పనా? యాక్సిడెంటవుతుంది. పోలీసుల దగ్గరికి వెళ్ళాల్సి ఉంటుంది. చాలాన్లు పడతాయి. డ్రైవర్ మంచివాడు దొరకడు. సర్వీసింగ్ కివ్వాలి!.... ఎన్నో రకాల సమస్యలు! రామచంద్రను కారుకొనుక్కోమని నేనే చెప్పాను. అతడు కొన్నాడు. తనకు విశ్రాంతిగా ఉంటుందని డ్రైవర్‌ను పెట్టుకున్నాడు. అతడు చీటికీ మాటికీ దానిని సర్వీసింగ్ కిచ్చాను డబ్బు ఇమ్మనేవాడు. "మహారాజ్ చూశారా? కారు లేనప్పుడు నాకు ఏ చింతా లేదు. ఇప్పుడు డ్రైవర్ టైర్ చెడిపోయిందంటాడు. డబ్బిమ్మంటాడు. ఇంట్లోకి డబ్బు కావాలి. ఇమ్మంటాడు" అని తన సమస్యలు ఏకరువు పెట్టి "కారు కొనకముందే బాగుండేది" అన్నాడు. అందరికీ సమస్య లుంటాయి. కనుక మిత్రులారా! పూర్ణ గురువు సహాయం తీసుకొనండి. పూర్ణ గురువు సద్గురువే. సద్గురువును అన్వేషిస్తే ప్రపంచంలో జీవించటం సులభతరమవుతుంది.

**ఓం పూర్ణ మదం పూర్ణ మిదం పూర్ణాత్ పూర్ణ ముదచ్యతే।**
**పూర్ణస్య పూర్ణ మాదాయ పూర్ణ మేవా వశిష్యతే॥**

పూర్ణుని ధ్యానం చేస్తే నీవు కూడా పూర్ణుడవవుతావు. అపూర్ణునీ ధ్యానిస్తే అసంపూర్ణుడిగానే ఉంటావు. పూర్ణుని ధ్యానం అంటే దేహధారి గురువు కాదు. దేహధారి గురువుతో సాధన నేర్చుకుని అంతరంలోని మజిలీలను, స్థానాలను దాటి ధృపద ధామమునకు చేరుకో. అక్కడ పూర్ణ గురువున్నాడు. దేహధారి గురువు పూర్ణ గురువు కాదు. "నేను గురువును కాను" అని దాతా దయాల్ అనేవాడు. సేవకులలో అధమసేవకుడు 'శివ్' అని పుస్తకాలలో రాసేవాడు. సత్సంగీయుల చెప్పుల వద్ద కూర్చునే 'శివ్' అని రాసేవాడు. ఎంతటి దీనత్వమో చూడండి. అహంకారం ఉందా? కనుక మిత్రులారా? గురువెవరు? గురువు పూర్ణుడు. గురుపూర్ణిమ ఎందుకు చేయబడుతుంది? ఈ జ్ఞానాన్ని అర్థం చేసుకోవడానికే! దసరా ఎందుకు చేస్తారు? దసరా జ్ఞానం మీకు కలగాలని దసరా ఏర్పాటైంది. మనిషి తన దశేంద్రియాలను జయించిన తరువాత ఒక స్థితిని పొందుతాడు. అది దసరా. మనం పండుగలా చేస్తున్నది దసరా కాదు. ఇంట్లోని చెత్తా చెదారం దులుపుతారు. దుకాణాలు శుభ్రం చేస్తారు. "ఎందుకు చేస్తున్నావయ్యా" అంటే "దసరా పండుగ వస్తోంది మహారాజ్" అంటారు. అసలైన దసరా గురించి ఏమీ తెలియదు.

గురుమతం ప్రేమ మతం. గురు మార్గం ప్రేమమార్గం. గురు సేవ చేయండి. ఆవేశానికి లోనై గురు సేవ చేయకండి. అర్థం చేసుకుని చేయండి. గురువు కృప పొందడానికి, గురువు దగ్గరికి రావడానికి లక్ష్యం ఏమిటి? ఎందుకు వస్తాం? ఏం పొందాలని వస్తాం? కనుక సాధన సంపన్నులు కండి. మీ లోపల మార్పు తీసుకురావాలి! అంతరంలోకి ప్రవేశించాలి! అంతర్ముఖుడవై పూర్ణ గురువు దర్శనం చేసుకోవాలి. పూర్ణ గురువు ఎక్కడున్నాడు? మీ అంతరంలోనే ఉన్నాడు. పూర్ణ గురువు బయట ఎక్కడోలేదు. స్వామీజీ మహారాజ్ అంటాడు.

**"గురు కో పూరణ్ మాన్ తేరే భలే కీ కహుం"**

ఇందులో భావం ఉంది. గురువులో నీవు లోపాలు చూస్తావు. అప్పుడు నీ భావం, భక్తి, నీ విశ్వాసం, నీ శ్రద్ధ అన్నీ సమాప్తమావుతాయి. సేవ కల్తీదీ, పనికి రానిదీ అవుతుంది.

నీవు నమ్ముకున్న గురువు పూర్ణుడనుకో. ఆయనలోని లోపాలు లెక్కించకు.పరమ దయాల్ జీ మహారాజ్ స్టేషన్ మాస్టర్ గా ఉన్న రోజుల్లో దాతా దయాల్ జీ మహారాజ్ ఆయన దగ్గరికి వెళ్ళాడు. పరమ దయాల్ జీ సత్సంగం ఏర్పాటు చేసి నగరంలోని ప్రముఖులను, ఇతరులను పిలిచాడు. అందరూ వచ్చి కూర్చున్నాక దాతా దయాల్ జీ ఎంతకీ సత్సంగం మొదలు పెట్టలేదు. గుడగుడమని హుక్కా పీలుస్తూ కూర్చున్నాడు. హుక్కా పీల్చటం సిక్కులకు ఇష్టం ఉండదు. "ఇదేం గురువు? హుక్కా తాగుతున్నాడను" కున్నారు వారు. మరికొందరు ఎదురు చూడసాగారు. గంట రెండు గంటలు గడిచాయి. ఒకరొక్కరూ లేచి వెళ్ళిపోసాగారు. చివరగా ఐదారుగురు మాత్రం మిగిలారు. "మీరు కూడా ఎవరైనా వెళ్ళాలనుకుంటే వెళ్ళండి" అన్నాడు దాతా దయాల్. ఆ తరువాత "ఫకీర్! తలుపు మూసేసి గొళ్ళెం పెట్టు" అన్నాడు. ఆ తరువాత రెండు గంటల పాటు ఏకధాటిగా సత్సంగ సందేశమిచ్చాడు. అంత అద్భుతమైన సత్సంగం తను ఎప్పుడూ విన్లేదన్నాడు పరమ దయాల్ జీ. "ఫకీర్! నేను నీకు సత్సంగం ఇవ్వడానికి వచ్చాను. ఆసక్తి లేని వారి కోసం కాదు" అన్నాడు దాతా దయాల్ జీ. అక్కడి వారు దాతా దయాల్ పీలుస్తున్న హుక్కాను చూశారే తప్ప ఆయన జ్ఞానాన్ని కాదు. "ఫకీర్! నా సత్సంగానికి వేలాది మంది జనం వస్తే సంతోషించేవాడిని కాను. వీళ్ళకు నేనేం సత్సంగమివ్వాలి. నా దగ్గరికి తెలివైన వారు, అర్థం చేసుకుని ఆచరించగల అర్హులు ఐదుగురు వచ్చినా ధన్యుడ ననుకుంటాను. 15,000 జనం, 13 వేల జనం వస్తే ఏం చేస్తారు. వచ్చి కూర్చుంటారు. వెళ్ళిపోతారు. అందులో అసలైన సత్సంగీయులు, అర్హులు చాలా కొద్ది మందే ఉంటారు. వాస్తవాన్ని, సత్యాన్ని, పరమాత్మను అన్వేషించే వారి కోసమే సత్సంగం. ఆకలి గొన్న వారికోసమే అన్నం. దాహం గొన్నవారి కోసమే నీళ్ళు. ఇతరులకు కాదు. నా సత్సంగానికి కొద్ది మంది వచ్చినా చాలు. అర్హులై ఉండాలి" అన్నాడు దాతా దయాల్ జీ.

కనుక గురువులోని లోపాలను చూడకు. అవి గానీ పట్టించుకుంటే నీ శ్రద్ధ, భావం, విశ్వాసం అన్నీ నశిస్తాయి. మహా పురుషులైన గురువులు తమ దగ్గర ఒక లోపాన్ని కావాలనే పెట్టుకుంటారు. ప్రజలందరి దృష్టి దాని మీదకే మళ్ళుతుంది. అక్కడే పరమార్థం పట్ల శ్రద్ధ గలవారూ లేని వారూ ఎవరో తెలిసిపోతుంది.

**నింద్యా చౌకిదార్ బితాయీ।**
**ఆన్ బీజ అంతర్ ధస్ కే పాయీ॥**

గురువులు ఇలా తమ చుట్టూ దోషమనే కంచె ఎందుకు ఏర్పరచు కుంటారు? తన దగ్గరికి అనర్హులు రాకూడదని, అర్హులే రావాలనీ! కనుక గురువును సంపూర్ణంగా అంగీకరించాలి. విశ్వసించాలి.

పూర్ణ గురువు దేహధారి కాదు. దాతా దయాల్ మహాజ్ఞాని. మహా పురుషుడు. జీవితమంతా పరమార్థానికే వినియోగించాడు. పెళ్ళయ్యాక మాతాజీ అనగా ఆయన సతీమణి కేవలం ఆరు సంవత్సరాలు మాత్రమే జీవించి ఉంది. నిండు యవ్వనంలో ఆమె దేహాంతమైంది. ఆయన మళ్ళీ పెళ్ళి చేసుకోలేదు. పరమార్థంలో గడిపాడు. రాధాస్వామి మతానికి ఆయన వ్యాసుడు అంటారు. భాయీ జీ మహారాజ్ ఇంట్లో ఆయన భోజనం చేస్తుండటం చూశాను. రెండు పుల్కాలు, ఉడికిన పప్పు. అంతే అందరూ అదే తినేవారు. అలాంటి అద్భుత వ్యక్తి ఇంత వరకూ నాకు మళ్ళీ కనిపించలేదు. గురుపూర్ణిమను పురస్కరించుకుని కరీంనగర్‌లో మూడు సత్సంగాలిచ్చాను. ఇవాళ ఆదివారం. మహాంకాళి పూజలు చేస్తారు. మేకలు కోస్తారు. వద్దు. ఏ మనిషైనా మరొక మనిషిని చంపితే ఉరిశిక్ష వేస్తారు. కానీ ఈ కోళ్ళూ, మేకలు కోస్తున్న వారికి ఎవరూ శిక్షవేయరు. దేవికి బలివ్వాలనుకుంటే నీలోని కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలను బలివ్వు. వాటిని నాశనం చేసి నీ శుద్ధ వృత్తులను పైకి తరలించు. ఊర్ధ్వ ముఖ ప్రయాణం ప్రారంభించు. ఇదే దేవీ పూజ. అది చేయటం రాదు. చేయలేదు. నోరు లేని జంతువుల గొంతు కోస్తారు. కామక్రోధాదులను పారతరమలేక పోయావు. అది నీ వశంలో లేదు. నీలోని కామ, క్రోధం, లోభం, మోహం, అహంకారాలను ముందుగా దగ్ధం చేయాలి. అవి మాడి మసై పోయాకే అంతర్ముఖంలో మజిలీలు నిర్ణయింపబడతాయి. అరిషడ్వర్గాలు నీలో ఉన్నంత వరకు నీవు పరమాత్మ సన్నిధికి చేరలేవు. ఇదీ రహస్యం. వాస్తవాన్ని లోకాలు అర్థం చేసుకోలేదు. తమ జిహ్వాచాపల్యం కోసం నోరులేని జీవులను చంపి తినటం ఏం న్యాయం? ఆలోచించండి. కళ్ళు తెరవండి.

అందరికీ రాధాస్వామి.

# విశ్వాసం

## దయాల్ ఆనందరావు మహారాజ్ సత్సంగం

**గురు భగవాన్ దోనోం ఖడే కిస్‌కో కరూం నమన్।**
**శరణాగత్ గురుదేవ కీ భగవన్ దియే మిలాయె॥**

రాధాస్వామి.

"ఆస్ ఆస్ జీవకహే, ఆస్ జమ్ కీ ఫాంస్!"

ఆశ ఏమిటి? ప్రపంచపు ఆట. ఆశా, తృష్ణా, మోహం ఒకదాని వెంట మరొకటి ఉన్నాయి. విశ్వాసం కలగనివారిని ఆశ వేధిస్తుంది. విశ్వాసం దృఢమైతే వారినిక ఆశ వేధించదు. ఆశ ప్రాపంచికం. ప్రాపంచిక మనిషి ఆశలలో చిక్కుకొని ఉంటాడు. వందరూపాయలు దొరికితే రెండువందలు ఉంటే బాగుండుననే ఆశ, రెండువందల దొరికితే నాలుగువందలు కావాలని ఆశ, వెయ్యి దొరికితే లక్ష కోసం ఆశ పెంచుకుంటారు. ఇలా ఆశ పెంచుకుంటూ చనిపోయేటపుడు యముని తన్నులు తింటాడు. ప్రస్తుత కాలంలో లక్షలు కాదు, కోటి రూపాయల గురించే మాట్లాడుతుంటారు. లక్షలలో తృప్తి లేదు. కోటి కోసం ఆశ. ఇది యముని ఉరి వంటిది.

ఉత్తరం రావాల్సి ఉంటే ఈ రోజొస్తుందో, రేపొస్తుందో, ఎల్లుండి వస్తుందో అని ఎదురు చూస్తుంటారు. ఎంతలా ఎదురు చూసినా ఉత్తరం రాకపోయే సరికి "ఏమైంది? ఉత్తరం రావటం లేదు. ఉన్నాడా పోయాడా? ఇంకా ఉత్తరం రాయటం లేదు" అని విసుక్కుంటాడు మనిషి. కానీ అంతలోనే ఆశ అతడిని ఊరడిస్తుంది. "వస్తుందిలే రేపు"...అని. అపనమ్మకంలో నమ్మకం. ఎపుడైతే అపనమ్మకం కలిగిందో అక్కడ నమ్మకం సహాయపడుతుంది. పన్నెండవుతోంది. పోస్ట్‌మాన్ వస్తాడు కాబోలు అని ఆశగా చూడటం మళ్ళీ మొదలవుతుంది. ఇలా ప్రపంచం ఆశ పై నిలిచి ఉంది. ఆశ పెరిగిన వారికి విశ్వాసం కలగదు.

ఒక సాధువు ఉండేవాడు. సన్యాసం తీసుకోక ముందు అతడు గృహస్థు. ఇంట్లో ఏ అవసరాలు తీరడం లేదు. జీతం చాలటం లేదు. విసుగొచ్చి వైరాగ్యం పుచ్చుకొని సాధువయ్యాడు. ఊరవతల అడవిలోకి వెళ్ళి ఓ చెట్టుకింద కూర్చుని 'రామ,రామ' అంటూ భజన చేసుకోసాగాడు.

**అజగర్ కరే న చాకిరీ, పంఛీ కరే న కామ్।**
**దాస్ మలూకా కహ గయే, సబ్ కే దాతా రామ్॥**

భగవంతునికి దయ కలిగింది. "అయ్యో పాపం! చెట్టుకింద కూర్చున్నాడు! ఏం తింటాడు" అని చింతించి ఎవరి మనసునో కదిలించి బుద్ధి పుట్టేలా చేశాడు. ఏర్పాటు జరిగింది. ఈ సాధువు కూర్చున్న చోటికే ఒక వ్యక్తి వచ్చి ఒక సజ్జరొట్టె, పచ్చడి ఇచ్చి వెళ్ళాడు. సాధువు సగం రొట్టె తిన్నాడు. మిగతా సగం రేపటి కోసం దాచుకున్నాడు. రేపు తనకు రొట్టె దొరుకుతుందో లేదోనని ముందు జాగ్రత్త పడ్డాడు. ఇవాళ ఎవరు పంపారో రేపు కూడా వారే పంపుతారనే విశ్వాసం అతడికి లేదు. సగం రొట్టె గుడ్డలో చుట్టి చెట్టుకు కట్టాడు. మర్నాడు ఒక రొట్టె రాగానే దానిలోది సగం తిని సగం దాచాడు. ఇదిలా ఉండగా మరొక సంతు కూడా ఆ నదీతీరానికి మరో వైపున్నాడు. అతడికి భగవంతుని పై దృఢవిశ్వాసం ఉంది. ప్రతిరోజూ సరిగ్గా పన్నెండు గంటలకు నదిలో నౌకపై వచ్చేవాడు. నౌకలో ఉన్న వారందరినీ తనతో పాటు దిగమని తీసుకువచ్చేవాడు. అతడు నిలిచిన చోటికి జనమే కాక సమస్త జంతువులు వచ్చేవి. అది ఆ సంత్ మహిమ. వాళ్ళకు భోజనం రావటం ఆలస్యమైతే, "భగవాన్! నీకేమైంది? ఇంతాలస్యం చేస్తున్నావు? మేం వచ్చాం. ఆకలితో ఉన్నాం. నీ పీఠాన్ని, సింహాసనాన్ని కదిలిస్తాను. నిన్ను లేపేస్తాను" అని అరిచేవాడు. అంతలో అప్సరసలు మృష్టాన్నభోజనాలు తెచ్చి అందరికీ వడ్డించేవారు. పులికి కావలసిన ఆహారం పులికి, ఏనుగు తినే ఆహారం ఏనుగుకి, మనిషికి కావలసిన భోజనం మనిషికి, ఎవరికి ఏది భోజనమో వాటిని ఇచ్చేవారు. అందరి భోజనాలు ముగిశాక గంట కొట్టగానే మిగిలిన సమస్త పదార్థాలను నదిలో వేసి వెనుకకు మళ్ళీ వెళ్ళిపోయేవారు. సగం రొట్టె దాచే సాధువు ఒకరు. పంపిన భోజనం తిని తిట్లు తిట్టే సాధువు మరొకరు. "నీ సింహాసనం కదిలిస్తాను" అని దేవుడిని తిడతాడు. ఆయన పంపిన భోజనం తింటాడు. ఇదెవరో చూశారు. పాపం మొదటి సాధువు రోజంతా 'రామ రామ' అని భజనచేస్తాడు. సగం రొట్టె తింటాడు అనుకుని భగవంతునితో "భగవాన్! ఈ ఇద్దరిలో నీకెవరిష్టం" అని ప్రశ్నించాడు.

"నన్ను తిడుతున్న ఈ సంత్ అంటేనే నాకు ఇష్టం. నేను భోజనాన్ని కావాలనే ఆలస్యంగా పంపిస్తాను. అట్లా అయితేనే అతడు నన్ను తిడతాడు. అతని తిట్లు తినడమే నాకు నచ్చుతుంది. మొదటి సాధువుకు నా పై నమ్మకం లేదు. ఇవాళ

పంపిన వాడిని రేపు పంపించనా? అయినా అతడికి నా పై విశ్వాసం లేదు గనుక సగం రొట్టె తిని సగం దాచుకుంటాడు. ఇలా పంపటం మొదలు పెట్టి సంవత్సరం అయింది. రేపు రొట్టె వస్తుందో లేదోనని అతడికి ఇప్పటికీ అనుమానమే! అపనమ్మకమే!' అని బదులిచ్చాడు భగవంతుడు. కనుక ఆశ, నమ్మకం, ఆధారం అంటే ఏమిటి? భగవంతునిపై ఉండవలసినవి. నమ్మకం ఉండాలి.

**గర్భ్ మే మాతా కే జో రక్షక్ బనా థా హర్ ఘడీ।**
**జాగ్‌తా జీతా పురుష్ అబ భీ బచాయేగా వహీ॥**

**"జబ్ దాంత్ న థే తబ దూధ్ దియో**
**జబ దాంత్ భయే అన్న్ మిలా"**

దృఢ విశ్వాసం ఉండాలి. విశ్వాసం ఉన్నవారికి నిరాశ కలగదు. అచంచల విశ్వాసం ఉండాలి. శ్రమపడు. ఎంత శ్రమ పడితే అంతమంచిది. శ్రమించడంలో నీవే లోపమూ చేయలేదని నీ మనసు చెప్పాలి. శ్రమించి పనిచేయి. కానీ ఫలం లభించాలనే కోరిక పెట్టుకోకు. నీ కర్మను బట్టి నీకు దొరుకుతుంది. నీ కర్మ ప్రకారం ఎంత లభించాలో అంతే లభిస్తుంది.

**కర్మ కమండలు కహగయే, తులసీ జహ లగ్ జాయ్।**
**క్యా సరితా క్యా కూప్ జల్, బూంద్ న అధిక్ సమాయ్॥**

నీ గత కర్మలున్నాయి. అవే నీకు ఫలితాలనిస్తాయి. ఇతరులపట్ల ఈర్ష్య చెందటం వలన నీ మనసు అపవిత్రమవుతుంది. ద్వేషిస్తుంది. ఫలానా వారు ఇల్లు కట్టుకున్నారు. నేను కట్టలేకపోయాను అని వాపోతుంటారు. ఇది అనవసరం.

**"మిలీ వస్తు కీ కదర్ నాహిఁ అన్‌మిల్ సోచ్ విచార్"**
నీ ఆశ బాగా లేదు.

మనిషి ఉరుకులు పరుగులు పెడతాడు. ఏదోవిధంగా డబ్బు సంపాదించాలనుకుంటాడు. కానీ అతని అదృష్టంలో, భాగ్యంలో ఎంత ఉంటే అంతే లభిస్తుంది. కనుక శ్రీకృష్ణభగవానుడు భగవత్‌గీతలో అంటాడు– "సత్యంతో ప్రయత్నం చేయి. నీ ప్రయత్నం వలన ఎంత లభిస్తే దానితో తృప్తిపడు. ఫిర్యాదు చేయకు. అదిలేదు, ఇదిలేదు అని బాధ పడకు. దొరికినది నీ అదృష్టంలో

ఉందని భావించు."

**కర్మ మందలు కహగయే, తులసి జహ లగ్ జాయ్।**
**క్యా సరితా క్యా కూప్ జల్, బూంద్ న అధిక్ సమాయ్॥**

ఫలనావారికి ఎక్కువ దొరికింది. నాకు కొంచెమే దొరికింది. ఫలానా వారు ఏ పనీ చేయరు. అయినా లక్షల రూపాయలున్నాయి. నా దగ్గరేమీ లేవు. ఇలా అనుకునే వారు చేతిలో ఉన్నది కూడా కోల్పోతారు.

**మిలీ వస్తుకీ కదర్ నాహిం! అన్‌మిల్ సోచ్ విచార్!**

ఒకడు గుడిసెలో ఉండేవాడు. ఉదయమే లేచి ఎదురుగా ఉన్న బంగళాను చూసి బాధపడేవాడు. ఫలితంగా అతడికి గుడిసెలో లభించే కొద్దిపాటి ఆనందం కూడా కరువైంది. "నన్ను భగవంతుడు గుడిసెలో పెట్టాడు." అని బాధపడేవాడు.

**భాగ్ జాగా సద్గురు మిలే-లే అబ శరణాయీ॥**

సద్గురువు పేరు సత్‌జ్ఞానముదే. "ఓ మనిషీ! ఇక్కడ నీకేది దొరికినా అది నీకర్మ ఫలితమే. మంచి కర్మ చేస్తే మంచి ఫలితం. చెడుకర్మ చేస్తే చెడుఫలం దొరుకుతుంది. ఈ జ్ఞానం కలగాలి. రెండు మూడు రోజుల క్రితం శంకర్‌లాల్, హీరానంద్‌లు ఒక విషయం చెప్పారు.

ఒక శ్రీమంతుడు, అతని భార్య, కొడుకు, కోడలు ఎటో వెళ్తుంటే కారు యాక్సిడెంటైంది. కొడుకు చనిపోయాడు. తండ్రి కాలు విరిగింది. భగవంతుడు ఎంతో సంపదనిచ్చాడు. కానీ జ్ఞాపకం పెట్టుకో. ఏ క్షణం, ఏ సమయం ఎట్లా వస్తుందో తెలియదు. భగవంతుడు నీకు సంపదనిస్తే బాధ్యతలు కూడా పెరిగాయని తెలుసుకో. చెట్టుకు ఫలాలు ఎక్కువగా అయితే దానికి రాళ్ళ దెబ్బలు పడతాయి. కనుక భగవంతుడు కొందరికి ధనం ఇవ్వక కొడతాడు. కొందరికి ఇచ్చి కొడతాడు.

ఈ మార్గం నుండి తప్పించుకునే ఉపాయం ఒకటే. సద్గురువు శరణం, నామప్రాప్తి! భగవంతుడు నీకు ధనం ఇస్తే, "భగవాన్! నీవు నా పై ఇంత పెద్దభారం నా పై పెట్టావు. దీనిని సంభాళింప చేసే బాధ్యత నీదే" అని విన్న వించుకో. ఒకవేళ ఇవ్వకుంటే " ఓ భగవంతుడా! నా పాపం ఏమిటో, దాని కారణంగానే నీవు నాకివ్వలేదు. అయినా నీవు ఇచ్చిన దానితోనే సంతోష పడతాను. నీ ఇచ్ఛతోనే తృప్తిపడతాను. నన్ను సంభాళించు" అనివేడుకో.

"ఎంతమంది ధనవంతులున్నారో వీరంతా నా కోశాగారాలే. నా పాలిట బ్యాంకులే. అవపరమైనప్పుడు వీరి నుండి డబ్బు తీసుకుంటాను" అనేవాడు మహాత్మాగాంధీ.

భగవంతుడు ఇస్తే గర్వపడకు. మిడిసి పడకు. లేకుంటే కాలభగవానుని శిక్ష చాలా చెడుగా, భయంకరంగా ఉంటుంది. శంకర్‌లాల్ ప్రస్తావించిన షావుకారు ఉదంతం చూడండి. కొడుకు చనిపోయాడు. బట్టలదుకాణం ఉండేది. అతడు చనిపోయిన వార్త తెలిసి సగం పూట సికింద్రాబాదులో దుకాణాలు మూసివేశారు. మనిషి మంచిపనులు ఎందుకు చేయాలంటే చెడుకాలం దాపురిస్తే ఆదుకుంటుందని. అంతే! అప్పుడప్పుడు మంచి పనులు చేసేవారికి కూడా చెడు జరుగుతుంది. కష్టాలు బాధిస్తాయి. కష్టాలు ఎందుకు కలుగుతాయి? ఈ జన్మలో మంచి పనులు చేశావు. మరి గత జన్మలో ఏ చెడుపనులు చేశావో నీకేం తెలుసు?

ఒకరెవరో ఈ రోజు పావుసేరు నెయ్యి తిని ముఖంలోకి తేజస్సు వచ్చిందా లేదా అని రేపు అద్దంలో చూసుకున్నారట. ఒక్కరోజులోనే ఫలితం లభిస్తుందా? సమయం పడుతుంది. ఇదీ అంతే.

భీష్మపితామహుడు దుర్యోధనునిరాజ్యంలో సేనాపతి పదవిని నిర్వహించాడు. కౌరవ పాండవుల యుద్ధం జరిగినప్పుడు కురుక్షేత్ర రణరంగంలో కౌరవుల పక్షాన యుద్ధం చేశాడు. జీవితమంతా ధర్మం, కర్తవ్య పాలన చేశాడు. ఆయన మృత్యువు సంభవించినప్పుడు దక్షిణాయన కాలం ఉంది. ఉత్తరాయణ కాలం వచ్చేవరకు ప్రాణాలను నిలుపుకున్నాడు. ఉత్తరాయణకాలం అంటే మనం అనుకుంటున్న ఈ సంక్రాంతి సమయం కాదు. స్థూలశరీరంలోని ఇంద్రియాల ద్వారా ప్రాణాలు పోవడం దక్షిణాయనం. ఆయన ప్రాణాలు కింది నుండి పోవడం చూసి ఊర్ధ్వముఖంగా కపాటం నుండి, మస్తిష్కం నుండి ప్రాణాలు వెళ్ళిపోవాలని ఆశించాడు. కొన్ని నెలల పాటు మృత్యువుని ఆపి ధ్యానం ద్వారా ప్రయత్నం చేశాడు. బాణాల శయ్య పై పడుకున్నాడు. శ్రీకృష్ణుడు తనను చూడటానికి వచ్చినపుడు, "భగవాన్! వందజన్మల కిందటి వరకు పరిశీలించాను. నాకు జ్ఞాపకం ఉంది. నేనే చెడుపనీ చేయలేదు. మరి నాకెందుకీ శిక్ష" అని అడిగాడు. "ఇంకా మరికొన్ని జన్మలు ముందుకు వెళ్ళి చూడు" అన్నాడు కృష్ణుడు.

“నా శక్తి సరిపోవడం లేదు” అన్నాడు భీష్ముడు. “నా సిద్ధిశక్తిని ఇస్తున్నాను. వెళ్ళి చూడు” అన్నాడు కృష్ణుడు.

మరో ఐదు జన్మలకు ముందు అంటే 105 జన్మలకు ముందు జన్మలో భీష్ముడు ముళ్ళున్న కర్రతో ఓ పామును కొట్టాడు. ఫలితంగా ఈ రోజు ముళ్ళుకొనలు దేరిన బాణాల పడక పై పడుకోవలసి వచ్చిందని తెలుసుకున్నాడు. అనేక జన్మలకు ముందు చేసిన కర్మ ఫలితాలు సైతం మనం ఇప్పుడు అనుభవించ వలసి వస్తుంది.

కర్మ ప్రధాన్ విశ్వ రచ రాఖా।
జోజస్ కీన్హా సు తసు ఫల్ చాఖా॥

మనసు వాక్కు కర్మల ద్వారా సదా జాగ్రత్తగా, పవిత్రంగా, సత్య సంధులై ఉండండి. మన నాలుకతో, కళ్ళతో, చెవులతో చెడుపని చేయకుండా చూసుకోవాలి. మహాత్మాగాంధీ ఎదురుగా మూడుకోతుల బొమ్మలు పెట్టుకునే వాడు. ఒకటి చెవులు మూసుకుంటుంది. రెండవది కళ్ళు మూసు కుంటుంది. మూడవది నోర్మూసుకుంటుంది. నీ కళ్ళతో చెడు చూడరాదు. నీ కళ్ళలో ఈర్ష్యద్వేషం ఉండకూడదు. ఇతరులని కోపంతో, అసూయతో చూడకూడదని సందేశం. కళ్ళతో చెడును చూడటం కూడా పాపకర్మే. కళ్ళు బలహీనం అవుతాయి. గుడ్డివవుతాయి. చెవులతో చెడుమాటలు వినరాదు. నాలుకతో ఎవరి మనసూ దుఃఖపడేలా మాట్లాడకూడదు.

ఓ రోజు నేను ఆఫీసుకు వెళ్ళేటప్పుడు మా అమ్మ నాతో “తొందరగా రా” అంది. నేను తొందరలో ఉన్నాను.“వెళ్ళేటప్పుడు ఆపి చెబుతావు ఎందుకు” అని కోపంగా అని వెళ్ళిపోయాను.

ఆమె మౌనంగా ఉండిపోయింది. నేను అమ్మను బాధపెట్టాను అనే విషయం నన్ను బాధించసాగింది. సాయంత్రం అభ్యాసం చేసుకుంటే కుదరలేదు. నమాజ్‌లో పొరబాటు జరిగిందంటుంటారు ముసల్మానులు. పొరపాటు ఎందుకు జరుగుతుంది? ఇది పాపకర్మ ఫలితం. ఎవరేమన్నా సహించటం అలవర్చుకో. మా అమ్మ సహించింది. తరువాత ఈ విషయం అడిగాను.

“దారిలో కార్లూ, మోటర్లు తిరుగుతుంటాయి. నీవు ఆలస్యంగా వస్తే ఏం జరిగిందోనని నా మనసులో ఆందోళన పెరుగుతుంది. నా కొడుకుకు ఏ ఆపద

కలిగిందో అని వ్యాకులత పడి ఎదురుచూస్తుంటాను. అందుకే త్వరగా రమ్మని చెబుతుంటాను" అంది. నా కోసం ఇంతగా ఆలోచించే అమ్మను అనాదరించానుగదా అని బాధపడ్డాను. మనం నెమ్మదిగా నడవాలి. మనం నడవటం పై వేలాది ప్రాణాలు ఆధారపడి ఉంటాయని గుర్తుంచుకోవాలి.

**"భాగ్ జాగా సత గురు షాయా, లే అబ శరణాయీ"**

పాపకర్మ కళ్ళు, నాలుక, చెవులతో అవుతుంది. మొదట ఆలోచించి తరువాత నోటితో మాట్లాడు.

దాతాదయాల్ అంటారు–

"మీఠీ బానీ బోలో ముఖ్ సే మన్ రహే నిర్మల్ శద్ధ శరీర్"

నోటితో మధురవాణినే మాట్లాడాలి. భగవంతుని మార్గంలోకి వచ్చి తపశ్చర్య చేసేవారి వాక్కు మధురంగా ఉంటుంది.

సబ్బు రుద్ది కడుక్కోవడం వలన మీరు శుద్ధి కాజాలరు. మైసూర్‌శాండల్ సబ్బు ఎంతైనా పెట్టుకో! నీవు శుభ్రం కాజాలవు. మనసు ఎప్పుడు శుభ్రమవుతుంది? కళ్ళతో మంచినే చూడాలి. చెవులతో మంచినే వినాలి. నోటితో మంచినే పలకాలి. సబ్బు రుద్దితే మనసు శుద్ధి అవుతుందా?

**కడువా బచన్ కలేజా భేదే, హింసా కీ తల్‌వార్।**
**జిభ్యా బాంధే క్యోం ఫిర్‌తేహో భాలా ఛురీ కటార్॥**

నీ నాలుకకు కత్తిని కట్టుకొని ఎందుకు తిరుగుతావు? కొందరు దెప్పి పొడుపుల మాటలు మాట్లాడుతుంటారు. అందుకే ఎవరినాలుక ఇలాంటి వంకర మాటలకు అలవాటు పడుతుందో అది అపవిత్రమవుతుంది. మరి ఆ నాలుక ఇక నామం జపించదు. పరమాత్మ గుణగానం చేయజాలదు.

మధురమైన వాక్కు మాట్లాడండి. యుక్తిగా మాట్లాడండి. చెప్పదలచుకున్న విషయాన్ని ఎదుటివారు బాధపడకుండా చెప్పండి. సమయస్ఫూర్తితో మాట్లాడండి. ఒకమాటను ఒక విధంగా మాట్లాడితే బాధపడిన మనిషే మరో రకంగా చెబితే ఆనందించవచ్చు.

ఒకరాజుగారుండేవాడు. ఒకసారి ఆయన సభకు జ్యోతిష్యుడు వచ్చాడు. సహజ కుతూహలంతో రాజుగారు తన పుత్రుల జాతకాలు చూడమన్నాడు.

జ్యోతిష్యుడు అమాయకుడు. యుక్తిగా మాట్లాడటం చేతకానివాడు. **చతురత** లేదు. చేయిచూసి "రాజా! నీవు ఈ నీ పుత్రుల ఎదుటే చనిపోతావు" అన్నాడు. రాజు చకితుడై "ఇతడికి ఏమైనా ఇచ్చి పంపించండి" అని ముఖం తిప్పుకున్నాడు బాధగా. ఆరునెలల తరువాత మరో జ్యోతిష్యుడు వచ్చాడు. అతడు యుక్తిపరుడు. రాజుగారు తన పుత్రుల జాతకం చెప్పమని కోరాడు.

"రాజా! నీవు చాలా అదృష్టవంతుడవు. నీ పిల్లలు నీ కంటే ఎక్కువ అదృష్టవంతులు.వారు నీ కంటే ఎక్కువ కాలం జీవిస్తారు"అన్నాడు. మాట ఒక్కటే. చెప్పిన తీరు వేరుగా ఉంది. ఏ తండ్రయినా తనకంటే తన పిల్లలు సుదీర్ఘకాలం జీవించాలనుకుంటాడు. రాజు సంతోషపడి "ఇతని నోటిని ముత్యాలతో నింపి పంపండి" అని ప్రధానిని ఆదేశించాడు.

వ్యవహారం జ్ఞానంలో కూడా మాటలను యుక్తిగా, తీయగా చెప్పడం వలన తీయని జవాబే వస్తుంది. ఆశీర్వాదం లభిస్తుంది.

మా అబ్బాయి డాక్టరయ్యాడు. అమెరికాకు వెళ్ళాడు. మా చిన్న ఇంట్లో అతడికి చదువుకోవడానికి ప్రత్యేకంగా ఒక గది ఏర్పాటు చేయలేకపోయేవాడిని. మేమంతా తిని పడుకున్నాక అతడు వంటింట్లోకి వెళ్ళి చదువుకునేవాడు. నేను ఒకసారి ఉత్తరం రాశాను. "నేను పేదవాడిని, నీ వింత గొప్పవాడివవుతావని నాకు తెలియదు" అని రాశాను. "నీవు పేదతనంలో ఉన్నందునే నేనింత గొప్ప వాడినయ్యాను. నాకీ గొప్పదనం సంతోషాన్నివ్వటం లేదు. ఆ రోజులే బాగుండేవి" అని జవాబు రాశాడతడు.

నా కెంతో సంతోషం కలిగింది. నా మనసు ఆశీర్వాదం ఇచ్చి ఉంటుంది. ఇవాళ రేపటి పిల్లలను చూడండి. "ఏం చేశావు? ఏం చదివించావు? ఆస్తిలో నా భాగం నాకు వెంటనే ఇచ్చేయ్" అని తల్లిదండ్రులను పీడిస్తుంటారు. కాలం మారింది. భావాలు మారిపోయాయి. కనుక మిత్రులారా! అదృష్టాన్ని నిర్మించుకోవటం మన చేతుల్లో ఉంది. మనం జన్మ జన్మాంతరాల నుండి చెడు కర్మలు చేస్తూ వస్తున్నాం. మంచి కర్మలు చేయడానికే ఈ జన్మ లభించింది.

**భాగ్ జాగా సతగురు మిలే - లే అబ శరణాయీ॥**

భాగ్యం - అదృష్టం ఎలా మేల్కొంటుంది? కష్టపడి సంపాదించి తృప్తి పడేవారికి, ఏది దొరికినా సంతోషించేవారి అదృష్టం మేల్కొంటుంది.

ఒక పేదవాడుండేవాడు. కట్టెలు కొట్టి బతికేవాడు. భగవంతుని గుణగానం చేస్తూ గడిపేవాడు. దొరికిన రోజు తినేవారు. లేని రోజు "ప్రభూ! నీ దయ! ఈ రోజుకి ఇంతే ప్రాప్తం" అంటూ నీళ్ళు తాగి భగవంతుని గుణగానం చేస్తూ పడుకునేవారు ఆ భార్యాభర్తలు. "నీ వేది ఇచ్చినా సంతోషమే! నీ కోరిక నెరవేరితే చాలు" అనేవారు. కొన్నాళ్ళకు అతని భార్య గర్భవతి అయింది.

"మనింటికి ఓ అదృష్టవంతుడు రాబోతున్నాడు" అంది భార్య.

"మన ఇద్దరికే భోజనం సరిగ్గా దొరకటం లేదు. ఇక మూడవ ప్రాణిని భగవంతుడు ఎందుకు పంపిస్తున్నాడో? ఏ ధనవంతుని ఇంటికో పంపించొచ్చు గదా" అన్నాడు భర్త. "మన అదృష్టాలు తక్కువ కావచ్చు. కానీ వచ్చేవాడు అదృష్టవంతుడు కాదని చెప్పగలమా?'' అంది భార్య.

"సంతోషం" అన్నాడు భర్త.

ఓ రోజు అతడు అడవిలో కట్టెలు కొడుతున్నాడు. భార్యకు నొప్పులు మొదలయ్యాయి. అమె పిలుపు విని చెట్టుదిగివచ్చి ఓ గొంగళి పరచి ఆమెను పడుకోబెట్టాడు. మగపిల్లవాడు జన్మించాడు. అంతలో చీకటైపోయింది. "ఇంత రాత్రిపూట ఇంటికి వెళ్ళలేం" అని అక్కడే పడుకున్నారు. ఆ గొంగళి కింద ఓ నాగుపాము ఉంది. రాత్రి 12 గంటలకు అది బయలుదేరి తల్లినీ తండ్రినీ ఇద్దర్నీ కాటేసింది. ఇద్దరూ చనిపోయారు. అడవిలోని పక్షులు పిల్లవాడిని తీసుకువెళ్ళాయి. ఓ గూడు కట్టి అందులో పడుకోబెట్టి ఆహారం తెచ్చి పెట్టసాగాయి.

అలా రెండేళ్ళు గడిచాయి. ఆ ప్రాంతాన్ని పాలించే రాజుగారికి సంతానం లేదు. ఆయన అడవిలోకి వేటకు వచ్చాడు. పిల్లవాని ఏడుపు విని అక్కడికి వచ్చి చూశాడు. ఎవరూ లేక పోవడంతో తనే తీసుకెళ్ళిపోయాడు. అంతః పురం చేరి భార్యతో "దేవీ! నీకు ఓ పుత్రుడిని తెచ్చాను. భగవంతుడిచ్చిన పుత్రుడు'' అని ఆమెకు పిల్లవాడిని అప్పగించాడు. తదనంతరకాలంలో ఆ కుర్రవాడే చక్రవర్తి అయ్యాడు.

దీనినే భాగ్-అదృష్టం అంటారు. భగవంతుడు లక్షలిస్తే ఇంకా సంపాదించు. సంపాదన పైన కూర్చున్నప్పుడు ధనం మిథ్య అనవద్దు. శంకర్‌లాల్! దుకాణంలో కూర్చుంటే కోట్లు లెక్కపెట్టు. భగంతుడు ఇస్తాడు. ఏమిచ్చినా సంతృప్తి పడాలి.

ఆయనకు కృతజ్ఞతలు చెప్పుకోవాలి. ఎవరు ఇలా ప్రవర్తిస్తే వారి భాగ్యం మేల్కొంటుంది. వారి జీవితంలో వెలుతురొస్తుంది. వారికి శుభం కలుగుతుంది.

భగవంతుడు ఇచ్చిన దానితో తృప్తి పడక ఫిర్యాదు చేసి, బాధపడే వారుంటారు. కొట్లాడుతుంటారు. ఇంట్లో అందర్నీ బాధపెడతారు. వారికేదీ లభించదు.

**జా ఘర్ కలహ కలత్తర్ బసే తా ఘర్ ఘుడి యో పానీ ।**

వారికేమీ లభించదు. ఆ ఇంట్లో నుండి దరిద్రం పోదు. కనుక మిత్రులారా భగవంతుని శరణంలో ఉండండి. "నీవు చాలా ఇచ్చావు. నేను అర్హుడిని కాను, దయచూపావు" అనటం నేర్చుకో. జొన్నరొట్టె తిన్నా అమృతంలా తీయగా ఉంటుంది. కలహాలు జరిగే ఇంట్లో పంచభక్ష్యాలు తిన్నా విషతుల్యమవుతాయి.

**సునవు భరత్ బిలక్ కహే మునినాథ్।**
**హాని లాభ్ జస్ అపజస్**
**జీనన్ మరణ సబ విధి హాథ్॥**

దశరథ మహారాజు మరణించిన తరువాత భరతుడిని కేకయ దేశం నుండి పిలిపించారు. భరతుడు వచ్చేవరకు దశరథుని శవాన్ని నూనెలో ఉంచారు. తండ్రి మరణం చూసిన భరతుడు మహర్షి వశిష్టుడితో అంటాడు. "మహరాజ్! నీవు త్రికాలజ్ఞుడివి. భూత భవిష్య జ్ఞానం కలవాడివి. మా నాయనగారు కన్ను మూస్తారని తెలిసినా నన్ను కాశ్మీరుకు ఎందుకు పంపించారు"? అని అడిగాడు. ఆ సమయంలో వశిష్టుడు భరతునికి హాని లాభాలు, జీవన్మరణాలు, కీర్తి అపకీర్తులు అన్నీ విధి చేతిలో ఉంటాయని చెప్పాడు. ఏ సమయంలో ఎవరికేం ఇవ్వాలో భగవంతుడు ఇస్తాడు. ఎప్పుడు ఎవరి నుండి ఏం తీసుకోవాలో తీసుకుంటాడు. ఇచ్చినందుకు సంతోషం లేదు. వెనుకకు తీసుకుంటే దుఃఖం లేదు. పరమాత్ముని నిందించకండి. గుణగానం చేయండి. ప్రేమప్రతీతులనే ఆ భూషణాలు ధరించండి. మీరు వేసుకునే నగలు నగలు కావు. వీటిని దొంగ లెత్తుకుపోతారనే భయం వెంటాడుతుంది. మీలోపల సత్య, ప్రేమలుంటే దొంగలలోనూ మార్పువస్తుంది. ప్రేమ, శుద్ధభావం, నిర్మలమైన మనస్సు – ఇవీ మన ఆభూషణాలు.

పతివ్రతా మైలీ భలీ గలీ కాంచ్‌కే బోర్।
సబ్ సజ్జన్ మే ఐసే దిఖే జైసే రవి శశి కీ జ్యోత్॥

మాసిపోయిన బట్టలు తొడుకున్నా నిరుపేద స్త్రీయే అయినా పతివ్రత తన తోటివారి మధ్య సూర్యచంద్రుల కాంతితో వెలిగిపోతుంటుంది. శీల, సౌశీల్యాలే అసలైన ఆభూషణాలు. కనుక మిత్రులారా! అదృష్టాన్ని మేల్కొలపండి.

**భ్రూమధ్యకే బీచ్ మే జగమగ్ జో తారా।**
**అంతర్ మే లత్‌పడే గురుప్రీతమ్ ప్యారా॥**

మీ అదృష్టమును, భాగ్యమును మేల్కొలిపే రహస్య స్థలం ఎక్కడుంది? మీ భ్రూమధ్య స్థానంలోనే ఉంది. దశమద్వారం తెరుచుకుంటుంది. స్థూల శరీరంలో తొమ్మిది ద్వారాలున్నాయి. మీ అంతరంలోనే సద్గురువు కూర్చొని ఉన్నాడు. మీ మస్తిష్కంలోనే ఉన్నాడు. మీ గురువు నేనేనని దాతాదయాల్ అనటం లేదు. మేం ఇచ్చేది వ్యవహార జ్ఞానం. ఆ మస్తిష్క జ్ఞానాన్ని చలనంలోకి తెండి.

అందరికీ రాధాస్వామి.

# శుభేచ్ఛ

## దయాల్ ఆనందరావు మహారాజ్ సత్సంగం

**గురుర్బ్రహ్మ గురుర్విష్ణు గురుర్దేవో మహేశ్వరః।**
**గురు సాక్షాత్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవే నమః॥**

వివేకం కలిగిన తరువాత కూడా గురువులను ఆదరించిన మనిషే సార వస్తువును ప్రాప్తించుకోగలుగుతాడు. విద్యా గురువును గౌరవించు. తల్లిని గౌరవించు. తండ్రిని గౌరవించు. వ్యవహార గురువుని ఆదరించు. మనకు ఆధ్యాత్మిక పాఠాలు నేర్పిన వారిని గౌరవించు. అప్పుడు నీకు సద్గురువు లభిస్తాడు. వేలాది పుస్తకాలు రాసిన దాతాదయాల్ జీ మహారాజ్ తన గురువుని ఎంతగానో ఆదరించాడు. తన గురువైన రాయ్ సాలిగ్ రామ్ మహారాజ్ గుణగానం చేశాడు. అనేక శబ్దములు ఆయనను ప్రార్థిస్తూ రాశాడు. బాహ్య గురువును అనాదరించ లేదు. ఇది మన నిజాయితీ.

**కామీ తరే క్రోధీ తరే లోభీ తరే అనంత్ ।**
**అన్ ఉపాసక్ కృతఘ్న నా తరే న నామ రటంత్ ॥**

ఏ వ్యక్తి బాహ్యగురువుని నిందిస్తాడో లేక అంతరంగంలో సాక్షాత్కారంలో కొంత ఉన్నతిని పొందిన తరువాత బాహ్యగురువును గౌరవించడో అతడు కృతఘ్నుడు. ఆధ్యాత్మికంగా ఇక ముందుకు వెళ్ళడు. ఉన్నతిని పొందడు. ఎటూ గాకుండా మిగిలిపోతాడు. మన గురువులను ఆదరించి గౌరవించటం మన ధర్మం, కర్తవ్యం. ఇది మన బాధ్యత. సంతులందరూ తమ అంతర గురువు గుణగానం చేశారు. కృతఘ్నత చూపలేదు.

సతగురువేం చేస్తాడు? జ్ఞానమిస్తాడు. వచనమిస్తాడు. గురువు దుకాణానికి వెళ్తే నువ్వు ఏ సరుకు కొంటావు? జ్ఞానమనే సరుకును, వివేకం, బుద్ధులనే సరుకుని కొంటావు. ఈ జ్ఞానక్రమంలో "విజ్ఞాన్ వశిష్టాయన్" లో దాతాదయాల్ జీ చాలా మంచి సందేశం ఇచ్చారు. ఆ వచనం చదివి వినిపిస్తాను. 'జ్ఞానము'న కున్న ఏడు భూమికలు అనగా ఏడు ప్రదేశాలు.

నిర్వాణం ప్రాప్తించాలంటే నీవు వీటన్నిటినీ గౌరవించాలి. వాటి పేర్లు ఇవి.

(1) శుభేచ్ఛ, శుభ విచారాలు, శుభ ఉత్పత్తి. (2) సత్ ఉత్పత్తి (3) తపవంతి (4) అసలు శక్తి , (5) పదార్థ భావన, (6) తురియ, (7) సాధుసాంగత్యం, అన్ని శాస్త్రాలకు సంబంధించిన అంశాలు, శుభ ఇచ్ఛ. ఇది మొదటిది సాధువుల సాంగత్యం, సత్సంగం కావాలని మన మనస్సులో ఇచ్ఛ-కోరిక ఉత్పన్నం అవుతుంది. ఎలాగైతే ధనం సంపాదించాలనే కోరిక, ఆస్తులు సంపాదించాలనే కోరిక పుడుతుందో అలాగే సాధు సాంగత్యం పొందాలనే కోరిక కలుగుతుంది. ఎవరైతే జ్ఞానకర్మలు చేశారో, చేస్తారో వారి ఔషధం ఏమిటి? ఆత్మవిచారం, ఆధ్యాత్మికతా జ్ఞానం.

రెండవ భూమిక జ్ఞానమునకు సంబంధించిన విచారం. క్రమశిక్షణ. సాధు సాంగత్యం తరువాత మీరు విన్న దానిని గురించి ఆలోచించాలి.

ఈ రెండు గుణాలు రాగానే తత్వం లేదా రూపం మనసులో సన్నని దారంవలె సన్నగా, శ్రేష్ఠంగా అవుతుంది. మనసు దూదిలా తేలిగ్గా, సన్నని దారం వలె సూక్ష్మంగా కావటం మొదలు పెడుతుంది. దీనినే 'తత్వమసి' అంటారు. సాధుసాంగత్యంలోకి, సత్సంగంలోకి వెళ్ళిన వారికి జ్ఞానం లభిస్తుంది. వచనాలు వినగానే మనసులో వాటిని స్మరించుకుంటాం. ఫలితంగా మొదట మందంగా వున్న మనసు సన్నని దారంలా అవుతుంది. తేలికవుతుంది. మనసులో ఇక కొంచెం కొంచెం మార్పురావటం ప్రారంభమవుతుంటుంది.

**పహలే యహ మన్ కాగ్ థా, కర్ లే జీవన్ ఆగ్ ।**
**పాఛే యహ హంసా బనా, మోతీ చున్ చున్ కాగ్ ॥**

మన మనసు మొదట మందంగా వుండేది. సాధుసేవలో ఉండి, సత్సంగంలో ఉండి, వచనాలు విని దానిలోపల సూక్ష్మత వచ్చింది. మార్పు వచ్చింది. సన్నగా, తేలికగా మారింది. దీనినే తత్వమసి అంటారు.

జ్ఞానం యొక్క మూడవ భూమిక – ఈ మూడింటివల్ల మనసులోని వాసనలు దూరం కావడం మొదలవుతుంది. మొదట మన శుభ ఇచ్ఛ, శుభ సంకల్పం. రెండవది దానిని గురించి మననం చేయటం. మూడవది మనసులో మార్పు రావటం మొదలైతే ఇక ఇచ్ఛలు, వాసనలు, విషయభోగాల కోరికలు వేధించవు. బాధించవు.

నాలుగవ స్థితి : సత్ ఉత్పతి అనగా సత్ ప్రాప్తి. మనసులో చెడు ఇచ్ఛ రానే రాని స్థితి ఏర్పడినప్పుడు నీ మనసులో సత్యస్థితి వస్తుంది. ఇప్పుడిక అసత్ ఉండదు.

రామకృష్ణ పరమహంస అని ఎప్పుడు, ఎందుకు ఎలా అనిపించుకోగలిగాడు? పరమహంస అని ఎవరిని అంటారు? ఎవరి మనసులోనైతే చెడు కోరిక కలగనే కలగదో వారిని పరమహంస అంటారు. మన మనసులో చెడు కోరిక రాకుంటే మన మనసులో సత్ ఉందని అర్థం చేసుకోవాలి. మన మనసులో సత్ భావన వస్తే, మనసులో సత్ సంకల్పం కలిగితే అనుభవం పెరిగిపోతుంది. మనసులోని సంకల్పాలు అన్నీ నెరవేరుతుంటాయి. నువ్వు సంకల్పం చేసే అవసరం లేదు.సత్ ఉత్పత్తి మనసులోకి వచ్చినప్పుడు మనసులో ఆ విచారణ చేయి, భావన చేయి. చెడు ఆలోచనలు మనసులోకి రావటం లేదు. శుభవిచారాలే వస్తే మన మనసు కల్పవృక్షం అవుతుంది.

విశ్వామిత్రుడు రాజుగా ఉన్నప్పుడు ఒక దేశం పైకి దండెత్తి వెళ్ళాడు. విజయం పొందాడు. వెనుదిరిగి తన రాజ్యానికి వస్తున్నప్పుడు ఆయన ఆహారశాఖ అధికారి వచ్చి ఆయనతో, "రాజా !కేవలం మూడు రోజులకు సరిపడే ఆహారపదార్థాలు మాత్రమే ఉన్నాయి. మనం మన దేశానికి చేరడానికి ఇంకా ఆర్నెల్ల సమయం పడుతుంది" అని చెప్పాడు. విశ్వామిత్రుడు కంగారు పడ్డాడు. ఆరోజుల్లో రాజు

వెంట రాజగురువు ఉండేవాడు. ఆయన రాజుకు సమస్య ఎదురైనప్పుడు సరైన, శ్రేయస్కరమైన సలహాలనిచ్చి రాజు చింతల్ని తొలగించేవాడు. విశ్వామిత్రుడు రాజగురువు దగ్గరకు వెళ్ళి, "ఆచార్యా! ఇదీ సంగతి! పన్నెండు వేల సైన్యం ఉంది. గుర్రాలున్నాయి. ఏనుగులున్నాయి. కేవలం మూడు రోజులకు మాత్రమే సరిపోయే ఆహార పదార్థాలున్నాయి" అని చెప్పాడు. రాజగురువు నవ్వాడు. "ఏం ఫర్వాలేదు రాజా ! ఇక్కడికి దగ్గరలోనే బ్రహ్మర్షి వశిష్ఠుని ఆశ్రమం ఉంది. నేనాయన దగ్గరకి నా శిష్యుల్ని పంపిస్తాను. వశిష్ఠుడు ఏర్పాట్లు చేస్తాడు" అన్నాడాయన. రాజగురువు శిష్యులు వశిష్ఠాశ్రమానికి వెళ్ళారు. ఆరుగజాల ఆశ్రమం. గడ్డితో కప్పబడి ఉంది. బ్రహ్మర్షి వశిష్ఠుడు ఆసనం వేసుకొని సమాధిలో కూర్చున్నాడు. ఆయన ధ్యానం ముగియగానే రాజగురువు శిష్యులు ఆయనకు నమస్కరించారు. "మేం విశ్వామిత్రుని రాజగురువుగారి శిష్యులం. మా గురువుగారు మమ్మల్ని మీ దగ్గరికి ఓ ముఖ్యమైన పని కోసం పంపించారు. విశ్వామిత్రుని దగ్గర పన్నెండు వేల సైన్యం ఉంది. ఆహారసామాగ్రి మాత్రం మూడేరోజులకు సరిపోయేలా ఉంది" అని చెప్పారు.

"ఏం ఫరవాలేదు. అందరూ రండి. ఏర్పాట్లు జరిగిపోతాయని రాజగురువుతో చెప్పండి" అన్నాడు వశిష్ఠుడు.

శిష్యులు ఆశ్చర్యంగా చుట్టు చూశారు. ఆశ్రమం చిన్నది. ఒక్క గిన్నెలేదు. సామాగ్రి లేదు. నిలవడానికి నీడ లేదు. పన్నెండు వేల మంది ఎక్కడ బస చేస్తారు? ఏం తింటారు? అనుకున్నారు. అయినా చేసేదేముంది? వెళ్ళి రాజగురువుతో వశిష్ఠుడు రమ్మన్నాడని చెప్పారు. రాజగురువు విశ్వామిత్రుడిని, అతని పన్నెండువేల మంది సైన్యాన్ని వెంటబెట్టుకొని వచ్చాడు. క్షణాలలో అందరికీ ఇళ్ళు ఏర్పాటయ్యాయి. ఎవరికి ఏది ఇష్టమో, ఎవరేది తినాలనుకుంటే ఆయా పదార్థాలు వడ్డించబడ్డాయి. బస, ఆహారం అందరికీ సరిపోవటం చూసి శిష్యులు మళ్ళీ ఆశ్చర్యపోయారు. సైన్యం విడిది చేయడానికి బంగళాలు నిర్మించబడ్డాయి. డేరాలు వేయబడ్డాయి. ఇదంతా చూసి విశ్వామిత్రుడు ఆశ్చర్యచకితుడయ్యాడు. తన రాజగురువు తో " ఇదంతా వశిష్ఠుడు ఎలా ఏర్పాటు చేయగలుగుతున్నాడు" అని ప్రశ్నించాడు. "వశిష్ఠుడు బ్రహ్మర్షి. ఆయన మనసులో ఏది సంకల్పిస్తే అది నెరవేరుతుంది" అని బదులిచ్చాడు రాజగురువు.

అదే నియమం మనకు కూడా పని చేస్తుంది. మన మనసులో కూడా ఇంతటి శక్తి ఉంది. కానీ ఇందుకోసం కష్టపడవలసి ఉంటుంది. మన ఋషుల బోధన లుప్తమైపోయింది. ఇప్పుడు మనిషి మనసు ఎంత బలహీనమై పోయిందంటే ఏ చిన్న సమస్య బాధించినా ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధమవటం చూస్తుంటాం. నీ మనసులో ఎంతో అద్భుత శక్తి ఉంది. ముందుగా సాధువులను దర్శించు. సత్సంగంలో పాల్గొను. సాధువుల సేవ చేయి. మనసులో శుభ సంకల్పం చేయి. చాలు. నీ మనసులో వచ్చే విచారాలు అన్నీ మంచి విచారాలే కావాలి. మంచి ఆలోచనలే కావాలి.మంచి భావనలే కావాలి. ఇందుకోసం జన్మ గడిచిపోతుంది. సత్సంగంలో నీకు ఏఏ భావనలు, విచారాలు లభిస్తాయో వాటి పై మననం చేయి. మనసులోకి ఏ చెడు ఆలోచనా విచారం రాకుండా చూసుకో. అప్పుడు నీ మనసులోకి బలం, శక్తి వస్తుంది. సత్ ఉత్పత్తి 'సత్' ప్రాప్తికావటం మొదలవుతుంది. అనుభవం పెరుగుతుంది. చెడు విచారాలు తొలగిపోతుంటాయి. జ్ఞానం యొక్క ఆనందం లభించటం ప్రారంభమవుతుంది. ఈ నాలుగింటి సాధనలో ఆత్మానందం ప్రాప్తించి మనసు శుభగతిని, శుద్ధగతిని పొందుతుంది. ఇక విషయభోగాలు వేధించవు. శుభగతి రాగానే మనసులో ఆత్మజ్ఞానం ప్రవహిస్తుంటుంది. అప్పుడేమవుతుంది? అంతరంలో శబ్దం వినిపిస్తుంది. మధుర ధ్వని వినిపిస్తుంది.

**"సహజే హీ ధున్ హోత్ హై, హర్‌దమ్ ఘట్ కే మాహి ।**
**సురత్ శబ్ద్ మేలా భయా, ముక్తి హాసిల్ మాహి ॥**

అప్పుడు ఆత్మానందం ప్రాప్తిస్తుంది.

**రాగ్ అనహద్ కా సునో, అపనే అంతర్ ఆన్ కర్ ।**
**చిత్ కీ వృత్తి రోక్‌లో, సుమిరణ భజన అవుర్ ధ్యాన్ హో ॥**

మన మనసు ఆ విధంగా మార్పు చెందితే ఇక అంతరపు ద్వారం తెరుచుకుంటుంది. శబ్ద ధ్వని వచ్చేస్తే దీనినే నామప్రాప్తి అంటారు. నామదానం వేరు. నామప్రాప్తి వేరు. నామాన్ని ప్రాప్తింపచేసుకొనండి. అదిగొప్ప. నామం ప్రాప్తించుకుంటే గురుజ్ఞానం లభించినట్లే! ఈ నాలుగు భూమికలపై నుండి పయనించి అంతరంలో మీకు ఆత్మానందం లభిస్తే అది పరమార్థ సంపాదన అనవచ్చు. ఆత్మసత్తా యొక్క అనుభవం వలన దృఢవిశ్వాసం కలుగుతుంది. ఇవీ జ్ఞానం యొక్క ఏడు భూమికలు. వీటి వెనుక పదార్థం పొంగివస్తుంది.

దీనివలన లోపలి, బయటి పదార్థాలపై కోరిక నశించిపోతుంది. బయటి విషయభోగాలు వేరు. అంతరంలోని విషయభోగాలు వేరు. ఎవరైనా అభ్యాసికుని అంతరంలో అనేక రకాల దృశ్యాలు వస్తే ఆ ఆనందం వలన అనహద నాదం వినవచ్చు. అంతరంలోకి వెళ్ళి దృశ్యం యొక్క ఆనందం పొందడం ప్రారంభమయింది. అంతరంలోని తాళం చెవి ఏమిటి? బాహ్య విషయానందం, అంతరంలో ఆసక్తి లేకుంటే ఈ అంతరంలోని ఆనందం మనసుదే అవుతుంది. దాని పై ఆసక్తి, ఆకర్షణ కూడా ఉండదు. అప్పుడు దానిని తురియావస్థ అంటారు. ఆత్మానందంలో మగ్నం కావటం తురియా. ఈ ఏడు జ్ఞానం యొక్క భూమికలు.

సరస్సులోని కమలం వలె జీవులు ప్రపంచంలో ఉంటూ ప్రాపంచిక బంధాలలో చిక్కుకొనరాదు. ఈ స్థితి ప్రాప్తించుకున్నవారు తురియా పదంలో ఉంటారు. శరీరాన్ని త్యజించే సమయం వచ్చినప్పుడు తురియా ఏ భావము లేనంతగా మారుతుంది. తురియాతీత స్థితి ప్రగాఢమవుతుంది. దీనినే సత్యమైన ఆత్మజ్ఞానం అంటారు. ఇదే విదేహముక్తి స్థితి అనబడుతుంది. ఇదే సత్యమైన ఆత్మజ్ఞానం. ఇందులో ఆత్మ తన స్థితిలోకి వస్తుంది. దీనిని బోధించడానికి సులభంగా ఉండాలని ఈ పదాలను ఉపయోగించడం జరిగింది. తురియా స్థితి తొలగిపోగానే ప్రాణిలో స్వాభావిక, ప్రాకృతిక ప్రేమ, కోరిక తరిగిపోతుంది. అతడు కర్మ చేస్తూ కూడా చేయనివాడే అవుతాడు. ఆహారం తింటూ కూడా తినని వాడే అవుతాడు. ప్రపంచంలో ఉంటున్నా ఉండనివాడే అవుతాడు. అన్నిటికీ అతీతుడవుతాడు. అతడు స్వతంత్రుడు. ముక్తుడు. అతడు ఈ శరీరంలోనే నిర్వాణగతిని పొందుతాడు. సహజ సమాధి స్థితి వస్తుంది. లోకులందరి దృష్టిలో వింతగా అనిపిస్తాడు. ఇతనికి లభించే ఆనందం ఇంద్రునికి కూడా లభించదు. దేవతలకు కలలో కూడా ఈ ఆత్మజ్ఞానం దొరకదు. మనిషి బ్రహ్మవేత్త కాకున్నా అతని లోపల బ్రహ్మపదం వచ్చేసింది. అతనిలో అహంకారం ఉండదు. ఇలాంటి మనిషిని ఏమైనా అనడానికి శారద, నారద, శేష, గణేశులకు కూడా శక్తి సరిపోదు. వశిష్టుడంటాడు "ఓ రామా! నీవు కూడా ఈ ఏడు భూమికలను సమాధి స్థితి ద్వారా ప్రాప్తింపచేసుకుని బ్రహ్మపదాన్ని సాక్షాత్కరించుకో. ఇదే జ్ఞానం. వశిష్ఠుడు రామునికిచ్చిన జ్ఞానం. మనం సద్గురువు నుండి జ్ఞానాన్ని ప్రాప్తింప చేసుకోవాలి. గురుధారణ చేసుకుని మనపని నెరవేరిందనుకుంటారు. ఎక్కడ పని జరిగింది?

**"దర్శన్ కరే బచన్ పుని సునే**
**సున్ సున్ 'కర్ నిత్ మన్ మే గున్ నే**
**గున్ గున్ కర్ కాఢ్ లియా తిస్ సారా**
**కర్ ఆహార్ పుష్ట్ హుఆ భాయీ**
**జగ్ భవ భయ సబ్ గయే నసాయీ"**

ఈ జీవనంలోనే ఈ జ్ఞానం ప్రాప్తించుకోవాలి.

**"రాధాస్వామి నామ జో హిత్ సే లేవే పాయే సత్ నామ్"**
అన్నారు హుజూర్ రాయ్‌సాలిగ్‌రామ్ మహారాజ్.

గురువంటే ఏమిటి? గురువంటే జ్ఞానం. జ్ఞానం పేరే గురువు. తల్లి రూపంలో, తండ్రి రూపంలో, గురువు రూపంలో జ్ఞానం పొందుతాం. వీటి తరువాత మన ఆరోహణ ప్రారంభమైతే అది సద్గురువు దయ. అంతరంలో మన చిదాకాశం ప్రకాశవంత మవుతుంది. మనం పరమార్థాన్ని సంపాదించుకోవాలి. మిత్రులారా! ఇక ప్రపంచం. దీనిలో సత్యంతో గడపండి. నిజాయితీగా వ్యవహరించండి. లోకులేం చేస్తారు. డబ్బులు అందకపోతే జేబులు కొడతారు – మోసాలు చేస్తారు. అలాంటి వారికి సుఖశాంతులుంటాయా? ఏనాటికీ ఉండవు. కష్టార్జితమే సుఖశాంతులనిస్తుంది.

# కర్మ నియమం

## దయాల్ ఆనందరావు మహారాజ్ సత్సంగం

**"గురు భగవాన్ దోనోం ఖడే కిస్ కో కరూం నమన్।**
**శరణాగత్ గురు దేవ కీ భగవన్ దియే మిలాయె॥**
రాధాస్వామి

**"కర్మ ప్రధాన్ విశ్వకర్ రాఖా।**
**జో జస్ కీన్హ సు తస్ ఫల్ చాఖా॥**

మనసులో ఆలోచన, భావం వస్తుంది. ఎలా ఎలా ఆలోచనా విచారాలు వస్తుంటాయో అలా అలా మనం పని చేస్తుంటాం. ఎలా పని చేస్తామో అలా దాని ఫలితాన్ని మనం పొందుతుంటాం. ఎలా ఎలా ఆలోచిస్తామో అలా అలా

కర్మ చేస్తాం. ఎలా ఎలా కర్మ చేస్తుంటామో అలా అలా అనుభవిస్తుంటాం. కర్మ ఉంది. కర్మ యొక్క నియమం ఉంది. కర్మ చలించనిది. నిత్యమైనది. సాక్షాత్తూ శ్రీ కృష్ణ భగవానుడు కూడా ఎవరి కర్మనూ తప్పించలేకపోయాడు. అర్జునునిపై శ్రీ కృష్ణునికి ఎంతో ప్రేమ. అయినా అభిమన్యుణ్ణి రక్షించగలిగాడా? రక్షించలేక పోయాడు. కనుక ప్రతి వారూ తమ తమ కర్మలకు తామే బాధ్యులు.

**"యే మేరే ప్యారే భాయీ, దేఖో సంభల్‌కే చల్‌నా"**

ఈ పని ఫలితం ఏమవుతుంది? అని మనం ఆలోచించాలి. మీరు మహాభారతంలో చూశారు. ధృతరాష్ట్రుడు అన్ని విషయాలు, విదురుడు కూడా అతని పొరపాట్లు, సంజయుడు కూడా తన తప్పులు చెప్పారు. కౌరవుల భాగ్యంలో ఇక చెడు పరిణామమే ఉందని ధృతరాష్ట్రుడు స్వయంగా చెప్పాడు. కనుక మనం ఏ పని చేస్తామో ఏ విచారం మన మనస్సులోకి వస్తుందో ఆ ఆలోచనను భావనను మననం చేసి దానిని ఆచరించే ఆవశ్యకత ఉంది.

**కర్మ ప్రధాన్ విశ్వ ంకర్ రాఖా జో జసు కీన్హ సు తస్ ఫల్ చాఖా-**

ఈ ప్రపంచం ఏమిటి? కర్మ యొక్క వాటిక. జీవుడు తన కర్మలను అనుభవించడానికే వస్తాడు. తన జన్మజన్మాల కర్మలను అనుభవించాలని జన్మిస్తాడు. ఇది కర్మ వాటిక. ఇక్కడికి గత జన్మల కర్మలను అనుభవించి, వాటి నుండి విముక్తి పొందాలని వస్తాం కానీ అసలు రహస్యాన్ని అర్థం చేసుకొనక అజ్ఞానంతో మరిన్ని కొత్త కర్మలు చేస్తుంటాం.

**ఉత్ తే కోయీ న ఆయియా కాసే పూఛూం జాయె।**
**ఇత్ తే సబ కోయీ జాత్ హై భార్ లదాయె లదాయె॥**

కర్మ నియమం. భగవంతుడు మడమకు బాణం తగిలింది. నేడు మనిషి బంగళాలో ఉంటాడు. శ్రీమంతుడు. రేపు ఎలా ఉంటాడో చెప్పలేం. ఆ భగవంతునికి ఆలస్యం అవుతుందా? అక్కడి నుండి తీసేస్తాడు. ఓ పేద గుడిసెలో జన్మింపచేస్తాడు. ఎక్కడికి పోయింది ఆ బంగళా? ఎక్కడి కెళ్ళిందా సంపద? వీటిని చూసుకునే గర్వం ఉండేది. అందుకే ఆలోచించి నెమ్మది నెమ్మదిగా నడవాలి. ఫకీర్ అంటాడు నెమ్మదిగా నడవమని. జీవితంలో చాలా తెలివిగా నడువు. ఈ సంపద, గౌరవం ఇవాళ నీ చేతిలో ఉన్నా రేపు కూడా ఉంటాయనే నమ్మకం ఏదీ లేదు. దీని అహంభావానికి లోనై ఏ పేదవానినో హత్య చేయకు.

బలహీన వ్యక్తి పైన భారం మోపకు. ఒకప్పుడు మనం కూడా పేదవారిగానే ఉన్నాం అని ఆలోచించు. లోకులు ధనవంతుల మనే మదంతో నిరుపేదలను అణగ దొక్కుతారు. తాము కూడా ఒకప్పుడు పేదవారమేనని అనుకోరు. కనుక మిత్రులారా! ఆలోచనా విచారమే, భావమే మనసుకు మూలం. మనసులో ఆలోచన వస్తే ఆ విచారాన్ని, ఆ ఆలోచనను కింది స్థాయిలో నుండి చూస్తే మార్గం దొరకదు. ఆ విచారాన్ని, పైకి వెళ్ళి ఆలోచించు. ఉన్నతంగా ఆలోచించు. భగవంతుడు నీకు అన్నీ ఇచ్చినందుకు ధన్యవాదములు చెప్పుకో. కృతజ్ఞుడవై ఉండు. ఎవరి దగ్గరనైనా ఏదైనా లేకుంటే వారికి సహాయపడు. ఒక వేళ నీవు లాలూచిలోకి, లోభంలోకి వచ్చి ఎవరినైనా మోసగిస్తే నీవు కూడా మోసగింపబడతావనేది మరువకు. లోగడ ఒక సంఘటన జరిగింది. వార్తా పత్రికలోనూ వచ్చింది. ఒక గ్రామంలో ఇద్దరు మిత్రులుండేవారు. ఒకరు ధనవంతుడు, ఒకరు నిరుపేద. అయినా ఇద్దరూ మంచి స్నేహతులు. ఒకరిపై మరొకరికి పరస్పర ప్రేమాభిమానాలున్నాయి. బొంబాయిలో నౌకల జూదం జరుగుతుందని వారికి తెలిసింది. సముద్రంలో ఉన్న నౌకలను దూరం నుండే చూసి వాటిని వేలం పాటలో కొనేస్తారు. ఏ నౌకలో ఏ వస్తువులున్నాయో చూడకుండానే దానికి ఒక వెలకట్టి వేలంపాట పాడుకుంటారు. ఒక నౌకలో బొగ్గులుంటాయి. మరొకదానిలో పట్టుబట్టలుంటాయి. వేరొక దానిలో ముత్యాలు, రత్నాలుంటాయి. ఏవైనా ఉండొచ్చు. ఇది విని మిత్రులిద్దరూ తాము కూడా బొంబాయికి వెళ్ళి నౌకల జూదంలో పాల్గొని డబ్బు సంపాదించా లనుకున్నారు. అనుకున్నదే తడవు బొంబాయికి బయల్దేరారు. నౌకాశ్రయానికి వెళ్ళారు. దూరం నుండే నౌకలపై ఉన్న అంకెలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. వాళ్ళు అక్కడున్నవాళ్ళతో "5వ నంబరు నౌక మేం కొంటాం ఎంత?" అన్నారు. కొందరు 700/-లకు అడిగారు. మరికొందరు 900/-లకు పాడతామన్నారు. ఈ ఇద్దరు మిత్రులు వెయ్యి రూపాయలకు ఖరారు చేసుకున్నారు. నౌక వెళ్ళి పోయింది. పేద మిత్రుడు ధనవంతుడైన మిత్రునితో , "నువ్వు ఛార్జీలు పెడితే వచ్చాను. నా దగ్గర 500/- రూపాయ లెక్కడివి?" అన్నాడు. "నీ 500/- రూపాయలు కూడా నేనే చెల్లిస్తాను. నాకు తరువాత ఇవ్వు" అన్నాడు శ్రీమంతుడు. 15 రోజుల తరువాత ఆ నౌక తీరానికి చేరింది. అదృష్టవశాత్తు ఆ నౌక పట్టు బట్టలతో నిండి ఉంది. ఆ పట్టు బట్టల విలువ లక్ష రూపాయలకు పైనే ఉంటుంది.

వాటిని కొనేవారు అక్కడే బేరం పెట్టగా లక్ష రూపాయలకు మొత్తం నౌకను మిత్రులు అమ్మేశారు. లక్ష రూపాయల నగదు చేతి కందింది. డబ్బు చేతి కందగానే శ్రీమంతుని మనసు పరిపరివిధాల ఆలోచించ సాగింది. నేనొక్కడినే వస్తే ఈ డబ్బంతా నా స్వంతమయ్యేది. పైగా పెట్టుబడి అంతా నాదే! ఇతనికి యాభై వేలు ఇవ్వటం ఎందుకు? కానీ ఇవ్వక తప్పదు" అని లోభానికి లోనయ్యాడు. చాలా సేపు మనసు ఊగిసలాడింది. హోటల్‌లో కూర్చుని "ఏం చేయాలి?" అని చాలా సేపు ఆలోచించాడు. వ్యర్థంగా యాభై వేలు పోగొట్టుకోవటం ఏ మాత్రం ఇష్టంలేదు. చివరకి "వీడికి విషం పెట్టిచంపితే సరి" అని నిర్ణయించుకున్నాడు. బజారుకు వెళ్ళి విషం కొన్నాడు. స్నేహితునితో "పద! టీ తాగుదాం" అన్నాడు. విషం కలిపిన తేనీటిని స్నేహితునికి అందించాడు. నిరుపేద యువకుడు అమాయకంగా దానిని తాగాడు. టీ తాగిన కొద్ది సేపటికే కడుపు నొప్పితో మెలికలు తిరిగిపోయాడు. ఆ తరువాత మరణించాడు. శ్రీమంతుడు మిత్రుని శవాన్ని తీసుకెళ్ళి సముద్రంలో విసిరేశాడు. లక్ష రూపాయలతో స్వగ్రామానికి చేరుకున్నాడు. పేద మిత్రుని కుటుంబ సభ్యుల్ని పిలిపించి, "మేం బొంబాయికి వెళ్ళాం. అతనికి విరేచనాలు అయ్యాయి. చనిపోయాడు. మీరా పేదవారు. అక్కడికి మిమ్మల్ని పిలిస్తే ఛార్జీలకు, ఇతర ఖర్చులకు చాలా డబ్బు ఖర్చవుతుంది. కనుక నేనే అతడికి అంత్యక్రియలు చేశాను. అతని వాటాకు పది వేల రూపాయలు లాభంగా వచ్చాయి అంటూ పదివేల రూపాయలు వాళ్ళ కందించాడు! "ఆహా! ఎంతటి న్యాయశీలి. ధర్మాత్ముడు. స్నేహితుడు చనిపోయినా పది వేల రూపాయ లిచ్చాడు" అని మెచ్చుకుంటూ ఆనందిస్తూ వెళ్ళిపోయారు పేదవాడి కుటుంబ సభ్యులు. యాభై వేలకు బదులు పది వేలతో సమస్య వదిలిందని శ్రీమంతుడు సంతోషపడ్డాడు.

**"కర్మ ప్రధాన్ విశ్వకర్ రాఖా । జో జస్ కీన్హ సు తస్ ఫల్ చాఖా ॥**

చూడండి. మనం ఒకటి చేస్తాం. భగవంతుడు మరొకటి చేస్తాడు. రోజులు గడవసాగాయి. ఏ మిత్రునికి విషం పెట్టి చంపాడో ఆ మిత్రుడే శ్రీమంతునికి పుత్రుడై జన్మించాడు. ఆ విషయం తెలియని శ్రీమంతుడు తనకు పుత్రుడు కలిగాడని ఎంతో సంతోషించాడు. బొంబాయిలో బంగళా కొన్నాడు. అక్కడికే మకాం మార్చాడు. నౌకల జూదం వ్యాపారం చేశాడు. చాలా డబ్బు సంపాదించాడు. కొడుకును చదివించాడు. విదేశాలకు పంపించాడు. విదేశాల

నుండి కొడుకు తిరిగి వచ్చాక ఆడ పిల్లల తల్లి దండ్రులు తమ పిల్లల నిచ్చి పెళ్ళి చేస్తామని వీరింటి ముందు బారులు తీరారు. లక్ష రూపాయల కట్నం ఇస్తామని చెప్పారు. కానీ అంతలోనే ఆ నవ యువకుడు క్షయ వ్యాధికి లోనయ్యాడు. చికిత్స నిమిత్తం తండ్రి మంచి నీళ్ళలా డబ్బు ఖర్చు చేయసాగాడు. విదేశాలకు పంపించి చికిత్స చేయించాడు. డబ్బంతా ఖర్చయిపోగా కొడుకు ప్రాణం కంటే ఏదీ ఎక్కువ కాదని ఇల్లు, వ్యాపారం సర్వస్వం అమ్మేశాడు. అయినా నయం కాలేదు. "నీకు తగ్గదు. ఇక్కడెందుకు? మీ దేశం వెళ్ళి ప్రాణం వదులు" అన్నారు విదేశీ వైద్యులు. స్వదేశానికి తిరిగివచ్చాడు. ఇక్కడా తగ్గలేదు. చివరికి మృతి చెందే వేళ వచ్చింది. అప్పుడు కొడుకు తండ్రితో, "నా ముఖం బాగా చూడు!" అన్నాడు. అతడు ఎవరో కాదు. తన బీద మిత్రుడే! విషం త్రాగించి తను హత్య చేసి మోసగించాడు. ఆ మిత్రుడే కొడుకై పుట్టి తన డబ్బంతా ఖర్చు చేయించాడు. కొడుకు అన్నాడు "నేను నా పైసలన్నీ వసూలు చేసుకున్నాను. ఇక కేవలం 500 రూపాయలున్నాయి. అవి నా చావు ఖర్చుకు పని కొస్తాయని వదిలేస్తున్నాను" అన్నాడు.

చూడండి! ఎలా జరిగిందో! అందుకే-

**"కర్మ ప్రధాన్ విశ్వ కర్ రాఖా । జో జస్ కీన్హ సు తసు ఫల్ చాఖా"॥**

ఎవరినైనా మోసగించి సుఖంగా ఉండ గలుగుతామని మనం అనుకుంటాం. కానీ సుఖంగా ఉండలేం. ఇది కర్మ నియమం. కర్మ భోగం. కొడుకులు, కూతుళ్ళు అందరూ కర్మానుసారమే ప్రవర్తిస్తారు. అసలైన సుఖం నీకు తెలియదు. ప్రకృతి అసలు విషయాలు తెలిపితే నీకు వీరితో విముఖత ఏర్పడుతుంది. కోలాహలం వ్యాపిస్తుంది. ఎవరి దగ్గరైనా అప్పు తీసుకుంటావు. అది చెల్లించమని వాళ్ళు అడగడానికి వస్తారు. "తొందరేముంది ఇస్తా" అంటావు. కానీ ఈ అప్పు ఎలాంటిదంటే ఏదో రూపంలో వసూలు చేసుకోబడుతుంది. పుత్ర వ్యామోహం కారణంగా నీకై నీవే నీ వాళ్ళకు ఇస్తుంటావు. ఋణం తీర్చుకుంటావు. ప్రకృతి చేసిన ఏర్పాటు ఇది. కనుక మిత్రులారా!

**"సబ్ భోగే బారంబార్, అవశ్య ఫల్ కర్మ కియేకా।**
**యహ సోచ్ సమఝ్ చిత్ ధార్, మర్మ జగ్ జన్మ జియే కా॥**

"జైసాకరోగే-వైసా భరోగే"

వాలిని చెట్టు చాటు నుంచి బాణం విడిచి చంపిన శ్రీ రాముడు తన కర్మను అనుభవించక తప్పలేదు. తదుపరి జన్మ శ్రీకృష్ణావతారంలో ఓ బోయవాని చేతిలో తనువు త్యజించ వలసి వచ్చింది. ఆలోచించండి. రాముడైనంత మాత్రాన కర్మ నుండి తప్పించుకో గలిగాడా?

**"సబ భోగే బారంబార్- అవశ్య ఫల్ కర్మ కియేకా ॥**
**ఛటా ఇంద్రకీ కర్ నీ సమఝో శాప బృహస్పతి దీనా,**
**భగ మే దేవరాజ్ నే కియా కర్మ్ కా ఫల యహ లీనా॥**

దేవతల రాజు ఇంద్రుడు. సతీ అహల్యను మోసగించినందుకు శరీరమంతా పుళ్ళయ్యాయి. పరస్త్రీ గమనం చేసే వారికి సిఫాలిస్ వ్యాధి వస్తుంది. ఇది కర్మ ఫలం.

**"చంద్ర కళాంకిత్ కామ వేగ సే, జీనే సబ సంసారా**
**కర్మ అటల్ హై మహా బలిహై, కోయి కోయి కర్ విచారా ॥**

చంద్రునిలో మనకు కనిపించే మచ్చ అతని కళంకత్వానికి నిదర్శనం. చంద్రుడు కామాతురుడయ్యాడు. గురుపత్నిని మోహించిన ఫలితంగా శాపానికి గురయ్యాడు.

**"రావణబాలీ భరత్ జడజ్ఞానీ, ఋషి కే సుత్ దుర్వాసా**
**కర్మ కియా వైసా ఫల్ పాయా, అంతమే భయే ఉదాసా ॥**

రావణుడు, జడభరతుడు తదితరులంతా కర్మఫలం అనుభవించారు.

కనుక ఇన్ని ఉదాహరణలు విన్నాక మీరు మీ మనసును పరిశీలించండి. మనసును శోధించి ఆలోచిస్తూ ఇదెలా జరిగిందని ఆలోచించండి. ఈ పని ఎలా జరిగింది.

**"సున్ ప్రసంగ్ చిత్ అపనా సాధో సోధో మన్ కర్మ వాణీ,**
**శబ్ద యోగ కర్ జన్మ బనావో, రాధాస్వామి కీ సహధానీ ॥**

దాతా దయాల్ ఇక్కడ కూర్చున్నారు. మిత్రులారా!

**"కర్మప్రధాన్ విశ్వకర్ రాఖా । జో జస్ కీన్హా సు తస్ ఫల్ చాఖా"॥**

పేద వాడివైతే పేదరికాన్ని నిజాయితీగా అనుభవించు. శ్రీమంతుడవు కావాలనే ప్రయత్నంలో చెడు కర్మను చేయకు, చేస్తే డబ్బు దొరుకుతుంది.

కానీ ఆ డబ్బు నిన్ను కత్తెరై కత్తిరిస్తుంది. నిజాయితీగా సంపాదించిన ధనం సుఖాన్నిస్తుంది. అన్యాయంగా సంపాదించిన డబ్బు నీకు హానిని కలిగిస్తుంది.

కనుక కర్మ చేసేటప్పుడు అనుక్షణం జాగ్రత్తపడాలి. వ్యాధులొస్తాయి. వ్యాధులకు చికిత్స ఔషధమా? పొరపాటు. వ్యాధికి చికిత్స ఔషధం కాదు. కర్మ వలన రోగాలొస్తాయి. కర్మ తరిగిపోదానికి వచ్చినప్పుడు ఏ మందు వాడినా నయమవుతుంది. మా పెద్దనాన్న గారి అబ్బాయి ఉండేవాడు. అతను భోంచేసేవాడు కాదు. భోం చేస్తే స్థిమితంగా ఉండలేకపోయేవాడు. నోట్లో వేళ్ళేసి మరీ భోజనాన్ని బయటికి కక్కేసేవాడు. అతడికి ముగ్గురు పిల్లలు కలిగారు. ఆ తరువాత కూడా అతని పరిస్థితిలో మార్పు రాలేదు. ఎన్నెన్నో ఔషధాలు వాడాడు. ఎంతో మంది వైద్యుల దగ్గరకు వెళ్ళి చికిత్స చేయించు కున్నాడు. ఫలితం మాత్రం శూన్యం. ఒక రోజు నిజామాబాదులో అన్నదమ్ముల మంతా కూర్చొని ఉన్నాం. ఒక వ్యక్తి వచ్చాడు. అతడు సాదా సీదాగా ఉన్నాడు. 'భోజనం చేశాక వాంతి చేసుకునే వ్యక్తి మీలో ఎవరు' అని అడిగాడు. "మా సోదరుడు! "ఇదిగో ఇతడే" అని అతడికి చూపించాను. "ఎప్పటి నుండి నీకిలా అవుతోంది" అని అడిగాడు. "చిన్నప్పటి నుండీ! నా పన్నెండో ఏట నుండీ ఈ వ్యాధి నన్ను వేధిస్తోంది" అన్నాడు నా సోదరుడు. "సరే! ఓ మూడణాలివ్వండి. మందిస్తాను" అన్నాడతడు. మూడణాలు ఇచ్చేశాం. రెండు, మూడు రకాల వస్తువు లేవో కొని ఐదారు పొట్లాలు కట్టి మా తమ్ముడి చేతి కిస్తూ "దీన్ని తేనెలో కలిపి తిను" అని చెప్పాడు. ఇల్లు కదలకుండా ఔషధం లభించింది. చూద్దాం! తగ్గితే మంచిదే గదా అని అతడు దానిని తీసుకున్నాడు. ఏ మందుతో, ఎలా తగ్గిందో గానీ అతని వ్యాధి నయమైంది. తిన్న ఆహారం జీర్ణం కాసాగింది. కర్మ నశించి తొలగిపోవలసిన రోజు వచ్చింది. ఏదో ఒక నెపంతో వ్యాధి తగ్గిపోయింది.

పరమదయాల్ జీ మహారాజ్ ఒక సంఘటన ఉదాహరణగా చెప్పేవారు. ఒక బ్రాహ్మణుడు ఉండేవాడు. అతని వీపుపై ఒక పుండయింది. ఎన్నో చికిత్సలు చేయించాడు. తగ్గలేదు. భృగు సంహిత వారిని సంప్రదించాడు. వాళ్ళు అతని జాతకం పరిశీలించి "నీవు గత జన్మలో ఫలానా వారివద్ద వంద రూపాయలు అప్పు తీసుకుని తిరిగివ్వనందున నీకీ వ్యాధి వచ్చింది. అది తీర్చే

స్తేనే ఇది తగ్గుతుంది" అని చెప్పి ఆ వ్యక్తి ప్రస్తుతం వైద్యవిద్యార్థి అనీ, ఫలానా ఊళ్ళో, ఫలానా పేరుతో ఉన్నాడనీ, ఫలానా రోజు ఫలానా స్థలానికి వస్తాడనీ చెప్పారు. ఆ బ్రాహ్మణుడు వెళ్ళి అతడిని కలిసి వంద రూపాయలు తిరిగి ఇచ్చేశాడు. ఆ వైద్యుడు ఇతనికి ఏదో లోషన్ పూసి చికిత్స చేయగా పుండు తగ్గిపోయింది. ఇదేమిటి? కర్మ ఫలితం. ఓ గురువు సత్సంగం ఇచ్చేవాడు. ఆ సత్సంగం వల్ల లోకులకు శాంతి లభించేది. ఆయన సత్సంగం వలన శాంతి లభిస్తుందని పెద్ద పెద్ద వాళ్ళంతా చెప్పేవారు. అతని భార్య అతనికి పైనుండి భోజనం పెట్టేది. "నా తండ్రి నన్ను ఇతనికిచ్చాడు ఛీ" అని విసుక్కునేది. భోజనం చేసే సమయంలో చాలా చాలా తిడుతుండేది. సత్సంగానికి వచ్చేవారు ఆయన పట్ల ఆయన భార్య ప్రవర్తిస్తున్న తీరును చూసేవారు. వారిలో ఒకరు "మహారాజ్ ! మీరింత ఉన్నత స్థాయి సత్సంగం ఇస్తారు. దాని వలన ఎంతో మందికి శాంతి లభిస్తుంది. మీ భార్య మిమ్మల్ని ఎందుకిలా అవమానించి బాధిస్తుంది. వేధిస్తుంది?" అన్నాడు. "మీరు నా సత్సంగం వినడానికి వచ్చారా? నా భార్యను చూడడానికి వచ్చారా?" అని అడిగాడు గురువు గారు.

"మిమ్మల్ని కష్ట పెడుతుంది. తిట్లుతిడుతుంది. భోజనాన్ని పై నుండి పడేస్తుంది మీ కంచంలో"... అన్నారు బాధగా. "దీనికి కారణం చెప్పమంటారా? చూపించమంటారా" అడిగాడు గురువు. "చూపిస్తే మరీ మంచిదికదా!" అన్నారు శిష్యులు. ఓ వ్యక్తి శిరస్సు పై చేయి పెట్టాడు గురువు. అతనికి సుషుప్త్యావస్థ వచ్చింది. స్వప్నావస్థలో అతనికి కొన్ని ఆవులు నడుస్తూ కనిపించాయి. ప్రతి ఆవు వీపు పై పుండు గాయమై రక్త సిక్తమై కన్పిస్తోంది ఎర్రగా. ప్రతి ఆవు వీపు పైనా గాయంపై ఒక్కో కాకి కూర్చుని ఆ గాయమును ముక్కుతో పొడుస్తోంది. కాకులు అలా పొడుస్తుంటే ఆవులు సహించలేక బాధ భరించలేక అరుస్తున్నాయి. బాధతో కూడిన ఆ అరుపులు విన్నాక సత్సంగి కళ్ళు తెరుచుకున్నాయి. "ఏం చూశావ్?" అడిగాడు గురువు. తను చూసింది చెప్పాడు సత్సంగి. "గత జన్మలో నేను ఆ కాకిని. నా భార్య ఆవు. ఇప్పుడు చెప్పు. ఎవరెక్కువ కష్టం కలిగిస్తున్నారు నేనా ఆవిడా? నేను నా కర్మకు తగిన శిక్ష ననుభవిస్తున్నాను. మూర్ఖుడా! నీవు సత్సంగం వినడానికి వచ్చావు. సత్సంగం విను."

మా తాత గారు తరచుగా నిజామాబాద్‌లోని మా ఇంటికి వచ్చేవారు. మా తాత గారు చాలా మంచి వ్యక్తి. ఆయన వచ్చినప్పుడు "మహారాజ్! మరుగు దొడ్డి లో డబ్బులు దొర్కుతున్నాయి" అనే వాడు పాకీవాడు.

"మరుగుదొడ్డిలో డబ్బు దొరకడమేమిటి? అవి ఎక్కడి నుండి వస్తున్నాయి" అనుకుని మా అమ్మ నడిగాను. ఆమె దీనికి జవాబు చెబుతూ, "మా న్నాయన గారు ఎక్కడికి వెళ్ళినా ఇలాగే మరుగు దొడ్డిలో నాలుగు పైసలు ఉంచి వస్తారు. ఆయన పాకీవాడి రుణంలో ఉండదలచుకోరు. కనుక మరుగు దొడ్డి శుభ్రం చేయడానికి వచ్చినప్పుడు పాకీవాడు ఆ డబ్బు తీసుకోవాలనే అక్కడ డబ్బు పెట్టి వస్తాడు. ఈ పైసలు మా నాన్న గారుంచి వచ్చినవే" అంది. పూర్వపువాళ్ళు ఎవరి రుణంలోనూ ఉండేవారు కాదు. భోజనం చేస్తే అక్కడే డబ్బిచ్చేవారు. ఇది కర్మ నియమం.

"కర్మ ప్రధాన్ విశ్వ రఖ్ రాచా । జో జసు కీన్హా సు తస్ ఫల్ చాఖా॥

తప్పుడు నడకలు నడిచి, అన్యాయం, మోసం చేసి డబ్బు సంపాదించి జీవితం బాగైందని అనుకోకు. ఆ కర్మకు నువ్వు మూల్యం చెల్లించక తప్పదు. తప్పించుకుంటానని ఎప్పుడూ అనుకోకు.

ఈ రోజు కీ సత్సంగం చాలు.

రాధాస్వామి.

# సమవస్థ

## దయాల్ ఆనందరావు మహారాజ్ సత్సంగం

**గురుర్బ్రహ్మా గురుర్విష్ణు గురుర్దేవో మహేశ్వరః।**
**గురుసాక్షాత్ పరబ్రహ్మా తస్మై శ్రీ గురవే నమః॥**

రాధాస్వామి

**గురు భగవాన్ దోఁనో ఖడేఁ జిస్ కే లాగూఁ పాయ్।**
**శరణా గత గురు దేవ కే భగవన్ దియే మిలాయ్॥**

సంసారం–అసారం. ప్రపంచాన్ని సంసారం అంటారు. ఇదేమిటి అసారం. సంసారం అంటే సారంలో అసారం. అసారంలో సారం. అప్పుడప్పుడు మనం సార వస్తువు అన్వేషణకి వెళ్ళి అసారంలో పడిపోతాం. సార వస్తువును వెదికే ప్రయత్నంలో బయలుదేరాం. కానీ ఆ అన్వేషణ మనలను అసార వస్తువు వైపు తీసుకువెళ్తుంది. మహారాష్ట్ర సంత్ తుకారాం "బయటి నుంచి చూస్తే ఏమీ తెలియదు. అంతరంలో అన్వేషించు. ఆ అన్వేషణకు అంతం ఉండదు" అంటాడు. కనుక పరమాత్మ అన్వేషణ అసారం కాదు. దానికి అంతం లేదు. వెదుకుతూ వెదుకుతూ పోతే చిరునామా లభిస్తుంది. ఇందుకు ఆయువు గడిచి పోతుంది. ఆయువే కాదు. జన్మ గడిచిపోతుంది.

**ఏక్ జన్మ గురు భక్తి కర్, జన్మ దూసరే నామ్।**
**జన్మ తీసరే ముక్తి పద్, చౌథే మే నిజ ధామ్॥**

అదెవరికి వర్తిస్తుంది? మనకా? దాతా దయాల్ మా ఎదుట అనేవాడు సురత్ శబ్దయోగ అభ్యాసం, దాని స్థానాలను దాటడం ఆరు నెలల కోర్సు అనేవాడు. అయితే సులభమే అనుకునే వాళ్ళం మేం. కానీ ఆరు జన్మలలో కూడా ఈ కోర్సు ముగిసిపోదు. ఆ రోజుల్లో మాకు ఈ మాటలు అర్థమయ్యేవి కాదు. పరమదయాల్ మహారాజ్ గారి పరమభక్తుడు సుందర్ సింగ్ అక్కడే ఉండేవాడు. అతడు, "మహారాజ్! ఆరు నెలలు? మాకు అన్వయిస్తుందా? అది అసాధ్యం" అన్నాడు. "నీవలాగే అంటూ ఉండు, నేనిలాగే చెబుతుంటాను" అన్నాడు దాతాదయాల్. "ఆర్నెల్ల కోర్సనే నేనంటాను" అన్నారు దాతాదయాల్ మళ్ళీ. జీవితం ఒక సముద్రం. సముద్రంపై ఎండకాసింది. సూర్య కిరణాల

వేడి వల్ల నీరు వేడెక్కి ఆవిరై పోయింది. నీటి బిందువులు వెలువడినాయి. వర్షమై కురిశాయి. ఒక చినుకు కాలువలో పడింది. మరొకటి రహదారిలో పడింది. ఇంకొకటి సముద్రంలో పడింది. సముద్రం నుండి ఆవిరైపోయిన నీటి కణం మళ్ళీ నీటి బిందువై సాగరంలో పడేసరికి అటు సాగరానికీ, ఇటు బిందువుకీ ఎంతో సంతోషం కలిగింది. మరి కాలువలోనో, రహదారిపైనో పడిన వర్షం చినుకు మాటేమిటి? సముద్రంలో పడిన బిందువుదే అదృష్టం. సముద్రానికి అవతల పడిన చినుకు మళ్ళీ సముద్రంలోకి చేరడానికి ఎంత సమయం పడుతుంది? ఇదే జీవ బ్రహ్మల ప్రశ్న. బ్రహ్మ నుండి జీవుడు వేరైనాడు. మళ్ళీ ఎప్పుడు బ్రహ్మలో విలీనం చెందుతాడో తెలియదు. జీవుడు అనేక జన్మలు ఎత్తవలసి ఉంటుంది. జీవుల వెంట కర్మ ఫలం అంటిపెట్టుకుని ఉంటుంది. మనం ఎన్ని జన్మల నుండి వస్తున్నామో ఏం తెలుసు? పశువు జన్మం నుండి, వృక్ష జన్మం నుండి దాటి వచ్చాం. ఇక మీదట ఇంకెన్ని జన్మలు ధరించాల్సి వస్తుందో తెలియదు. ఏమైనా గ్యారంటీ ఉందా? 1947-48 లలో నేను నాగపూరు నుండి దేశ స్వాతంత్ర్యం తరువాత హైద్రాబాద్‌కి వచ్చాను. కంటోనమెంట్ గార్డెన్‌లో సత్సంగం చేసేవాడిని. ఆ రోజుల్లో నా సత్సంగానికి బూరుగు ఈశ్వరయ్య, శంకరయ్య, ఓంకారం వచ్చేవారు. ఓ రోజు సత్సంగం చేస్తున్నాను. భగవంతుని సృష్టికి ఆలస్యం ఉంటుందా? భవంతి నుండి తీసి గుడిసెలో జన్మనిస్తాడు. ఈ జన్మలో భవనాల్లో ఉండి మనం సుఖానందాలు అనుభవిస్తున్నాం. భగవంతుడిని ప్రార్థిస్తాం. భగవంతుని సృష్టి ఏమీ తెలియదు. ఇవాళ మహలులో ఉన్నాం. రేపేం జరుగుతుందో తెలియదు. ఇప్పుడు గుడిసెలో ఉన్నవారికి మరో గుడిసె లభిస్తే బాధలేదు. కానీ ఈ మేల్కొలుపు బంగళాల్లో నివసించేవారికే! మహాభారతకాలంలో వనవాసానికి బయలు దేరే సమయంలో ధర్మరాజుకు శ్రీకృష్ణుడు ఒక ఉంగరం ఇచ్చాడు. దానిపై "ఈ రోజు ఇలాగే ఉండదు" అని చెక్కి ఉంది. కష్టకాలంలో ప్రతిరోజు దానిని యుధిష్ఠిరుడు చూసేవాడు. ఎంతో సాంత్వన లభించేది. ఈ కష్టాలు శాశ్వతం కాదు అని ధైర్యం కలిగేది. మహాభారత సమరం తరువాత విజయోత్సాహంతో ధర్మరాజు సింహాసనమధిష్ఠించాడు. పట్టాభిషేకం జరుగుతున్న ఆనంద సమయంలో తమ్ముళ్ళు, ద్రౌపదితో సంతోషం పంచుకుంటున్న వేళ ధర్మరాజు చూపు ఉంగరం పైకి ప్రసరించింది. "ఈ రోజు ఇలాగే ఉండదు" అని కనిపించేసరికి అంతటి

ఆనందమూ చప్పున చల్లారి పోయింది. ఇన్నేళ్ళ నుండీ ఈ సంతోషం కోసం శ్రమించగా దొరికిన వరం ఇది. ఇది శాశ్వతం కాదు. ఈ రోజూ, ఈ సంతోషం శాశ్వతం కాదనే సరికి ఆయన ఉత్సాహం నీరు కారిపోయింది. ఐతే సమవస్థ ఏమిటి? సమవస్థలో ఉండే మనిషికి సుఖం లేదు. దు:ఖం లేదు. దొరికితే సంతోషం లేదు. దొరకకపోతే దు:ఖం లేదు. మనకు సంతోషం కలుగుతుంది. దు:ఖం కలుగుతుంది. వ్యాపారంలో పది లక్షల రూపాయలు వస్తాయి. ఎంతో సంతోషంకలుగుతుంది. ఆ రూపాయల్ని నేరుగా తినేస్తామా లేదు. కానీ వాటిని చూడటం వలన, తాకటం వలన సంతోషం కలుగుతుంది. అదే విధంగా కష్టాలు వచ్చినప్పుడు దు:ఖం కలుగుతుంది. జీవిస్తున్నానన్న సంతోషం వెళ్ళిపోతానన్న బాధ ఉండని మనిషి సమవస్థలో ఉన్నాడనవచ్చు. ఇక్కడికి, ఈ లోకంలోకి నేను కర్మభోగం అనుభవించడానికే వచ్చాను అని మనిషి నిశ్చయంగా అనుకోవాలి. పేదరికం లభించింది. ఇది కర్మ ఫలితమే. ధనికుల ఇళ్ళలో జన్మించినా అదీ కర్మఫలితమే!

ఒక చక్రవర్తి వెళ్తున్నాడు. దారిలో మసీదులో నగ్నంగా ఓ ఫకీర్ కనిపించాడు. చక్రవర్తి వెంటనే తన వెనుక ఉన్న భటులతో రత్నాలు, వజ్రాలు తెప్పించి ఫకీర్ కిచ్చి " ఫకీర్! వీటిని తీసుకో" మన్నాడు. "రాజా! స్పృహలోకి రా! ఏ భగవంతుడు నీకు అధికారాన్నీ, ఐశ్వర్యాన్నీ ఇచ్చాడో, చక్రవర్తి అనే ముసుగును తొడిగించాడో ఆ భగవంతుడే నన్ను నగ్నంగా ఉంచాడు. నేను ఈ స్థితిలోనే సంతోషంగా ఉన్నాను. నీ సంతోషంలో నీవుండు. నాకు నీ డబ్బూ, దస్కం, రత్నాలూ అవసరం లేదు. భగవంతుడిచ్చింది పోదు. మనిషి ఇచ్చింది ఉండదు" అన్నాడు. అతని దగ్గరేముంది? సంతోషం. చేతులతో ఇవ్వబడిన డబ్బు మన దగ్గర నిలువ ఉంటుందా?

**బందే దో హాథ్ హై-ఉస్ కే హజార్ హాథ్ హై।**

భక్తుడి చేతులు రెండు! భగవంతుడి చేతులు వేలాది వేలు! వేనవేలు॥

దీనినంటారు సమవస్థ! సమతుల్యత!

జీవించాలనే కోరిక లేదు. మృతి చెందటం వలన భయం లేదు. జీవన్మరణాల విషయంలో సమవస్థ లభించింది. ప్రాపంచిక దు:ఖాలనుండి రక్షింపబడాలను కుంటే, ప్రాపంచిక కష్టాలు తప్పించుకోవాలనుకుంటే సమవస్థలో

ఉండాలి. నిన్ను నీవు సమవస్థలో ఉంచు. స్థితప్రజ్ఞుడివి కా నీవు సమత పెంచుకుంటే సంతోషం వస్తే సంతోషించరాదు. దు:ఖం వస్తే దు:ఖపడరాదు.

**గో ధన్ గజ ధన్ బాజి ధన్, అవుర్ రతన్ ధన్ ఖాన్।**
**జబ ఆవే సంతోష్ ధేన్, సబ ధన్ ధూరి సమాన్॥**

మనసుకు సంతోషం కలిగితే కోరిక సమాప్తమవుతుంది. కోరిక, ఇచ్ఛా, వాసన దు:ఖానికి కారణం. తృప్తి లభిస్తే కోరిక సమాప్తమైపోతుంది. కోరిక, వాసన దు:ఖ కారణం.

**బే ఖ్వాయిషీ కీ ఖ్వాయిష్ జబ్ దిల్ మే మేరే ఆయీ।**
**ఖుషీ హై బతా దే ఖ్వాహిష్, క్యా దిల్ మే సమాయీ॥**

తృప్తిపడాలి. తృప్తిపడటమంటే సోమరివై ఉండమని అర్థం కాదు. ఎంత పని చేయాలో అంత పనీ చేయి. పని ఎంతగా చేయాలంటే నీ మనసు ఏ పనీ ఇక మిగల్లేదు అని చెప్పేవరకు పనిచేయమని పరమదయాల్ మహారాజ్ చెప్పేవారు.

నేను తహశీలు పనిచేసేటప్పుడు అభ్యాసం సాగేదికాదు. "మహారాజ్। సాధన చేయలేకపోతున్నాను" అని దాతాదయాల్‌కు రాశాను. ఆయన "అభ్యాసం వదిలెయ్. తహసీలు పనిలో మనసు నిమగ్నం చేసి చేయి" అని జవాబురాశారు. నేను తహసీలు పనిచేసినప్పుడు అభ్యాసం కుదరకపోవడానికి కారణమేమిటంటే నా వద్దకు జమేదారు వస్తాడు, గుమస్తా వస్తాడు, మరొకరు వస్తారు, మరొకరు వస్తారు. వారి సంస్కారాలు నాపై పనిచేసేవి. మనసు సంస్కారాలను స్వీకరిస్తుంది. ఏ పరిసరాలలో ఉంటావో వాటి సంస్కారాలు తప్పని సరిగా నీ పై ప్రసరిస్తాయి. ఎవరి సాంగత్యంలో ఉంటావో వారి ప్రభావం నీ పై పని చేస్తుంది. కనుక మంచివారి స్నేహం చేయాలి. సజ్జనుల సాంగత్యంలో గడపాలి. నువ్వెంతటి సజ్జనుడవైనా, గొప్ప వంశీకుడవైనా సంస్కారాలు నిన్ను వదిలి పెట్టవు. వీటితో జాగ్రత్తగా ఉండాలి.

ఒక ప్రొఫెసర్ ఉండేవాడు. చాలా ఉన్నత కుటుంబానికి చెందినవాడు. సజ్జనుడు. ప్రతి రోజూ కాలేజీకి వెళ్ళేవాడు. అతడు కాలేజీకి వెళ్ళడానికి రెండు దారులున్నాయి. ఒకటి దూరం అవుతుంది. మరొకటి దగ్గర దారి ఉంది. తక్కువ సమయంలో, తక్కువ శ్రమతో సులభంగా వెళ్ళొచ్చుగదా అనుకుని

దగ్గరి దారిలోనే సందులు గొందులు తిరుగుకుంటూ వెళ్ళేవాడు. **ఆ దారిలో** చేపలు పట్టి అమ్మే బెస్త వాళ్ళుండేవారు. వాళ్ళు ఎల్లవేళలా **పోట్లాడుకునే** వారు. తిట్టుకునే వారు. ఆ దారి వెంట వెళ్ళే ప్రొఫెసర్ గారి **చెవుల్లో వద్దను** కుంటున్నా ఈ చెడు మాటలు పడేవి. మంచివ్యక్తి గనుక అతనిపై అవి **ప్రభావం** చూపలేకపోయాయి. కానీ ఒకసారి తీవ్రమైన జ్వరంతో ప్రొఫెసర్ **మంచాన** పడ్డప్పుడు అప్రయత్నం గానే అతని నోట బెస్తవారి తిట్లు రాసాగాయి. **వింటున్న** డాక్టర్ ఆశ్చర్యపోయాడు. ప్రొఫెసర్ గారి నోట చెడు తిట్లు బయట పడుతున్నాయి. ఆయన జ్వరం తగ్గాక డాక్టర్ గారు ఎంతో ఆశ్చర్యంతో ప్రొఫెసర్ నే వివరాలడిగాడు. ప్రొఫెసర్ సిగ్గు పడి తన నోట అలాంటి మాటలు రావడానికి కారణం తను కాలేజీకి వెళ్తున్నప్పుడు దారిలోని బెస్తల కలహాలు, తిట్లు, శాపనార్థాలేనని చెప్పాడు. స్పృహలో ఉన్నప్పుడు వాటిని అణచిపెట్టాడు. కానీ స్పృహలేని స్థితిలో తన ప్రమేయం లేకుండా మస్తిష్కంలో నిక్షిప్తమైన తిట్లు తన నోటి వెంట బయట పడినాయి.

అభ్యాస సాధన-సురత్ శబ్దయోగ సాధన ఉదయం 3 గంటలకో, 3.30 గంటలకో మేల్కొని చేయటం మంచిది. అది సత్వగుణ సమయం. రాత్రివేళ రజోగుణ సంబంధమైంది. సాయంత్రం అభ్యాసం భోజనానికి ముందుగా ఒక గంట తప్పని సరిగా చేయాలి. దినమంతా మనం ఎవరెవరితో మాట్లాడతామో, ఎవరెవరి సాంగత్యంలో ఉంటామో వారి సంస్కారాల ప్రభావం మస్తిష్కం పై ఉంటుంది. సాయంత్రం 7 గంటలకు ఒక గంట సాధన చేసినప్పుడు రోజంతా మనపై పడిన సంస్కారాలు తొలగిపోయి మేధస్సు తాజాగా, పరిశుద్ధంగా అవుతుంది. అర్ధరాత్రి 12 గంటల నుండి 2 గంటల మధ్య రజోగుణ సమయం ఉంటుంది. కనుక ఆ సమయంలో సాధన నిషిద్ధం. 3 గంటలకు, మూడున్నర-నాలుగు గంటల సమయం ప్రాత:కాలంలో సాధన చేస్తే నిన్నటి విచారాలు, సంస్కారాలు సాయంకాలం సాధనలో తొలగిపోయాయి కనుక నీ అభ్యాసం కుదురుతుంది. ఒకవేళ సాయంకాలం సాధన చేయకుంటే ప్రాత: కాలంలో గంట సేపటి వరకూ నిన్నటి ఆలోచనా విచారాలు, సంస్కారాలను తరమడానికే సమయం సరిపోతుంది. రోజంతా మనతో జూదరులో, అబద్ధాలు మాట్లాడేవారో, బంధు మిత్రులు చనిపోయినవారో, తాగుబోతులో కలిసి తమ తమ సంస్కారాలను మనపై ప్రసరిస్తారు. అవి తొలగిపోవాలంటే సాయంకాలం

సాధన చేయాలి. ప్రాత:కాలం సాధనలో అభ్యాసం ముందుకు సాగుతుంది. ఒకసారి కళ్యాణ్‌లో చదివాను. ఒక బ్రాహ్మణుడు దాహంతో వస్తున్నాడు. దాహం కారణంగా అతని నాలుక పిడచ గట్టుకు పోతోంది. మరొక బ్రాహ్మణుడు గంగానది నుండి నీళ్ళు తీసుకు వస్తున్నాడు. ఇతడిని చూసి నీళ్ళు తెస్తున్న బ్రాహ్మణునికి దయ కలిగి "నీళ్ళు ఇస్తాను. తాగుతావా" అని అడిగాడు. దాహం గొన్న బ్రాహ్మణుడు సంతోషంగా నీళ్ళు తాగ వలసింది పోయి, "నీ గురువు ఎవరు? నువ్వు ఎలాంటి సాధన చేస్తావు? నీ సంపాదన విశేషాలు, వివరాలు ఏమిటి? అని అడగసాగాడు. "నాకు దయ గలిగింది. నీళ్ళివ్వ బోయాను. ఇవన్నీ నీకెందుకు? నీళ్ళు తీసుకో" అన్నాడు నీళ్ళ బ్రాహ్మణుడు. "నేనిలాగే మరణించినా సరే! కానీ నీ వివరాలు తెలియనిదే నీ చేతి నీళ్ళు తాగను. నీ సంస్కారాలు గ్రహించి మరణిస్తే నా ఆధ్యాత్మిక సంపాదనంతా సమాప్తమవుతుంది" అన్నాడు దాహం గొన్న బ్రాహ్మణుడు. ఇక ఇప్పుడు చెప్పండి మీ 'సోషల్ లా' ఏం పని చేస్తుందో? ఒకరి దగ్గర రొట్టె, మరొకరి దగ్గర పప్పు, ఇంకొకరి వద్ద పచ్చడి తీసుకుని తింటారు. సోషల్ సోషల్ అంటారు. ఆధ్యాత్మికతలో సంస్కారాల ప్రభావం చాలా ఉంటుంది. మనిషి సంస్కారాలను పరిశీలించాల్సి ఉంటుంది. సంస్కారాలు మంచివి కాకుంటే మనం సాధించుకున్న సాధనా సంపద నష్టమైపోతుంది. కనుక మిత్రులారా! అభ్యాసికులారా! ఈ సంస్కారాల నుండి జాగ్రత్త పడండి. ఇది అన్వేషణ. సత్సంగాన్ని అన్వేషణతోనే ప్రారంభించాను. ఎవరి సంస్కారాలనైనా స్వీకరిస్తే నీ సాధన సమాప్తమైపోతుంది. అభ్యాసం చేసేటప్పుడు బట్టలు మార్చుకోవాలి. ఇళ్ళల్లో ఉండేవారికి కాదు గానీ ఆఫీసులకు వెళ్ళేవారు, వ్యాపారాలకు వెళ్ళేవారు బయటకు ధరించిన దుస్తులు విప్పి సాధనా సమయంలో వేరే బట్టలు కట్టుకోవాలి. ఎందుకంటే ఆ దుస్తులపైన సంస్కారాలు పడతాయి. నేను ఉద్యోగంలో పేష్కార్‌గా పనిచేసే వాడిని. ఎవరి తిండీ తిన్లేదు. హోటల్‌లో తిన్లేదు. తలుపులన్నీ పెట్టుకుని కంచం కడుగుకునేవాడిని. నా భోజనం నేనే వండుకునే వాడిని. సంస్కారాలు ప్రభావం చూపిస్తాయని భాయిజీ మహారాజ్ చెప్పారు. సంస్కారాల ప్రభావం పడితే అభ్యాసం కుదరదు. కనుక అలా చేసే వాడిని. భోజనం ముగించి తలుపులు తెరిచేవాడిని. నాకు బదిలీ అయితే చాలా సంతోష పడేవాడిని. ఎందుకంటే ఒకటి రెండేళ్ళు అభ్యాసం చేసుకోవడానికి ఎక్కువ

సమయం దొరుకుతుంది గనుక. భార్యా పిల్లల్ని వదిలేసి వెళ్ళిపోయేవాడిని. బోధన్‌లో కూడా ఉన్నాను. ఆధ్యాత్మిక అన్వేషణ గురించి చెబుతున్నాను. **ప్రస్తుత** జీవితాన్ని చూసుకుని గర్వించకు. జీవితం క్షణభంగురం. ప్రస్తుత **జీవనం** బాగుంటే గర్వించకు, బాగాలేకుంటే బాధపడకు. కర్మలను బట్టే నీకు ఏవైనా లభిస్తాయి. నీ కంటే మేలైన, మెరుగైన జీవితం గడుపుతున్న వారిని చూసి వాళ్ళేం మంచి కర్మ చేశారో భగవంతుడు వారిని ఆవిధంగా మంచి స్థాయిలో ఉంచాడు అనుకో. నీవు పేదవాడివైతే నేనేం చెడుకర్మ చేశానో–చేసి ఉండవచ్చు కాబోలు అందుకే భగవంతుడు నాకీ స్థితిని ప్రసాదించాడు. ఈ పేదరికం లభించింది అనుకో. అలా అయితే నీ మనసులోకి ఈర్ష్య ప్రవేశించదు. ఇతరులను చూసి ఈర్ష్యపడే వారికి, మండి పడే వారికి చెబుతున్నాను. ఇలా ఈర్ష్య పడటం, మండి పడటం కూడా నీకు ఓ కొత్త కర్మవుతుంది. ఇతరుల సంతోషం చూసి వారికి దానిని భగవంతుడిచ్చినందుకు సంతోషించు. ఎందుకు సంతోష పడలేవు! వారికర్మ బాగుంది కాబోలు ఈ స్థితి లభించింది. నేనేం చెడుకర్మ చేశానో నాకీ దుస్థితి కలిగింది అనుకోవాలి. మనం కర్మలను అనుభవించకుంటే అవి నశించవు. తొలగిపోవు. పరమదయాల్ జీ మహారాజ్ "కర్మభోగ్ లేక దైవేచ్ఛ" అనేవారు. ఏ స్థితిలో భగవంతుడు ఉంచినా మన ప్రస్తుత స్థితి చాలా బాగుంది అని మనకు నమ్మకం కలగాలి. నేను సికింద్రాబాద్‌లో అద్దె ఇంట్లో ఉండేవాడిని. 50 రూపాయల జీతం. ఐదు రూపాయలు బీమా ఫండ్‌కు పోయేది. 11 రూపాయలు ఇంటి అద్దె. మిగతా రూపాయలతో సంతోషంగా గడిచేది. 10,12 రూపాయలు మిగిలేవి కూడా. బూరుగు ఈశ్వరయ్య కంటోనమెంట్ గార్డెన్‌కు నా సత్సంగానికి వచ్చేవాడు. "మహారాజ్! మా బంగళా ఒకటి ఖాళీగానే ఉంది. మీరు అందులో ఉండండి. మీ దగ్గర అద్దె తీసుకోను" అని నాలుగు నెలల వరకు ఖాళీగా ఉంచాడు. "నేను సత్సంగం చేయిస్తానని ఉచితంగా ఇస్తానంటున్నావు. నేను పరమార్థాన్ని అమ్ముకోను. ఖాళీగా ఎందుకుంచారు? ఎవరి కైనా అద్దెకివ్వండి. నేనిలా అద్దె ఇంట్లో ఇరుకుగా ఉంటే నా కర్మ నశిస్తుంది. నీ సహాయం పొందితే ఈ రాశి అలాగే మిగిలిపోతుంది. కనుక ఈ పరిస్థితులలోనే నేను గడపాలి!!" అన్నాను. కనుక మిత్రులారా! ప్రస్తుత స్థితి గతుల గురించి బాధపడి చింతించకూడదు. ఈ స్థితి మన కర్మల కారణంగానే వచ్చింది. ఈ స్థితిని అనుభవించండి. ఇది

కర్మ నియమం. నేను సమవస్థ-స్థిత ప్రజ్ఞత గురించి చెబుతున్నాను. భగవంతుడు గుడిసెలో నిన్నుంచినా కృతజ్ఞతలర్పించుకో. ఆయన నీకు భవంతుల నిచ్చినా కృతజ్ఞతలు చెప్పుకో. భవంతులిచ్చి నందుకు సంతోష పడకు. గుడిసె నిచ్చినందుకు బాధపడకు. అంతా మన కర్మ ఫలితంగానే లభిస్తుంది.

**కర్మ ప్రధాన్ విశ్వకర్ రాఖా।**
**జో జస్ కీన్హా సు తస్ ఫల్ చాఖా॥**

నిన్ను ఏ స్థితిలో భగవంతుడు ఉంచినా ఆ స్థితిని ప్రసాద మనుకో. బువాదత్త శర్మ పీరేముగా మహారాజ్ పరమదయాల్ మహారాజ్ వెంట బసంతపంచమి సత్సంగానికి వచ్చారు. హైద్రాబాద్‌లో ఆయన జబ్బు పడ్డారు. ఆయనకు జ్వరం రావటంతో విడిది చేసిన బస నుండి ఆయనను నేను మా ఇంటికి తీసుకువెళ్ళాను. 104 డిగ్రీల జ్వరంతో బాధ పడుతున్నారు. "మహారాజ్! ఎలా ఉంది?" అడిగాను. "భగవంతుని దయ, మౌజ్ మాలిక్" అన్నారు. జ్వరం తగ్గిపోయింది. "మహారాజ్! జ్వరం తగ్గింది" అన్నాను. "ఆయన దయ. మౌజ్ మాలిక్" అన్నారు. "అయ్యో నేను పరాయి చోటిని వచ్చాను. జ్వరం పీడిస్తోంది. ఎలా? ఏమవుతుంది?" అనలేదు. కంగారు పడలేదు. బాధపడలేదు "ఆయన దయ! కృతజ్ఞతలు! శుకర్ హై!" అంటున్నాడు. "ఇదీ స్థిత ప్రజ్ఞతకు నిదర్శనం".

**"రాజీ బ రజా"**

సంతోషం, తృప్తి ఉండాలి. భగవంతుని దయ. కనుక మిత్రులారా! సంతోషమనే ధనం చాలు. ఏ స్థితిలో నిన్నుంచినా కృతజ్ఞతలు చెప్పుకో. స్థితి బాగుంది. ఇది కూడా పరమాత్ముని ప్రసాదమే! అనుకుంటే అహంకారం రాదు. అహంకారం రాకుంటే నీవు పతనం చెందవు.

**దేనే కో అన్‌దాన్ హై, లేనే కో హరి నామ్। తర్‌నే కో హై దీనతా ॥**

ఎప్పుడూ గర్వించకు. పేదవాడివైతే నిరాశ పడకు. పేదరికం కూడా ఆస్తే. శ్రీమంతుడవైనా నిరుపేద వైనా ఎలా ఉన్నా సమవస్థలో ఉండు. ఒకవేళ నీలో భగవంతుని పట్ల అన్వేషణ ఉంటే ఈ సమ అవస్థ నీకు సహాయం చేస్తుంది. నీవిక ఆ భగవంతుని మార్గంలో ఉంటావు.

హరి లే లాగా రహోరే భాయీ। తేరి బనత్ బనత్ బన్ జాయీ॥

ఈ స్థితి శాశ్వతం కాదు. ఆ స్థితి కూడా శాశ్వతం కాదు. కానీ ఎప్పటి వరకున్నా ఆ భగవంతునికి ధన్య వాదాలు చెప్పుకో,

అందరికీ రాధాస్వామి

# శబ్ద సాధన

## దయాల్ ఆనందరావు మహారాజ్ సత్సంగం

దీన బంధు దయా కె సాగర్ కీజియే హమ్ పర్ దయా।
ఛూట్ జాయే ఇస్ జగత్‌కా హమ్ సే సబ్ మోహ్ అవుర్ మాయా॥

శుద్ధ తన్ మన్ హో హమారా శుద్ధతాయీ ఐసీ దో।
హో భలా హమ్ సే జగత్ కా తుమ్ భలాయీ ఐసీ దో॥

కర్మ సే మన్ సే బచన్ సే హమ్ తుమ్హారే దాస్ హో।
పాకే భక్తీ పద్ కమల్ కే పద్ కమల్ కే పాస్ హో॥

***

గురు: బ్రహ్మ గురు: విష్ణు గురు దేవో మహేశ్వర:
గురు: సాక్షాత్ పర బ్రహ్మ తస్మై శ్రీ గురవేనమ:

రాధాస్వామి.

సబ్ మన్ కే ప్రభుతాయీ సాధో॥

ఈ ప్రపంచం ఏమిటి? సంకల్పమయ జగత్తు. ఎలా ఎలా సంకల్పం చేస్తావో అలా అలా కర్మ చేస్తావు. ఎలా ఎలా కర్మ చేస్తావో అలా అలా ఫలితం అనుభవిస్తావు. సంకల్పం మనసులో ఉద్భవిస్తుంది. ఈ మనసు ఎలా ఏర్పడింది? మనసును ఉత్పన్నం చేసేది ఎవరు? మనసు దేని వలన ఉత్పన్నమైందో దానిని మనం సాధించుకుంటే ఈ మనసు నశిస్తుంది. మనసును స్వాధీనం చేసుకో గోరితే మనసు దేనితో ఏర్పడిందో దానిని ప్రాప్తించుకో. మనసు దేనితో ఏర్పడుతుందనేది ప్రశ్న అన్నిటికంటే ముందు శబ్దం ఉండేది. శబ్ద మున్న చోట మరేదీ లేదు. స్వామీజీ మహారాజ్ అంటారు-

"శబ్ద్ నే రచీ ఆకాశీ సారీ"

శబ్దం ఆవరణలో ఏమీ లేదు. అక్కడ శబ్దమే ఒక్కటే!

దాతా దయాల్ మహారాజ్ అంటారు.

"శబ్ద మే రజ్‌కిలోనే సారీ । శబ్ద సే మాయా పహలీ భారీ॥"

శబ్దం ఉంది. త్రిలోకీ ఏమిటి? జాగ్రత, స్వప్న, సుషుప్తులు. ఇవి త్రిలోకీ. ఈ మూడు లోకాలు శబ్దానివే. శబ్దంలోనే ఏర్పడినవి. శబ్దం ఉన్న చోట మరేదీ లేదు. శబ్దం అంతటినీ నిర్మించింది. మనిషిలో మూడు భాగాలున్నాయి.

సత్, చిత్, ఆనందం.

సత్ మీ శరీరం. చిత్ మీ మనసు. ఆనందం మీ ఆత్మ. స్థూల శరీరంలో మీరున్నంత వరకు జాగ్రతవస్థలో ఉన్నంతవరకు చూస్తారు, పని వింటారు. చేస్తారు. దీని తరువాత పైన ఒక స్థితి వస్తుంది. అది మీ చేతిలో లేదు. దీనిని చిత్-స్వప్నం అంటారు. మీకు స్వప్నం వస్తే మీరు కోరుకున్న రీతిలో వస్తుందా? చూడండి. మీరు కోరుకున్నట్లు కల వస్తుందా? రాదు. కలలో మీరు అధీరులవుతారు. మరిచిపోతారు. నిజ జీవితంలో మీరు రాజైతే స్వప్నంలో బిచ్చగాడైనట్లు కల రావచ్చు. మీకు తెలియదు. ప్రస్తుతం ఎలా ఉన్నామో కలలో కూడా అట్లాగే ఉండాలనేం లేదు. జనక మహారాజుకు ఓ కల వచ్చింది. అందులో ఆయనకు తను భిక్షగాడైనట్లు కనిపించింది. జనక మహారాజు స్పృహ, తెలివి, జాగ్రత స్థితి ఎక్కడికి పోయింది? ఏమైంది? స్వప్నంలో ఉన్నంత వరకు ఆయన తనను తాను భిక్షగాడిననే భావించాడు. ఈ స్థితి మనసుదే! జాగ్రదవస్థలో మనిషి అర్థం చేసుకుంటాడు. తనను తాను సంభాళించుకుంటాడు. కానీ స్వప్నంలో సంభాళించుకోజాలడు. స్వప్నం నీ చేతిలో ఉందా? దీనిని దాటాక ఆనందం. సత్ చిత్ ఆనందం. ఆనందం అదొక స్థితి. అది శబ్దానిది. శబ్దానిదే ఆ ఆవరణ. శబ్దపు ఆ ఆవరణ వరకు మనిషి వెళ్ళజాలడు. జాగ్రత స్థితిలో ఎక్కువగా ఉంటాడు. స్వప్నంలోకీ వెళ్తాడు. అక్కడి నుండి వెనక్కి తిరిగి వస్తాడు. ఒకవేళ వెళ్ళినా ఆ ఆత్మ స్థితి గురించిన స్పృహ ఉండదు. ఆత్మ స్థితి పై ఈ జీవనం ఆధారపడి ఉంది. మనం తినే ఆహారం మన అస్తిత్వానికి కారణమా? మనకు జీవితాన్ని ఇస్తుందా? ఇవ్వదు. ఒక ఫ్యాక్టరీ కార్మికుడు ఉన్నాడు. పని చేసి చాలా అలసిపోయాడు. ఇంటికి

వచ్చాక స్నానం చేసి పూజాదులు చేసుకున్నాడు. మీరు చేస్తుంటారు కదా పూజ. అలాంటి పూజన్నమాట.

"బేకారమ్ బాకారమ్"

ఈ పూజ మిమ్మల్ని తరింపచేసేదికాదు. ఉత్తరం రాయగానే ఉత్తరం కింద ఓ గీత గీస్తారు. దానికి విలువుందా? దానికి కూడా విలువుంది. లెక్కలలో-గణితంలో దానికి విలువుంటుంది.

"బేకారమ్ బాకారమ్" - మొత్తం కూడిక వేసినప్పుడు గీతకు విలువుంది. గీత గీయంది పనిసాగదు. మనం స్నానం చేశాక పూజ చేస్తాం. దాని పేరే పూజ. పూజ అంటే సున్న. సున్నకు విలువ లేదు. అలాగే ఆత్మానందానిది ఒక ఆవరణ ఉంది. అక్కడికి తప్పని సరిగా వెళ్తాం. కానీ దాని గురించి మనకు తెలియదు. ఆ సమయంలో భౌతిక స్పృహ ఉండదు. ఆ స్థితిలోకి వెళ్ళాలని మనం గంటల తరబడి కూర్చుంటాం. అక్కడికి వెళ్ళడానికి స్మరణ, ధ్యానం రెండే కావాలి. ఇవి రెండు మనకు మన మనసును ఏకాగ్రం చేయడానికి ఇవ్వబడ్డాయి. ఏకాగ్రం కానంత వరకు మనసు మృతి చెందదు. చంచలమై ఉన్నప్పుడు పరుగులు తీస్తుంది. అప్పుడు అది జీవించి ఉంటుంది. మనసు స్థిరమైనప్పుడు అక్కడ మనకు రసం లభిస్తుంది. ఈ జపాలు, తపాలు మనసును స్థిరం చేయడం కోసమే ఉన్నాయి. మనసు స్థిరం కానంతవరకు మనం ఆ ఆత్మ ఆవరణలోకి వెళ్ళలేము. ఈ ఆత్మ ఆవరణలో కేవలం ఒక స్థితి ఉంది. కబీర్ సాహబ్ అంటారు.

**"దూర్ గవన్ తేరో హంసా, హో, ఘర్ అగమ అపార్ ।**
**నహి వంహ కాయా, నహిం వహాం మాయా, మహిమా త్రిగుణ పసార్ ॥**

అక్కడ శరీరం లేదు మనసు లేదు. మాయ అనగా మనసే. అక్కడ మూడు గుణాలున్నాయి. సత్ రజ తమములు.

**"చార్ వరణ వహా నహిం, నహి కుల్ ధరమ్ విచార్"**

అక్కడ బ్రాహ్మణులని లేదు. క్షత్రియులని లేదు. శుద్రులని లేదు. వైశ్యులు లేరు. అంటేమిటి? మనం బ్రాహ్మణులమైతే ఆ స్థితిలోకి వెళ్ళాక మన కులం జ్ఞాపకమే ఉండదు. అలాగే ఇతర కులాల వారి స్థితి కూడా! మనను మనమే మరిచిపోతాం. అక్కడ మన శరీరమే లేనప్పుడు బ్రాహ్మణుడనీ, శూద్రుడనీ ఎక్కడుంటుంది?

**"మన చంచలతా విద్యా నాహి, వహాఁ నహీఁ వేద విచార్"**

అక్కడ విద్య లేదు. వేద విచారాలు లేవు. ఉప నిషత్తులు లేవు.

**"హై విద్యా తూ బడీ అవిద్యా సంతన్ కీ దే కదర్ తూ"**

ఈ విద్వాంసులున్నారు. ఆ స్థితిలోకి వెళ్ళాక వారికి వారెక్కడికి చేరారో దాని గురించి తెలియనే తెలియదు. అదొక స్థితనీ, అక్కడ శ్రుతి, వేదాలు, పురాణాలు, మరేమీ లేవనీ కబీర్ చెబుతున్నారు.

**"జప్ తప్ సంగమ్ తీరథ్ నాహి నహీఁ నియమ ఆచార్"**

అక్కడ ఈ జపం తపం సమాప్తమవుతుంది. ఈ జపం తపం చేసేవారు కూడా వెళ్ళారు. దేహంలో మన మస్తిష్కం పై భాగాన 'కారణ' శరీరంలో శబ్దం ఉంది.

**"పాంచే తత్వ నహీఁ ఉత్పత్ ఆయీ, సో పర్ నహి కే పార్"**

పృథ్వి, జలం, వాయువు, అగ్ని, ఆకాశం అక్కడున్నాయా?

అక్కడ పృథ్వి లేదు. జలం లేదు. అగ్ని లేదు. వాయువు లేదు. ఆకాశం లేదు.

**"తీన్ దేవతా కెహి విధి ఖోజీనాహి ...ఉతార్."**

అక్కడ బ్రహ్మలేదు. విష్ణువులేదు. మహేశ్వరుడు లేదు. రాముడు లేదు. కృష్ణుడు లేదు. కనుక సంత్ మతంలో ఏమన్నారు?

**"నహీఁ ఖాలిక్ మఖ్లూక్ న ఖిల్కత్, కర్తా కారణ కాజ్ న దిక్కత్।**
**రామ రహీమ్ కరీమ్ న కేశవ్, కుఛ్ నహీఁ కుఛ్ నహీఁ కుఛ్ నహీఁ థాసో॥**

అక్కడేమీ లేదు. నేను ముందే చెప్పాను. ఆ శబ్దంలోకి వెళ్తే ఈ మనసు ఉండదు. నీవు మనసు నుండి విడుదల, ముక్తి పొందాలనుకుంటే ఒకటే ఉపాయం. నీవు శబ్దంలోకి వెళ్ళిపోవాలి. ఒక శబ్దం. శబ్దం ఆవరణ. శబ్దం నుండి తత్వం ఉత్పన్నమవుతుంది. శబ్దం నుండి గుణాలు ఉత్పన్నమవుతాయి. శబ్దంతో ఇంద్రియాలు ఉత్పన్నమవుతాయి. శబ్దంతో మన ఈ సమస్త శరీరం ఉత్పన్నమవుతుంది. నీవొక వేళ శబ్దాన్ని పట్టుకుంటే మంచిది. నీవో చెట్టును పట్టుకోవాలంటే దాని కాండాన్ని పట్టు కోవాలి గానీ ఆకుల్నీ పువ్వుల్నీ కాదు.

చెట్టు మూలంలో నీళ్ళు పోస్తే చెట్టు మొత్తానికి ఆహారం అందుతుంది. ప్రతి ఆకు పై నీళ్ళు పోస్తే లాభం ఉంటుందా? అందుకే స్వామీజీ మహారాజ్ అన్నారు.

"శబ్ద్ నే రచీ త్రిలోకీ సారీ । శబ్ద సే మాయా పహలీ భారీ"॥

శబ్దం మూడు గుణాలుత్పన్నం చేసింది. శబ్దం సత్ రజ తమములను, పృథ్వి, జలం, అగ్ని, వాయువు, ఆకాశములనే ఐదు తత్వాలను, ప్రకృతిని, ఇంద్రియాలను, సమస్త జగత్తును ఉత్పన్నం చేసింది. ఈ మాయను నీవు వదిలి పోవాలనుకుంటే, మాయ నుండి విముక్తి పొందాలనుకుంటే శాంతిలేదంటారు లోకులు. శాంతి ఇక్కడెక్కడుంటుంది. శాంతి శబ్దంలో ఉంటుంది. ఆ స్థితిలోకి వెళ్ళు. ఆ స్థితిలో కామ, క్రోధ, మద, మోహ, లోభములేమిటి? ఇవి తత్వ గుణములు. వాయువుతో కామం ఉత్పన్నమైంది. అగ్నితో క్రోధం ఉత్పన్నమైంది. జలంతో మోహం ఉత్పన్నమైంది. పృథ్వితో లోభం ఉత్పన్నమైంది. కామ క్రోధ లోభ మోహములు ఎక్కడున్నాయి? కింది స్థితిలో ఉన్నాయి. జాగ్రత స్థితిలో ఉన్నాయి. జాగ్రదవస్థలో కామక్రోధ మద లోభములు బలిష్టమై ఉన్నాయి. బలవంతమైనవై ఉన్నాయి. కామ క్రోధ లోభమోహము ప్రాబల్యం ఎంతగా ఉందో అదంతా జాగ్రదవస్థలోనే ఉంది. స్వప్నంలో దాని ప్రతిబింబముంది. కాముకులు, లోభులుంటారు. కాముకుడైన వ్యక్తి స్వప్నంలో కూడా కామ సంబంధ స్వప్నాలే చూస్తాడు. కానీ ఏ మనిషి జాగ్రద వస్థలో ఉంటూ శబ్దసాధన చేస్తే ఇలాంటివి రావు. మనం ఏం చేస్తాము?

స్మరణ, ధ్యానం చేస్తూ పైకి వెళ్ళిపోవడానికి ప్రయత్నం చేస్తాము. స్మరణ-ధ్యానం చేసి యుక్తితో పని సాధించుకోవాలి. మహా పురుషుల నుండి యుక్తిని నేర్చుకోవాలి. శ్రీ కృష్ణుడు అర్జునునితో "అర్జునా! రెండు కనుబొమల మధ్య భ్రుకుటి నుండి భగవదన్వేషణ మార్గం అన్వేషించాలి. తెలుసుకోవాలి" అని చెప్పాడు. దీని తరువాత భగవద్గీతలో చెప్పలేదు. ఈ మార్గాన్ని సంత్ మతంలో చెప్పారు. ఎందుకంటే ప్రపంచంలో ఇప్పుడు మనిషి ఎంత దూరం వెళ్ళిపోయాడంటే దాని నుండి వెనక్కి వచ్చే సూచనలు లేవు. భ్రష్టాచారం వ్యాపించింది. ఇప్పుడీ రహస్యాన్ని దాచడం వల్ల ఏ లాభమూ లేదు. ఎవరైనా చెడు మనిషి ఈ మార్గంలో ఉంటే, అతని మనసు ఏకాగ్రమైతే ఇవన్నీ వదిలిపోతాయి. మనసు ఏకాగ్రమవుతే, మనసు మరణిస్తే ఏది ప్రాణం

పోసుకుంటుంది? సురత్. సురత్ అని ఆత్మ నంటారు. ఎప్పటి వరకు ఆత్మలో మనసు ఉంటే నీ ఆత్మ నిద్రిస్తుంటుంది. దాతాదయాల్ చెప్పిన ఉదాహరణ చెబుతాను. ఓ సోమరి ఉండేవాడు. సంపాదించకున్నా మంచి భోజనం చేయాలని అతని ధ్యేయం. పని పాటలు చేయకూడదు. కానీ మంచి భోజనం తినాలనుకునేవాడు. ఊళ్ళో ఎక్కడెక్కడ శుభకార్యాలు జరిగేదీ, ఎవరింట్లో సత్యనారాయణ కథలు జరిగేదీ తెలుసుకునేవాడు. భోజన సమయంలో వెళ్ళేవాడు. రానురాను అందరికీ అతని భోజన ప్రియత్వం గురించి తెలిసిపోయింది. భోజనం భక్తుడు వచ్చాడని అతడి గురించి చర్చించి హేళన చేసేవారు. ఇక తను ఈ ఊరిని విడిచి వెళ్ళిపోవాలి అనే ఆలోచన అతనికి వచ్చింది. ఎందుకంటే అందరికీ తన గురించి తెలిసిపోయింది. పరిహాసం చేస్తున్నారు. ఎగతాళిని సహించటం ఎన్నాళ్ళు? కనుక వెళ్ళిపోవాలని నిర్ణయించుకున్నాడు. ఈ సోమరి పోతు మరో ఊరికి వెళ్ళాడు. ఆ గ్రామంలోకి ఇతడు ప్రవేశించి కొద్ది దూరం నడిచాక ఒక బంగళాకు సున్నం వేయటం కనిపించింది. రంగులు పులుముతున్నారు. "ఈ హడావిడికి కారణమేమిటి? ఇంట్లో ఏం జరుగుతోంది?" దగ్గరికి వెళ్ళి అడిగాడు. "ఈ ఇంటి అల్లుడు చాలా సంవత్సరాలుగా ఇక్కడికి రాలేదు. పిలవగా పిలవగా ఇప్పుడు రావడానికి అంగీకరించాడు. ఆయన్ని ఆహ్వానించేటందుకు ఆయన వస్తున్నాడన్న సంతోషంతో ఈ ఏర్పాట్లు జరుగుతున్నాయి" అని పని వాళ్ళు చెప్పారు. "మూడు నాలుగు రోజులు గడిపితే సరి" అనుకున్నాడు. ఈలోగా అల్లుడు ఎలా ఉంటాడు? ఏ రోజు వస్తాడు? వంటి వివరాలు తెలుసుకుని నేరుగా అల్లుడు వచ్చే దారిలో వెళ్ళి నిల్చున్నాడు. అంతలో అల్లుడు రానే వచ్చాడు. ఆయనకు ఎదురెళ్ళి పలకరించాడు. "ఎక్కడికి వెళ్తున్నారు" అని అడిగాడు అల్లుడు. "మీరెళ్తున్న చోటికే నేనూ వస్తున్నాను. మనిద్దరం ఒకే ఇంటికి" అన్నాడు సోమరి. "అయితే పద" అన్నాడు అల్లుడు. ఇద్దరూ కలిసి అత్తవారి బంగళాకు వచ్చారు. అల్లుడి వెంట వచ్చిన వ్యక్తి ఆయన స్నేహితుడో, బంధువో కాబోలని ఆ ఇంటి వారనుకున్నారు. అల్లుడికి జరిపిన గౌరవ మర్యాదలన్నీ ఇతనికి కూడా జరపసాగారు. ఎన్నో సంవత్సరాలనుండి పిలవగా పిలవగా వచ్చాడు. నీతో వచ్చిన వ్యక్తి ఎవరని అడిగితే అల్లుడు ఏమైనా అనుకుంటాడేమోనని సంకోచించారు. అల్లుడికి ఎలాంటి గది ఇస్తే ఇతనికి కూడా అలాంటిదే

ఏర్పాటు చేశారు. అల్లుడికి ఏర్పాటు చేసినటు వంటి ఖరీదైన మంచమే ఇతనికీ ఏర్పాటు చేశారు. అల్లుడితో సమానంగా ఇతడికీ వెండి కంచంలో వడ్డన, మృష్టాన్న భోజనం. ఈ విధంగా పదిహేను రోజులు గడిచాయి. మామగారాలో చించారు. అల్లుడికి బట్టలు, బంగారం పెట్టాలనుకున్నాడు. మరి అల్లుని వెంట వచ్చిన వ్యక్తి మాటేమిటి? అనుకున్నాడు. ఎందుకంటే అతడు అల్లుడికి ఏమవుతాడో తెలియదు. దగ్గరి బంధువైతే ఖరీదైనవి పెట్టాలి. దూరం వాడైతే కొంచెం తక్కువలో పెట్టినా ఫరవాలేదు. కానీ తెలుసుకోవటం ఎలా? 24 గంటలూ అల్లుడిని అతడు అంటిపెట్టుకునే ఉంటున్నాడాయె. ఎలా అని ఆలోచించి అవకాశం కోసం ఎదురు చూడసాగాడు. ఓ రోజు సోమరి దగర్లోనే ఉన్న లెట్రిన్‌లోకి వెళ్లాడు. అల్లుడు ఒంటరిగా ఉండటం చూసి ఇదే అదననుకుని మామగారు అల్లుడిని అడిగాడు. "అల్లుడు గారూ! మీతో వచ్చిన వ్యక్తి మీకేమవుతాడు? మీ తమ్ముడా?" అన్నాడు. "అదేమిటి? అతడు మీ మనిషికాదా?" ఆశ్చర్యంగా అన్నాడు అల్లుడు. "మీ మనిషే ననుకున్నాం" అన్నాడు మామ. "నేనూ అంతే! మీ మనిషనుకున్నాను" అన్నాడు అల్లుడు.

జరిగిన మోసం ఇద్దరికీ అర్థమై వీడెవడో పరాయి మనిషి అని నిర్ధారించుకున్నారు. వీరి సంభాషణలను మరుగు దొడ్డికి వెళ్ళిన సోమరి విన్నాడు. బయటికి రాగానే బట్టలు మార్చుకుని బయటికి బయలుదేరాడు. "ఎక్కడికి వెళ్తున్నావ్" అని అడిగారు మామా అల్లుళ్ళు. "ఇక ఉండటంలో మజా లేదు. అర్థం లేదు. నేను వెళ్తున్నా" అని జవాబిచ్చి వెళ్ళిపోయాడు సోమరి. ఆత్మ వెంట శరీరం, మనసు ఇలాగే ఉంటాయి. ఈ శరీరం, మనస్సు వదిలిపోయేవే నని ఆత్మకు తెలిసిపోయి, జ్ఞానం కలిగినప్పుడు ఈ శరీరంపై మనసు మోహం నశిస్తుంది.

**సాధో! సబ్ మన్ కీ ప్రభుతాయీ।**
ఈ జిత్తుల మారితనం అంతా మనసుదే.

**మన్ ఆయే గర్భ్‌వాస్‌మే జననీ గోద్ ఖిలాయీ।**
మనసు ఏమిటి!

**బాప్ కీ వీరజ్ మాకే రజ్ మే మైనే కియా ప్రవేశా।**
**నిజ స్త్రీ కే గర్భ్ మే ఆకర్ ధారా పుత్ర కే వేశా॥**

ఆలోచనా విచారం ఊహభావనలు ఉన్నాయి. మనసుంది. మనను తల్లి గర్భంలోకి తీసుకువెళ్ళేది విచారం! విచారమే మనసు. ఒక వ్యక్తికి మృత్యుఘడియలు సమీపించాయి. ఎదురుగా నిల్చుని అతని భార్య ఏడవ సాగింది. మరణ సమయంలో తన భార్య ఏడవటం చూసి తను పోయాక భార్య గతి ఏమవుతుందనే ఊహ అతనికి వచ్చింది. ఫలితంగా అతడు ఆమె గర్భంలో పుత్రుడై జన్మించాడు.

**జైసీ ఆసా వైసీ బాసా - జైసీ గతి తైసీ మతి॥**

ఎక్కడి భార్య? ఎక్కడి తల్లి! మనసు లీలలు చూడండి. ఒక్క క్షణం మరణ సమయంలో కలిగిన ఊహ భార్య కడుపులోనే జన్మించేలా చేసింది. ఇది మనసు. మనసును పరిశీలించండి. శుద్ధి చేయండి. జపం చేయండి, తపం చేయండి, యజ్ఞం చేయండి. హవనం చేయండి. ఏమైనా చేయండి. కానీ మనసును అర్థం చేసుకొనండి. మనసును ఎలా అర్థంచేసుకోవాలి? ఏమర్థం చేసుకోవాలి? ఈ మనసును ఉత్పన్నం చేసేది శబ్దం. కనుక మనసును చంపేది కూడా శబ్దమే. మనం శబ్దంలోకి వెళ్ళిపోతే మనసు నుండి విముక్తి దొరుకు తుంది. ఇక మన దగ్గరికి రాదు.

**మన్ హీ ఆయా గర్భ వాస్ మే మన్ హీ గోద్ ఖిలాయీ॥**

మీ మనసులో ఒక్కోసారి ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచన వస్తుంటుంది. కనుక భవసాగరంలో చిక్కు పడేసేది మనసే.

**"సాధో! సబ్ మన్ కీ ప్రభుతాయీ"**

ఈ మనసును పరిశీలించండి. ఒకవేళ ఈ మనసు ఆక్రమణ నుండి రక్షింపబడాలనుకుంటే శబ్ద సాధన చేయండి.

ఒక రాజు అడవిలో నుండి వెళ్తున్నాడు. ఒకచోట బంగారు నాణాలు కన్పించాయి. ఆగాడు. తమతో ఉన్న ఓ కంసాలిని పిలిచి "ఈ నాణాల విలువ కట్టు. వాటిని సంచీలో కెత్తుకుని బయల్దేరు" అన్నాడు. "రాజా! నేను ప్రతి రోజూ ఈ దారి నుండే వెళ్తుంటాను. ఆ ప్రదేశంలో మూత్ర విసర్జన చేస్తుంటాను. నాకా బంగారమూ వద్దు. నాణాలూ వద్దు" అన్నాడు కంసాలివాడు. చక్రవర్తి గారిదీ మనసే! కంసాలిదీ మనసే! చక్రవర్తి గారి కోశాగారంలో బంగారు

నాణాల రాశులు పడి ఉన్నా ప్రలోభం నుంచి అది తప్పించు కోలేక పోయింది. ఏమీ లేని పేదవాడే అయినా కంసాలి మనసులో లోభం లేదు. అదే తేడా! తీసుకోమని మళ్ళీ చక్రవర్తి చెప్పాడు.

"రాజా! న్యాయార్జనే ఉపయోగపడుతుంది. ఇది అన్యాయార్జన. నా కొద్దు. మీరూ అటువైపు వెళ్ళకండి'' అన్నాడు కంసాలి. "మూర్ఖుడా! ఏం వాగుతున్నావు?" అంటూ ఇతర నౌకర్లను పిలిచి నాణాలను సంచులలోకి ఎత్తించి రాజ్యానికి తరలించాడు. ఆ డబ్బుతో చెరువులకు మరమ్మతులు చేయించాడు. నీరు నిలవ వుండి పంట పొలాలకు పనికొస్తుందని భావించాడు. తోటలు, వంతెనలు నిర్మించాడు. కొన్నాళ్ళకు వానలు, వరదలు ఉధృతంగా వచ్చి అన్నీ కొట్టుకుపోయాయి.

"రాజా! అది న్యాయార్జిత విత్తం కాదు. అందుకే నిరుపయోగమైపోయింది" అన్నాడు ప్రధాన మంత్రి.

అందుకే మనసును పరిశీలించండి. సవరించండి. మనసు చెప్పినట్టు వింటే ఇలాంటి సంఘటనలు ఎదురవుతాయి.

**సాధో ! యహ మన్ కీ ప్రభుతాయీ మన్ హీ ఆయే**

శబ్ద సాధనచే నీ మనసులో ఎలాంటి విచారము రాకూడని స్థితి నీ లోపల తెచ్చుకునేందుకు ప్రయత్నించు. ఆ స్థితిలో నిలిచే ప్రయత్నం చేయి. ఏ విచారం రాకూడదు. ఆ స్థితిలో ఒకవేళ మన ప్రాణం పోతే నిర్వాణం లభించినట్లే. ఆ స్థితిలో ప్రాణం వదిలిపోకుంటే మన భజన, పూజ అన్నీ వృథాయే. మనమేం చేస్తాం? శబ్ద స్థితిలోకి వెళ్ళే ప్రయత్నం చేస్తాం. దాని కోసమే నిజాయితీగా ఉంటాం. ఇతరుల ధనం తీసుకోం. దాని కోసమే పరాయి స్త్రీ వైపు చూడము. ఈ మార్గం చాలా కఠినం. కత్తి అంచు పై నడవవలసి ఉంటుంది. దాని కోసమే ఆశా తృష్ణను చంపవలసి వస్తుంది. చూడు. ఈ మనసు నిన్ను వదిలి వెళుతుందా?

**మన్ మరే మాయా మరే, మర్ మర్ జాయె శరీర్।**
**ఆశా తృష్ణా నా మరే, కహ గయే దాస్ కబీర్॥**

ఒక్క శరీరం కాదు. వందలాది శరీరాలు నీవు విడిచినా మనసు నిన్ను

వదులుతుందా? వదలదు. మనసు ఎప్పుడు వదిలి పెడుతుంది? నీవు శబ్దంలోకి వచ్చినప్పుడు.

**సాధో! సబ్ మన్ కీ భ్రుభుతాయీ**

రక్షించేది ఈ మనసే. కామం, క్రోధం, మోహం, లోభం ఈ మనసే. ఎప్పుడైతే మనం సాధన చేస్తూ స్మరణ, ధ్యానం చేస్తామో అప్పుడు తత్వాలు బలహీనం అవుతాయి. కింద స్థూల శరీరంలో తత్వాలు బలవంతమై ఉంటాయి. సూక్ష్మ శరీరంలో వాటి బలం సగం తగ్గిపోతుంది. మనసు ఉంది. సూక్ష్మ శరీరంలో ఆ సగం బలం తగ్గిపోతుంది. ఎపుడైతే సురత్ కారణ స్థితిలోకి వస్తుందో కామం, క్రోధం, లోభం, మోహం, మదం సమ స్థితిలోకి వచ్చేస్తాయి. ఇక దానిలో వికారం కలుగదు. స్మరణ, ధ్యానం, భజనలు, ఆచరణల ద్వారా నీవు శబ్ద సాధన చేస్తే నీలో శక్తి వస్తుంది. ప్రపంచం పథ భ్రష్టమై ఉంది. నేడు ప్రపంచంలో ప్రజలు అంగీకరించరు. లోకుల అలవాట్లు చెడిపోయాయి. ఒకవేళ మనం వారితో నిజాయితీగా ఉండమని చెబితే పట్టించుకోరు. నరకంలో అగ్నితో బాధలనుభవిస్తావు అని చెబితే అప్పుడు చూసుకోవచ్చు. ఇప్పుడు ఈ భౌతిక సుఖాలనుభవిస్తాం అంటారు. స్వర్గం కోసమో, పరమార్థం కోసమో నడవడిని బాగు చేసుకునే స్థితిలో లేదు లోకం. చెబితే అంగీకరించరు. కనుక వారికి శబ్ద సాధన నివ్వాలి. నేను సెక్రెటేరియట్‌లో పనిచేసే రోజుల్లో ఆఫీసులో తరచుగా ధ్యానంలోకి వెళ్ళిపోయేవాడిని. నేను అలా అంతరంలోకి వెళ్ళటం చూసి ఒకవ్యక్తి తనకు కూడా ఈ సాధన నేర్పించమన్నాడు. "ఈ సాధన చేయాలంటే నీవు ముందుగా నీ ఆహారపుటలవాట్లను మార్చుకోవాలి" అని చెప్పాను. "కోడి, మాంసం, గుడ్లు మొదలైన మాంసాహారం తింటే నీ మనసు పైకి వెళ్ళజాలదు. సూక్ష్మ పదార్థాలు ఆహారంగా తీసుకుంటే మనసు తేలికై పైకి మళ్ళుతుంది" అన్నాను. "పండ్లు, ఫలాలు స్థూలాహారం కాదా?" అన్నాడతడు. "పండ్లు ఫలాలు స్థూలాహారమే! కానీ మాంసాహారంతో పోల్చితే తేలికైనవి. తేలికైన ఆహార వస్తువులు తింటే సురత్ పైకి పోతుంది. బరువైన వస్తువులు తీసుకుంటే సురత్ కిందికి దిగజారుతుంది. శరీరంలోని కింది తత్వాలు చాలా బలమైనవి. కామ,క్రోధ, లోభ, మోహ, మదములు శరీరంలో ఎంతో దృఢంగా, బలయుతమై ఉన్నాయి. శరీరంలో ఉన్నంత దృఢంగా, బలంగా మనసులో లేవు. మనసులో ఎంత దృఢంగా, బలీయంగా ఉన్నాయో ఆత్మలో

ఉండవు. నశించిపోతాయి. ఈ మార్గంలో నడవాలంటే సూక్ష్మం కావాలి. సూక్ష్మ భావాలు ఉండాలి.

**పారఖీ ఇన్ భక్తి సే న హోయ్।**
**భక్తి కరేఁ కోయీ సూరమా జాత్ వరణ్ కుల్ ఖోయ్॥**

ఎవరైతే బుద్ధి బలంతో తర్క వితర్కాలు చేస్తారో వారు భక్తికి అర్హులు కారు. వారి భక్తి సఫలం కాదు. వారిలో భక్తి కలగదు. సత్సంగ వచనాలు విని వాద వివాదాలు చేసేవారు ఆ సారాన్ని గ్రహించ జాలరు. భక్తి ఏమిటి? విశ్వాసం, శ్రద్ధ, భావం. భక్తి మార్గంలో విచారణలు, తనిఖీలు లేవు. భక్తిలో తనను తాను కోల్పోవలసి ఉంటుంది. దీపం పురుగు దీపాన్ని చూడగానే దాని చుట్టూ తిరుగుతూ మోహిస్తుంది. ఆ దీపం తనకు కావాలనే కోరికతో తనను తాను దానికి అర్పించుకుని దగ్ధమైపోతుంది. ప్రాణాలను ఫణం పెడుతుంది. జీవితం కోల్పోతుంది. అలా మనం త్యాగం చేసినప్పుడే మనకు భక్తి లభిస్తుంది.

అందరికీ రాధాస్వామి

# గురు జ్ఞానం

## దయాల్ ఆనందరావు మహారాజ్ సత్సంగం

**"గురు భక్తి బిన్ కాజ్ న సరయీ నర దేహీ సబ్ బాత్ కమాయీ".**

రాధాస్వామి.

గురు భక్తి వినా ఏమీ లభించదు. కనుక భక్తి శ్రేష్ఠమైనది. గంగా భక్తి. యమున కర్మధార. సరస్వతి జ్ఞానం. మనం తనువు, మనసు, కర్మలు అర్పించకుంటే భక్తి కలుగదు.

**"జ్ఞానీ ధ్యానీ పారఖీ..."**

ఎవరైతే జ్ఞానం, ధ్యానముల విషయాలు మాట్లాడతారో, బుద్ధి బలంతో తర్క వితర్కాలు చేస్తారో వారికి ఏమైనా లభిస్తుందా? ఏమీ లభించదు. శివ పార్వతులు ఆకాశ మార్గంలో నంది వాహనంపై వెళ్తున్నారు. ఒక పర్వతంపై శివ మందిరం ఉంది. ఆ గుడిలోకి లక్షలాది భక్తులు "హరహరమహాదేవా"

అంటూ నినాదాలు చేస్తూ వెళ్ళటం కనిపించింది. పిల్లలు, పెద్దలు, వృద్ధులు, స్త్రీలు అందరూ వెళ్తున్నారు. ఇది చూసిన పార్వతి చాలా సంతోషించింది. "భగవన్! నీ భక్తులు ఇళ్ళు వాకిళ్ళు వదిలి ఆడవిలోకి వచ్చారు. తిండీ తిప్పలు మానేశారు. ఎలా వెళ్ళున్నారో చూడు. మీరంటే ఎంతటి భక్తి" అంది ముగ్ధురాలవుతూ. శివుడు నవ్వాడు. "దేవీ! వీరంతా నాపైన భక్తితో గుడికి వెళ్ళటం లేదు. తమ తమ కోరికలు నెరవేరాలనే స్వార్థంతో వెళ్తున్నారు. ఇదంతా ప్రదర్శనే తప్ప అసలైన భక్తి కాదు. వీరందరిలో ఏ ఒక్కడో అసలైన భక్తుడు ఉంటాడు." అన్నాడు. "అదేమిటి స్వామీ! అదెలా అవుతుంది" అంది పార్వతి. "మీ దర్శనం కోసమే కాదా ఇన్ని కష్టాలు పడి ఇల్లు వదలి ఆకలి దప్పులతో, ప్రయాస పడివచ్చారు" అంది. "పార్వతీ! పరీక్షించి చూద్దామా?" అన్నాడు శివుడు. "సరే! స్వామీ! అంత భక్తగణం వెళ్తోంది. మీ అపోహ ఎలా నిజం అవుతుంది? చూద్దాం. కానివ్వండి" అంది.

"అటుచూడు. అక్కడ బావి ఉంది. నీవు వృద్ధురాలి వేషంలో కూర్చొని ఏడవటం మొదలు పెట్టు. ఎవరైనా "ఏమిటమ్మా! ఎందుకు ఏడుస్తున్నావు?" అని నిన్నడిగితే "ఈ బావిలో నా భర్త పడి మునిగి పోయాడు-అని చెప్పు. అయితే నేను దిగి తీస్తాను అన్నాడనుకో. అప్పుడు నీవొక నియమం పెట్టు. పుట్టినప్పటి నుండి ఇప్పటి వరకు ఏ పాపం చేయని వారే నా భర్తను బయటకు తీయాలి అని చెప్పు" అన్నాడు శివుడు. సరే నంది జగన్మాత. బావి దగ్గర వృద్ధురాలి రూపంలో కూర్చుంది. అటుగా వెళ్తున్న వారంతా ఒక్కొక్కరూ అడుగుతున్నారు. "అవ్వా! ఎందుకేడుస్తున్నావు?" అని. ఆమె తన భర్త బావిలో పడి మునిగి పోయాడని చెబుతున్నది. "నేను దిగి తీయనా?" అన్నారొకరు. "అంతకంటేనా నాయనా! కానీ ఒక చిన్న షరతు. ఏ పాపమూ చేయని వారే తీయాలి" అంది. "అలాఎలా వీలవుతుంది. ఏదో తప్పు, పాపం చేయకుండా ఉంటామా" అని ఒక్కొక్కరూ తప్పుకోసాగారు. ఉదయం నుంచి సాయంకాలం వరకు ఎందరో వచ్చారు. ఆమె శోక కారణం అడిగి వెనక్కి వెళ్ళిపోతున్నారు. కానీ ఎవరూ ముందడుగు వేయలేదు. 3 గంటల ప్రాంతంలో ఓ అవధూత వచ్చాడు. "అమ్మా! ఎందుకు శోకిస్తున్నావు" అని అడిగాడు. అందరికీ చెప్పినట్లే చెప్పింది ఆదిశక్తి. "ఇంతేనా" అంటూ గబగబా వెళ్ళి గంగానదిలో మునిగాడు. స్నానం చేస్తూనే వచ్చి "నా పాపాలు నశించాయి. గంగానదిలో స్నానం చేస్తే

పాపాలన్నీ తొలగిపోతాయి గదమ్మా!" అంటూ బావిలోకి దూకాడు. శంకరుడు బయట ప్రత్యక్షమయ్యాడు.

"చూశావా దేవీ! ఇతనికి ఒక్కడికే నమ్మకం ఉంది. గంగానదిలో స్నానం చేస్తే పాపాలు నశించి తీరాయనే పరిపూర్ణ విశ్వాసంతో బావిలోకి దూకాడు". అని ఆమెకు వివరించాడు. భక్తి ముక్తి దాయిని. విశ్వాసంతో, శ్రద్ధతో, భావంతో భక్తి చేసే భక్తులకే భగవంతుడు ప్రత్యక్షమవుతాడు. జ్ఞానం జ్ఞానం అని జ్ఞానం ఊహలలో ఉండేవారు భక్తి చేయ జాలరు. భక్తిలో ఉండజాలరు. కబీర్ సాహబ్ సమయంలో జీవతత్వ అనే ఓ భక్తుడుండేవాడు. కబీర్ సాహబ్ ను దర్శించుకోక ముందు ఆయనకు సద్గురువును అన్వేషిం చమని ఎవరో చెప్పారు. "కనిపించిన సాధువులందరి కాళ్ళు కడుగుతావు. అసలైన సంత్ సద్గురువును గ్రహించటం నీకు తెలీదు" అంటూ ఏ సాధుసంతు కాళ్ళు కడగగానే ఆ ప్రదేశంలో మొక్క అంకురించి, పెరిగి, దానికి ఆకులు తొడిగి, పువ్వులు పూస్తేనే అతడు నిజమైన సంతుగా గుర్తించు" మని ఎవరో సలహా ఇచ్చారు. అతడు దారిన వచ్చి పోయే సాధువులందరి కాళ్ళూ కడగసాగాడు. చివరిగా కబీర్ సాహబ్ పాదాలను కడిగినప్పుడు మొక్క పెరిగింది. ఆకులు తొడిగింది. పూలు పూశాయి. కాయలు కాశాయి. పళ్ళు పండాయి. ఆ స్థలంలో పర్ణశాల వేసుకుని ప్రతిరోజూ ఉదయం నుండి సాయంకాలం వరకు పాద ప్రక్షాళనములు చేసిన ఫలితం దక్కింది. అటువైపు కబీర్ సాహబ్ రావటంతో తన సంకల్పం నెరవేరింది. అతడు కబీర్ సాహబ్ చరణాలకు శిరసు వంచి నమస్కరించాడు. "మహారాజ్! ఈ పర్ణశాల మార్గంలో ఏ సాధువు వెళ్ళినా ఆయన చరణాలు కడుగు, విశిష్ట సాధుసంత్ వస్తాడు. ఆ సమయంలో మొక్క చెట్టవుతుంది పుష్పిస్తుంది. ఫలిస్తుంది అని నాకు చెప్పారు. నేను ధన్యుడను" అన్నాడు. "నీవు నన్ను పరీక్షించావు, నేను కూడా నిన్ను పరీక్షిస్తాను" అన్నాడు కబీర్ సాహబ్. జీవతత్వ ఒక ముసల్మాను గురువును ఆశ్రయించి సేవిస్తున్నాడని అతని గ్రామస్థులకు తెలిసింది. జీవతత్వ కూతుళ్ళు ఇద్దర్నీ ఇక ఏ బ్రాహ్మణులు పెళ్ళి చేసుకుంటారనే వదంతి వ్యాపించింది. జీవతత్వ ఎంతో గాభరా పడ్డాడు. కబీర్ సాహబ్ అన్నాడు- "నీవు నా పరీక్ష తీసుకున్నావు కదూ! ఇప్పుడు నీకు పరీక్ష ఎదురైంది. కనుక ఏ సాధువునూ పరీక్షించవద్దు. నీవు పరీక్షిస్తే నీకు పరీక్ష ఎదురవుతుంది. సాధువులను పరీక్షించరాదు." అన్నాడు...చివరికి

కబీర్ సాహబ్‌కు దయకలిగింది. "కాశీలో నా శిష్యుదున్నాడు. ఆయన బ్రాహ్మణుడే! అతడికి కొడుకున్నాడు. నేను పంపానని చెప్పి వెళ్ళి నీ కూతురి పెళ్ళి అతని కొడుకుతో నిశ్చయించుకో" అని ఊరడించాడు. కనుక సాధువులను పరీక్షించరాదు.

**జ్ఞాన్ దీజే జ్ఞాన్ దాతా, జ్ఞాన్ కే భండార్ సే।**
**సహజ్ ఛుట్‌కారా మిలే, సబ్ కో కఠిన్ సంసార్ సే॥**

**కహనె కో తో బంధ ముక్తి, కల్పనా మన్ కీ సహీ।**
**బిన్ దయా సతగురు కే, వహ మిట్‌తే నహీ హై జీతే జీ॥**

ప్రపంచంలో అనేక సమస్యలొస్తుంటాయి. ఆ సమయంలో జ్ఞాన గురువే మనలను రక్షిస్తాడు. జ్ఞాన గురువుకు దేహం ఉండదు. ప్రపంచం పొరబడుతోంది. ఒకరు మనకు జ్ఞానమిస్తారు. వివేకమిస్తారు. ఈ వివేకాన్ని మనం ఆకళింపు చేసుకుని, అర్థం చేసుకుని, సారాన్ని గ్రహించి హృదయంలో దానిని ప్రతిష్ఠించుకోవాలి. లాభనష్టాలకు నిలకడ లేదు. ఒక షావుకారు అప్పుల పాలయ్యాడు. ఆత్మహత్య చేసుకుని జీవితాన్ని అంతం చేసుకోవాలనుకున్నాడు. ఉరితాడు సిద్ధం చేసుకొని ఉరేసుకోబోయే క్షణంలో అంతర్వాణి హృదయం నుండి వెలువడింది. ధైర్యం కోల్పోవద్దని హెచ్చరించింది. నిజాయితీని వదల కూడదు. అప్పుల వాళ్ళను వేడుకుని, "నా దగ్గర డబ్బున్నప్పుడు తప్పకుండా మీ బాకీలు చెల్లిస్తానని చెప్పొచ్చు" అనుకున్నాడు. ఉరేసుకోబోయిన క్షణాన అతనికి ఈ జ్ఞానం కలిగింది. ఇదే గురువు. దీనినే జ్ఞాన గురువు అంటారు. దీనికి ఆలస్యం జరగదు.

**సిమిట్ సిమిట్ జల్ భరే తలావా। తబ సతగురు సిమిటావే॥**

దేహ గురువు మన వెంట ఉండడు. జ్ఞాన గురువే మన దగ్గర ఉంటాడు. ఎక్కడెక్కడి నుండి మనకు జ్ఞానం లభిస్తుందో అది జ్ఞాన గురువు ఇచ్చిందే. జ్ఞానం ఎక్కడి నుంచి లభించినా స్వీకరించాలి. ఒక్కోసారి భార్య జ్ఞానమిస్తుంది. ఇంటి పనిమనిషి కూడా సరైన సలహానిస్తుంది. మంచి సలహా ఎవరిచ్చినా స్వీకరించాలి. జ్ఞానమివ్వడానికి గొప్ప గురువో, మహాత్ముడో అయి ఉండాలనేమీ లేదు.

"సిమిట్ సిమిట్ జల్ భరే తలావా! తబ సతగురు సిమిటావే"

ఎక్కడి నుండి నీళ్ళు వచ్చినా చెరువు స్వీకరిస్తుంది. **చెరువు నిండుతుంది.** ఇదేవిధంగా మనిషి ఇక్కడ సత్సంగం విన్నాడు. మరోచోట **మరో సత్సంగం** విన్నాడు. ఇంకో చోట వేరే మహాత్ముని ప్రవచనాలు విన్నాడు. **ఇంట్లో తల్లి** వివేకాన్నిచ్చింది. తండ్రి కొంత జ్ఞానం ఇచ్చాడు. గురువే జ్ఞానమిస్తాడని ప్రపంచం భావిస్తుంది. కానీ అలా కాదు. జ్ఞానం గురువే ఇవ్వాలని నియమం లేదు. ఎవరి ద్వారా నైనా జ్ఞానం లభించవచ్చు. ఆ జ్ఞానమే గురువై నిన్ను సదా రక్షించవచ్చు. జ్ఞాన గురువుకు నియమం లేదు. దేహ గురువు వరకే నియమం. భక్తి, శ్రద్ధ, విశ్వాసములతో జ్ఞాన గురువు యొక్క ఆకారం ఏర్పడుతుంది. మొన్ననే నేను హుజూరాబాద్‌కు వెళ్ళాను. ఇద్దరు స్త్రీలు వచ్చారు. సత్సంగం విన్న తర్వాత తమకు నామదానమిమ్మని నన్ను అడిగారు. ఏ సత్సంగంలో 'లైన్ ఆఫ్ యాక్షన్' లభించదో అది సత్సంగం కాదు. వాళ్ళు నామ దాన మడిగినప్పుడు సరే నని కూర్చో బెట్టి నామదానమిచ్చాను. అక్కడి నుండి కన్నాపురం వెళ్ళి మళ్ళీ హుజూరాబాద్‌కు వచ్చాను. ఆ స్త్రీలు మళ్ళీ సత్సంగానికి వచ్చారు. వారిలో ఒకామె తనకు ఎడమ ముక్కులో నొప్పి ఉండేదని చెప్పింది. "నీకు నామ దానమిచ్చాను కదా! సాధనాభ్యాసాలు చేస్తున్నావా? ఏమైనా లాభం ఉందా?" అని అడిగాను. "నేను మధ్యాహ్నం చేశాను. మీరు నా దగ్గర నిలబడ్డారు. నాకు ముక్కులో నొప్పి ఎక్కువైంది. నా వెనుక నా తమ్ముడు నిలబడి ఉన్నాడు. మీరొచ్చి నా తమ్ముడిని పిలిచారు. మీరతనికి ఏదో ఔషధం ఇచ్చారు. అతడు దానిని నా ముక్కులో వేశాడు. ఆ మందు చుక్కలు పడగానే నా నొప్పి మటుమాయపోయింది. మీరే నా ఆపద తొలగించారు" అంది. "నాకా విషయమే తెలియదు. నేను తగ్గించలేదు. నీ విశ్వాసం, భక్తిభావం నన్ను సాక్షాత్కరింపచేసుకుంది. సాక్షాత్కరించింది భగవంతుడే, నేను కాదు" అని చెప్పాను. భక్తిలో, భావంలో, శ్రద్ధలో, విశ్వాసంలో తృప్తి ఉంది. "నీవొక వేళ శత్రు భావంతో నన్ను ధ్యానించితే శత్రువునై వస్తాను. మిత్రుని రూపంలో ధ్యానిస్తే మిత్రుడినై వస్తాను" అని గీతలో భగవంతుడు చెప్పాడు. కనుక నీకు దర్శన మిచ్చి, ఔషధ మిచ్చి నయం చేసింది భగవంతుడే" అని చెప్పాను. ఇదే పరమదయాల్ జీ మహారాజ్ బోధన. అజ్ఞానులు, భ్రమలలో ఉన్నవారు దేహధారి గురువు వచ్చాడనుకుంటారు. దేహధారి గురువును వాళ్ళు గౌరవిస్తారు. నీ ఎదుట ప్రగటమైనది దేహధారి గురువు కాదు. భక్తి, శ్రద్ధ, విశ్వాసంతో

ఏర్పర్చుకున్న పరమాత్మ–మీ కా సహాయం చేశాడు. అంతే! దేహధారి గురువు సహాయం చేశాడనుకుంటుంది ప్రపంచం. ఈ విషయం స్పష్టంగా చెబితే లోకులు భగవంతుని వైపు మొగ్గుతారు. నీ వైపు రారు. గురు భక్తి అవసరమే. కానీ శిష్యుడి ఎదుట ప్రగటమై సహాయపడింది తను కాదని చెప్పే బాధ్యత దేహధారి గురువు దే! ఇలా చెప్పనందుకే ప్రపంచం మోసంలో పడిపోయింది. కనుకనే అలా ప్రత్యక్షమైంది తను కాదని స్పష్టంగా పదే పదే చెప్పే వాడు పరమదయాల్ మహారాజ్. శ్రద్ధా, భక్తిభావంతో నీవు నడుచుకుంటే నీవు అతి ఆధీనుడవై పిలిస్తే నీకు భగవంతుని దర్శనం తప్పక లభిస్తుంది. ఎలా? ఏదో ఒక రూపంలో! అతి ఆధీనుడవై పిలవాలి. ఒక జ్యోతిష్యుడు ఉండేవాడు. అతడు తన భవిష్యత్తు, గ్రహగతుల వివరాలు తెలుసుకోవాలని జాతక చక్రం వేశాడు. దాని ప్రకారం రాబోయే సంవత్సరంలో తనకు ఖైదు పడబోతుందని తెలిసింది. అతడాలోచించాడు. తను ఇప్పుడు బాగున్నాడు. ఇప్పుడే ఎవరూ భిక్షనివ్వటం లేదు. తను ఖైదులో ఉంటే కుటుంబం ఏం తింటుంది? అనుకున్నాడు. కనుక ఈ సంవత్సరం పొడుగునా భిక్ష అడిగి సామగ్రి నిలవచేయాలి. ఏమీ తినకూడదు. మరుయేడు తను సంపాదించకపోయినా కుటుంబానికి లోటుండదు అని నిర్ణయించుకున్నాడు. ఆ రోజు సంపాదించి తెచ్చాడు. తెచ్చిన బియ్యం, పప్పులు గదిలో పెట్టి తాళం వేశాడు. భార్య నచ్చచెప్పింది. విన్లేదు. పిల్లలు నచ్చ చెప్పబోయారు. ఆకలి దహిస్తోందన్నారు. అయనా విన్లేదు "నువ్వు, నేను ఉపవాసం ఉందాం. మరి పిల్లల సంగతి" నిలదీసింది భార్య. "ఫరవాలేదు. అదే అలవాటవుతుంది." అన్నాడు. నీళ్ళుతాగి ఉన్నారు. సాయం కాలానికి పిల్లల ముఖాలు వాడి పోగా ముఖాలు వేలాడేసుకుని కూర్చున్నారు. బయటికి వెళ్ళనీయడు. ఇంట్లో తిననీయడు. అతని భార్య భగవంతుడిని మనసారా ప్రార్థించింది. "పరమాత్మా! పిల్లలు ఆకలితో చచ్చిపోతున్నారు. దయచూపు" అని వేడుకుంది. అత్యంతదీనురాలై ప్రార్థించింది. తక్షణమే రాత్రి గం॥ 8–9ల మధ్య జ్యోతిష్యుని స్నేహితుడొకతను వచ్చాడు. తలుపు తట్టాడు. ఇతడు "మా ఇంట్లో ఏమీ లేవు. మేమే ఆకలితో ఉన్నాం" అని చెప్పాడు. "తలుపు తీస్తావా లేదా? లేకుంటే విరగ్గొడతాను" అన్నాడు మిత్రుడు. ఇతడు తలుపులు తెరిచాడు. వచ్చిన వ్యక్తి వంటింట్లోకి వెళ్ళి పూరీలు చేశాడు. పాయసం చేశాడు. ఇతర పదార్థాలు వండాడు. తను తిన్నాడు. ఆ కుటుంబ సభ్యులందరికీ

వడ్డించాడు. జ్యోతిష్యుడు ఇదంతా చూసి తన భార్యా పిల్లలు, మిత్రుడు అందరూ తింటున్నారు. తను తింటేనేం అనుకుని తన పట్టుదల వదిలి తను కూడా తినసాగాడు. ఇలాగే మూడు రోజులు గడిచాయి. నాలుగవ రోజు ఆ వచ్చిన వ్యక్తి జ్యోతిష్యునితో, "మూర్ఖుడా! నేను నీకు బోధిస్తాను. కూడ బెట్టడానికి కూడా ఓ పద్ధతి ఉంది. నీలాగా కాదు. ప్రతి శుక్రవారం ఒక పూటే తినండి. ప్రతి శనివారం ఒక పూటే తినండి. ప్రతి ఏకాదశికి ఉపవాసం ఉండండి. ఇలా చేస్తే ఆరు నెలల రేషన్ బియ్యం, పప్పులు, గోధుమలు మిగులుతాయి. ప్రతి సంవత్సరం ఆరునెలల ఆహార పదార్థాలు నిలవ చేస్తే రెండు, మూడు సంవత్సరాల వరకు ఆహార ధాన్యాలు నిలువలో ఉంటాయి" అన్నాడు. "నిజమే" అన్నాడు జ్యోతిష్యుడు. అలా మిత్రుని రూపంలో వచ్చి ఆకలి గొన్న కుటుంబానికి భోజనం పెట్టి, ఉపాయం చెప్పిందెవరు? ఆ తరువాత అతడు వెళ్ళిపోయాడు. అతడు వెళ్ళాక అసలు మిత్రుడు వచ్చాడు. "మూడు రోజులు ఉండి వెళ్ళావు, మళ్ళీ ఎందుకు వచ్చావు? అప్పుడే వచ్చావేం?" అడిగాడు జ్యోతిష్యుడు. "నేను రాలేదే" అన్నాడు మిత్రుడు. మరి వచ్చిందెవరు? భగవంతుడు. శ్రద్ధ, భక్తి, భావం, విశ్వాసముల ఫలం ఇది. భగవంతుని పూజ అంటూ కొందరు జీవితాంతం పై పైన పూజలు చేస్తారు. భగవంతుడు వారికి ఎప్పుడైనా దర్శన మిచ్చాడా? ఇటువైపు పనిచేసే మనసును అటు మళ్ళించాలి. శ్రద్ధ, భక్తి, విశ్వాసాలపై సత్సంగం చెబుతున్నాను. లోకులు డబ్బు ఖర్చు పెడతారు. కష్టపడతారు. నియమాలు పాటిస్తారు. ఏం లాభం?

**"అపనీ ఐ సన్ లాయకర్ నారీ పూజీ ప్రీత్,**
**శుద్ధ్ హోయ్ మనో కామనా, తులసీ ప్రేమ ప్రతీత్"**

మా అమ్మ ఏం చేసేది? నేను చిన్న పిల్లవాడిగా ఉన్నప్పుడు నాకు జ్వరం వస్తే గోడకు పటం చిత్రించి ధూపం వేసేది. కుంకుమ, పసుపు బొట్లు పెట్టేది. కొంచె బెల్లం ముక్క నైవేద్యం పెట్టి కొన్ని నిప్పు కణికలు వేసి వాటి పైన సాంబ్రాణి వేసి ప్రార్థించేది. "అమ్మా! నా పుత్రుని ఆరోగ్యం మెరుగు పడేలా చేయి. బాగు చేయి" అని మొక్కుకునేది.

నీ మనో కామనలు ఫలించాలంటే శుద్ధమైన మనసుతో ప్రార్థించాలి. నీ భావం ఎంత శుద్ధమైనదైతే నీ మనోకామన అంత త్వరగా ఫలిస్తుంది. జ్ఞానం

కలిగినందువలన ఇప్పుడు అంత భక్తి కుదరని సందర్భాలు ఎదురవుతాయి. ఈ బుద్ధి మాయ. ఎంతగా ఈ బుద్ధి చతురమవుతుందో, అతి తెలివి ప్రదర్శిస్తుందో అంతగా భక్తి తరిగి పోతుంది. యజ్ఞం చేయండి. హవనం చేయండి. ఏమైనా చేయండి:

"భక్తి ద్రావిడ్ ఊపజే ప్రగటే రామానంద్"

దక్షిణాది రాష్ట్రాలను ద్రవిడ దేశంగా వ్యవహరిస్తారు. ద్రవిడ దేశంలో భక్తి చాలా ఉంది. ఉత్తరాదిలో జ్ఞానం అధికం. ఇక్కడి ఆలయాలలో ఎంత శ్రద్ధ, విశ్వాసాలతో పూజలు జరుపబడతాయో ఉత్తరాదిలో ఇంతగా ఉండవు. ఉత్తరాది ఆలయాల ముందర భిక్షువులు అధిక సంఖ్యలో కూర్చుని కనిపిస్తారు. దాన ధర్మాలు అధికం. ఇటు విజయవాడ మొదలు కొని మధురమీనాక్షి పరిసరాల వరకు భక్తి పొంగులు వారుతుంది. భక్తి ఏమిటి? అచంచల విశ్వాసం. "విశ్వాసం ఫలదాయకం" ఏ పనైనా చేయి. నీలో దానిపట్ల విశ్వాసం లేకుంటే సమయం, శ్రమ, శక్తి, డబ్బు అన్నీ వృధాయే! గొప్ప గొప్ప పూజలు చేసినా చేస్తున్న వారిలో విశ్వాసం లేకుంటే లాభమేమిటి? సత్యనారాయణ వ్రతం చేస్తారు. కథ వింటారు. అందులో ఒక కథలో వ్రతం జరుపుకుంటామని సంతానం కలగక ముందు మొక్కుకుంటారు. పిల్లవాడు పుట్టాడు. పెరిగాడు. పెళ్ళి చేసుకున్నాడు. వ్యాపారం కూడా ప్రారంభించాడు. అయినా తల్లి దండ్రులు మొక్కు తీర్చుకోలేదు. వ్రతం చేయలేదు. ఇప్పుడు చేద్దాం అప్పుడు చేద్దాం అని కాలం గడిపారు. ఇక కష్టకాలం మొదలైంది. భర్త చెరసాలకు కూడా వెళ్ళాడు. వ్యాపారం చేసి ధనార్జన చేసి వస్తున్నాడు. భగవంతుడు అక్కడికి వచ్చాడు. ఎవరి మనసు ఎలా ఉందో పరీక్షించాలని. భర్తకు వచ్చిన వ్యక్తి ఎవరో తెలియదు. దొంగనా! బందిపోటా? ఏం జవాబు చెబితే ఏమవుతుందోనని తన దగ్గర ఉన్న సంచులలో ఆకులు, గడ్డీ గాదం ఉన్నాయని అబద్ధాలు చెప్పాడు. దేవుడు "తథాస్తు" అన్నాడు. అదే నిజమయ్యే సరికి భర్త లబోదిబోమన్నాడు. ప్రజలు సత్యనారాయణ వ్రతాలు చేస్తారు. అబద్ధాలు చెబుతుంటారు. ఏం లాభం? సత్యనారాయణ వ్రతం చేయడమంటే కేవలం పూజ చేయడం కాదు. సత్య సంధతతో ఉండడం, అనుక్షణం సత్యసంధులై వ్యవహరించడం, సత్యమైన భావం పెంచుకోవటమే సత్యనారాయణ పూజ. నువ్వు పూజ చేయి చేయకపో. సత్య సంధుడవై ఉండు. ఇదీ సత్యనారాయణ పూజకు ఫలితం. ప్రతి పూర్ణిమకు

పూజ చేస్తారు. "ఎందుకు పూజ చేస్తున్నారు?" అని అడిగితే "మా పెద్దలు చేశారు. మా తాతలు తండ్రులు చేశారు కనుక మేమూ చేస్తున్నాం" అంటారు. ఇది భక్తేనా? సత్యమునే ధారణ చేసి, సత్య వంతుడవై జీవితం గడుపుతూ, సత్యంతో ఉంటే సత్యనారాయణ వ్రతం, పూజ చేసే అవసరమేముంది? వ్యవహారంలో సత్యసంధతతో జీవిస్తే నీవు సత్యనారాయణ వ్రతం చేసినట్లే. కనుక మిత్రులారా! పూర్తి విశ్వాసంతో భక్తి చేయండి. మీలో ప్రేమ భావం ఉండాలి. చూడు! భగవంతుడు ప్రత్యక్షమవుతాడు. మీ మనసులో విశ్వాసం, భక్తిభావం ఉండాలి. అంతే.

**జ్ఞాన్ దీజే జ్ఞాన దాతా జ్ఞాన్ కే భండార్ సే।**
**సహజ్ ఛుట్‌కారా మిలే సబ్ కో కఠిన సంసార్ సే॥**

దేని కారణంగా మనం ఈ సంసారబంధనాలతో వేరవుతామో అది జ్ఞానం. ఇదొక బంధనం. మాయ లోభముల వల ఇక్కడుంది. కనుక ప్రతి రోజూ భగవంతుడిని ప్రార్థించండి "ఓ భగవంతుడా! నాకు శక్తినివ్వు. నేనీ బంధనం నుండి ముక్తుడను కావాలి" అని.

**కహనే కో తో బంధముక్తి, కల్పనా మన్ కీ సహీ।**
**బిన్ దయా సతగురు కే జో మిట్‌తే నహీ హై జీతే జీ॥**

ఎవరినైనా నీ సద్గురువుగా స్వీకరించు. సత్పురుషుని సాంగత్యంలో ఉండాలి. సద్గురువు తెలివి, బుద్ధి, వివేకాల నిస్తాడు. ఆ వివేకం వల్ల నీ జీవనం సులభంగా సుగమంగా గడిచిపోతుంది. భారంగా అనిపించిన సందర్భమే తేలికైపోతుంది.

**నామ్ కా దే ఆసరా, చరణోం మె అప్నే లీజియే।**
**శబ్ద్ కీ మహిమా బతాకర్ అపనా సేవక్ కీజియే॥**

నామ మహిమ అంటే ఏమిటంటే మనిషికి శబ్ద జ్ఞానం లభించాలి. శబ్ద జ్ఞానం అంటే ఏమిటి? ఈ ప్రపంచంలో వ్యవహరించు. దానితో పాటుగా అంతరంలో శబ్ద సాధన చేయి. సద్గురువు కృపతో, ఆయన సలహాలతో శబ్దమును అంతరంలో ప్రగటం చేసుకోవాలి.

అందరికీ రాధాస్వామి.

# సాయుజ్య స్థితి

## సత్సంగం, ఏ.ఓ.సి, గేట్, సికింద్రాబాద్.

సజనీ శీల్ క్షమా చిత్ ధార్ ॥

1. జగ్ మే ఆయీ నర్ తన్ పాయా, అవసర్ మిలా అపార్ ।
సుమిరణ భజన ధ్యాన్ గురు కర్ లే, జా భవ జల్ కే పార్ ॥

2. ప్రేమ ప్రీతి కే మారగ్ పగ్ ధర్, సబ సే ప్రేమ ప్యార్ ।
తూ తో తరా చరణ లగ్ గురు కే, తార్‌దే కుల్ పరివార్ ॥

3. మీఠే వచన్ బోల్ నిత్ ముఖ్ సే, మన రహే బుద్ధి విచార్
దృష్టి హో తిల్ కే తిల్ పట్ మే సాధ్ పరమారథ్ సార్ ॥

4. గురు కా నామ్ న భూలే చిత్ సే, ఆఠ్ పహర్ హుషియార్
పరమారథ్ కా గురు హై ప్యారీ, ఐసా కర్ వ్యవహార్ ॥

5. ఆనంద్ సుఖ్ కా జీవన్ జైనా, దుఃఖ న హియే మే ధార్
రాధాస్వామీ దయా సంభల్ కర్ రహనా, ద్వేష భావ కో టార్ ॥

రాధాస్వామి

ఎవరి మనసులో దయ వుండి చిత్తం కోమలంగా ఉంటుందో వారి వాక్కు కూడా మధురంగానే ఉంటుంది. మధురమైన వాణితో ప్రార్థన చేస్తారు. పొద్దున్నే లేచి ఏ ప్రార్థన చేస్తామో దాని సంస్కారం మన వాక్కులో, మనలో వస్తుంది. మన వాక్కులో ఆ సంతులు రాసిన వాణి సంస్కారాలు రావాలి.

స్వామీజీ మహారాజ్, దాతాదయాల్ మహారాజ్, ఆది సంత్ కబీర్ సాహబ్ మొదలైన సంతుల వాణీ పఠనం చేస్తాం. వారి రచనలన్నీ సమాధి స్థితిలో ఉండి రాసినవి. దాతా దయాల్ మహారాజ్ హన్మకొండకు వచ్చేవారు. ఒకసారి అక్కడ చెట్టు కింద కూర్చుని పుస్తకం రాస్తున్నారు. ఆయన దగ్గర ఒక కలం, సిరా బుడ్డి ఉండేది. ఇప్పటిలా ఆ రోజుల్లో పెన్నులు లేవు. ఆయన ఒక ఆసనంపై కూర్చొని గంటలతరబడి రాసేవారు. ఓసారి ఆయన పదమసింగ్‌ను పిలిచి

"చాయ్ తీసుకురా" అన్నారు. పదమసింహ టీ చేసుకొని తెచ్చారు. మహారాజ్ ఆయనను చూడనే లేదు. తన రాత పనిలో తనున్నారు. కొన్ని నిమిషాలు నిశ్శబ్దంగా నిల్చున్న పదమసింహ, "హుజూర్ చాయ్ తీసుకోండి". దాతాదయాల్ తలెత్తి చూడలేదు. తేనీరు తీసుకోనూ లేదు. మరో రెండు, మూడు సార్లు పదమ్‌సింగ్ పిలిచారు. దాతా దయాల్ ధ్యాస తెగింది. ఆయన తలెత్తి పదమ్‌సింగ్ వైపు చూశారు. ఆ కళ్ళు ప్రకాశమయమై అద్భుతమైన తేజస్సును విరజిమ్ము తున్నాయి. మిరుమిట్లు గొలుపుతున్న ఆ కళ్ళవైపు చూడలేక పదమ సింగ్ తల వంచుకున్నారు. చేతిలోని కప్పు జారిపోయింది.

"నేను రాసేటప్పుడు ఉన్నత స్థితిలో, సమాధి స్థితిలో ఉంటాను" అని అన్నారట దాతా దయాల్ మహారాజ్. ఏ వచనాలు, శబ్దాలు మనం చదువుతున్నామో అవి సమాధి స్థితిలో ఉన్నప్పుడు రాసినవి. గోస్వామి తులసీదాసు రామాయణం కూడా ఇందుకు నిదర్శనమే! మన ధార్మిక, ఆధ్యాత్మిక గ్రంథాలు సాధారణ గ్రంథాల లాంటివి కాదు. ఆ గ్రంథాలలోని అంశాలు రచయిత తపశ్చర్య, నిజ అనుభవం, ఆధ్యాత్మిక రసంతో నిండి ఉంటాయి. శుద్ధ భావంతో వాటిని చదివే వారికి తప్పకుండా శుభ భావనలు, ఫలితాలు లభిస్తాయి.

నేను తొలిసారిగా సంగారెడ్డిలో ఉద్యోగంలో చేరాను. ప్రతిరోజూ ప్రాతః కాలంలో మూడు గంటలకు నిద్రలేచి సాధన చేసుకునేవాడిని. కబీర్ సాఖి చదివేవాడిని. ఒకరోజు నేను చదువుతుండగా ఒక ఫకీర్ శబ్దం వినిపించింది. ఇంటితలుపులు తెరిచే ఉన్నాయి. తలుపు దగ్గర ఏదో అలికిడి అయింది. నేను తలెత్తి చూసేసరికి ఆయన వెళ్ళిపోతున్నాడు. లేచి ఆయన వెనకే నడవసాగాను. ముందర ఆయన వెనక నేను. కొంచెం దూరం వెళ్ళాక ఆయన అదృశ్య మయ్యారు. సమయం గం. 4.30 నిమిషాలు కావస్తోంది. ఎవరాయన? ఎక్కడి నుంచి వచ్చారు? ఎందుకు వచ్చారు? ఆలోచించాను, తెలియలేదు. అప్పుడిక నేను పడుకున్నాను. కొన్ని రోజుల తరువాత భాయీజీ మహారాజ్ ఇంటికి దర్శనార్థం వెళ్ళాను. ఆయన గదిలో నాకొక ఫోటో కనిపించింది. అది ఆదిసంత్ కబీర్ ఫోటో. నేను సంగారెడ్డిలో కబీర్ సాఖి చదువుతుంటే నా ఇంటి దగ్గర నిల్చున్న సంత్ – ఫకీర్ ఈయనే అని గుర్తించాను. ఆయన వాణి చదువుతున్నాను గనుక ఆయన నాకు దర్శనమిచ్చాడు. ఎవరి పుస్తకమైనా చదువుతున్నప్పుడు

ఆ పుస్తకంలో ఆయా సంతుల సంస్కారాలుంటాయి. ఈసంఘటనే దీనికి ఋజువు. స్వామీజీ మహరాజ్ వాణి ఉంది ఇలా.

**కోమల్ చిత్త్ దయా మన్ ధారో - పరమారథ్ కా ఖోజ్ లగానా ।**
**ఇంద్రీ థాన్ విషయ కో త్యాగో, సురత్ శబ్ద మే నిత్త్ లగానా ॥**
**సార్ పదారథ్ గురు సే పావో, చరణ కమల్ మే ప్రీతి బధానా॥**

సంతుల రచనలు చదవడం వలన మీకు కూడా ఆయా సంతుల దర్శనం లభించే అవకాశం ఉంది. ఆ భగవంతుని పై ఆశ పెంచుకోండి. విశ్వాసం పెట్టుకోండి. సత్సంగీయులు ఉదయమే లేచి అభ్యాసం చేయాలి. శబ్దాలు పాడుకొనండి. సంత్‌ల సాహిత్యం చదువుకొనండి. అభ్యాసం తరువాతైనా, ముందైనా చదువు కొనండి. విశ్వాసంతో , శ్రద్ధతో చదవండి. నాకు దర్శనం లభించింది. మీకు కూడా లభిస్తుంది.

సంతుల వాణి చదివి అభ్యాసం చేస్తే అధోముఖంగా ఉన్న నీ చిత్తవృత్తి ఊర్ధ్వముఖి అవుతుంది, సురత్, చిత్తవృత్తి ఊర్ధ్వముఖి అయినప్పుడు నిన్ను ఇన్నాళ్ళు అంటి పెట్టుకొని ఉన్న విషయ వికారాలు వదిలిపోతుంటాయి. ఫలితంగా కోరికలు ఇక వేధించవు.

**హజారోఁ ఖాహిశే ఐసీ కి హర్ హోహిష్ పర్ దమ్ నికలే ॥**
**బహుత్ నికలే మేరే అర్మాన్ ఫిర్ భీ కమ్ నికలే ॥**

వాసనా రహితం కావడం గొప్ప విషయం. అధోముఖ చిత్తవృత్తులు గలవారి భావాలు వాసనలు వారిని వదలవు. మరణ సమయంలో వాసనా రహితం కావడం చాలా కష్టమైన విషయం. దాతాదయాల్‌గారి శబ్ద్ వుంది.

**రహే వాసనా నామ కో భీ న మన్ మే ।**
**కటే దిన్ మేరా భక్తీ మే అవుర్ భజన్ మే ॥**

**తజీ వాసనా అవుర్ చరణో మే ఆయా ।**
**న వ్యాపే ముఝే జగత్ కా మోహ మాయా ॥**

దౌల్తాబాద్‌లో బాలకృష్ణ అనే సత్సంగి ఉండేవాడు. అభ్యాసం చేసేవాడు. అతనికి శబ్దం కూడా ప్రకటమైంది. ఒకసారి అతనింట్లో దొంగతనం జరిగిందట. ఈ దొంగతనం గురించే అతను తీవ్రంగా ఆలోచించాడు. బాధపడ్డాడు. కొన్నాళ్ళ

తరువాత జబ్బుపడ్డాడు. మరణసమయం వచ్చినప్పుడు **అతనికి శబ్దం, ప్రకాశం** దర్శనమయ్యాయి. కానీ అతడు దానిని శబ్దప్రకాశం అనుకోలేదు. **తన జన్మ** ధన్యమైందని మురిసిపోలేదు. దగ్గర కూర్చున్న మనవడు రామకృష్ణతో **"చూడు!** ప్రకాశం! దొంగల బ్యాటరీ దే! దొంగలు బ్యాటరీ లైటు వేస్తున్నారు" **అన్నాడట.** దీని వలన ఏం తెలుస్తోంది? అతడు తన అనుభవ జ్ఞానం స్థాయి **నుండి** పడిపోయాడు.

మీకు మరో విషయం చెబుతాను. చండీగఢ్‌లో దుర్గాదాస్ ఉండేవాడు. ఆయనంటే పరమ దయాల్ జీ మహరాజ్‌కు ఎంతో ప్రేమ. మానవతా మందిర నిర్మాణ సమయంలో ఆ రోజుల్లో ఇరవై వేల రూపాయలు విరాళం ఇచ్చాడు. దీని గురించి ఆయన వీలునామాలో రాశాడు. ఆయన మహారాజ్‌కు చాలా సేవ చేశాడు. అభ్యాసంలో చాలా ఉన్నతస్థాయికి వెళ్ళాడు. అతని మరణ సమయంలో అతనితో బంధుమిత్రులెవరో "దుర్గాదాస్ ! నిన్ను పరమదయాల్ జీ మహరాజ్ జ్ఞాపకం చేశారు" అన్నారట. దానికి జవాబిస్తూ "పరమదయాల్ జీ మహరాజ్ నా దగ్గరే కూర్చుని ఉన్నారు" అన్నాడట దుర్గాదాస్. ఈ ఉదంతం అంతా పరమదయాల్ జీ మహరాజ్‌కు తెలిసింది. "దుర్గాదాస్ భవసాగర తీరం వరకు చేరి కూడా పతనమయ్యాడు. నా స్థూలరూపం ధ్యానం చేశాడు. శబ్దం లేదు, ప్రకాశం లేదు. సమాధి స్థితికి రూపం లేదు. అది రూపం లేనిది. రూపరహిత స్థితి దుర్గాదాస్‌కు రావాల్సి ఉంది. ఈ స్థితే సాయుజ్యస్థితి. ఇన్ని సంవత్సరాలు నా వెంట ఉండి కూడా అంత్య సమయంలో అతడు జారి పోయాడు" అన్నారట పరమదయాల్ జీ మహరాజ్.

సాయుజ్య స్థితిలో ఏదీ జ్ఞాపకం ఉండదు. అంత్య సమయంలో ఏ ఆలోచనా, ఊహా ఉండకూడదు. రాధాస్వామి ఒక నామం కాదు. అదొక స్థితి. అక్కడ రంగులు, రూపులు, రేఖలు లేవని రాయ్ సాలిగ్రామ్ మహారాజ్ రాశారు. దాతా దయాల్ జీ అంటారు.

"అలఖ అగమ అనామ్ కా రాధాస్వామీ నామ్ ।
త్రిలోకీ కే హై పరే రాధాస్వామీ ధామ్ ॥

వహా రంగ్ న రూప్ న రేఖా రీ,
రాధాస్వామీ నామ్ కీ బలిహారీ ॥ గురు ॥

ఈ స్థితి ఎప్పుడొస్తుంది? మనం మన కోరికలను తగ్గిస్తుంటే ఈ స్థితి రావడం మొదలవుతుంది. మనం ఇచ్ఛలలో, విషయవాసనలలో పడి ఉంటే మరణసమయంలో కూడా అవే తలపుకొస్తాయి. వాటినే స్మరిస్తాం. వ్యామోహం, మోహం వదలవు. పరమదయాల్ జీ మహారాజ్ ఈ విషయంలో చాలా జాగ్రత్తపడ్డారు. చాలాసార్లు అనేవారు, "నా వాళ్ళెవరూ లేని చోట నా ప్రాణం పోవాలి. ఎందుకంటే నాకు సన్నిహితులైన వారు చెంత ఉంటే వారిని గురించిన ఒక ఆలోచన, భావం కలిగితే నేను మళ్ళీ జన్మించవలసి ఉంటుంది" అని. ఆయన ప్రార్థన ఫలించింది. అంత్యసమయంలో పిట్స్‌బర్గ్ (అమెరికా)కు చికిత్స కోసం వెళ్ళారు. అక్కడ ఆయన బంధుమిత్రులు ఎవరూ లేరు. చూసేవారు లేరు. ఏడ్చేవారు లేరు. ఎవరివలన ఆలోచనా భావం కలుగుతుందో వారెవరూ అక్కడ లేరు. ఇదంతా ఆలోచనా, విచారం, భావం పై ఆధారపడి ఉంటుంది. సాధన, అభ్యాసం చేస్తుంటే క్రమంగా ఈ స్థితి వస్తుంది. అర్జునుడు అరణ్యవాసంలో ఒక సంవత్సరం పాటు కాషాయ వస్త్రాలు ధరించి, గడ్డాలు మీసాలు పెంచుకొని తపస్సు చేసుకోవడానికి బయల్దేరాడు. తమ చెల్లి సుభద్రను దుర్యోధనునికిచ్చి వివాహం జరిపించాలని బలరాముని కోరిక. ఒకప్పుడు బలరాముడు సుభద్రను అర్జునుని కిచ్చి పెళ్ళిచేయాలనుకున్నాడు. కానీ ప్రస్తుతం పాండవుల పరిస్థితి బాగా లేదు. అడవుల పాలయ్యారు గనుక దుర్యోధనునికిస్తే చెల్లెలు సుఖపడు తుందనుకున్నాడు. బలరాముని ఆలోచనలను శ్రీకృష్ణుడు పసిగట్టాడు. కానీ తన ఇష్టాన్నీ, చెల్లెలి ఇష్టాన్నీ చెప్పి అన్నగారిని అసంతృప్తి పరచదలచుకోలేదు. యుక్తిగా పని సాధించుకోవాలనుకున్నాడు. కృష్ణుడు అర్జునునికి వర్తమానం పంపి ముని రూపంలో ద్వారకా నగరానికి వచ్చి నందనవనంలో జపం చేస్తుండమని సలహా ఇచ్చాడు. అర్జునుడు అలాగే చేశాడు. ఎవరో మహాత్ముడు వచ్చాడని ప్రజలనుకున్నారు. బలరాముడు సైతం ఆ మునిని దర్శించుకున్నాడు. చెల్లెలు సుభద్రను అతని సేవలకై నియోగించాడు. సమయం చూసి సుభద్రార్జునులు ద్వారక నుండి వెళ్ళిపోయి పెళ్ళి చేసుకున్నారు. కృష్ణుడు ఆచరణ పై ఎక్కువ శ్రద్ధ చూపించాడు. ఎక్కువగా మాటలు అనేవాడు కాదు, చేసి చూపేవాడు. ఈ స్థితి వానప్రస్థాశ్రమం గడిపేవారికే వుంటుంది. శ్రీరాముడు ఏదైనా చెప్పాడంటే అది చేసి చూపేవాడు. కృష్ణుడు చెప్పను. చేసి చూపిస్తానని శపథం చేశాడు. కృష్ణుని స్థితి సాయుజ్యస్థితి. కృష్ణార్జునులు భోంచేస్తుంటే

లడ్డును మజ్జిగ పులుసులో కలుపుకొని తినమని అర్జునుడికి చెప్పాడంటే అర్థం చేసుకొవాలి. తీపి, పులుపులనే రుచి పరిశీలనా వివేకం ఉండకూడదు. ఎవరైనా వస్తే గుర్తుపట్టలేం. గుర్తుపట్టనందున ఆలోచనా విచారం ఉండకపోవడం వలన మన మృత్యువు కూడా సులభతరమవుతుంది. సాయుజ్యస్థితి అంతిమ స్థితి. దానికంటే ముందు సాలోక, సామీప, సారూప స్థితులు వస్తాయి. రాత్రింబగళ్ళ వివేచన ఉండదు. ఒకసారి కూర్చుంటాం. మరోసారి లేస్తాం. సమయం గురించిన, శరీరం గురించిన ధ్యాస ఉండదు. ఇదే పరమార్థం కోసం అన్వేషణ.

గురునానక్ దేవ్ అంటారు

**"తీన్ బంద్ లగాయ కర్, సున్ అనహద టంకోర్ ।**
**నానక్ సున్న సమాధి మే నహి సాంఝ్ నహి భోర్ ॥**

స్వామీజీ మహారాజ్ అంటారు

**"కోమల్ చిత్త్ దయా మన్ ధారో, పరమారథ్ కీ ఖోజ్ లగానా,**
**ఇంద్రథాన్ విషయకో త్యాగో, సురత్ శబ్ద మే నిత్త్ లగానా ॥**
**సార్ పదారథ్ గురుసే పావో, చరణకమల్ మే ప్రీతి బఢానా ॥**

మన సురత్ ఊర్ధ్వముఖం అవుతున్న కొద్దీ ఇంద్రియాల పై మనకు ఆసక్తి, మమకారం తగ్గిపోతుంటుంది. మంచి తిండి తినాలనీ, తాగాలనీ, మంచి ఖరీదైన బట్టలు ధరించాలనీ ఇచ్ఛ ఉండదు. ఆనందంలో మనసు మగ్నమవుతుంటుంది. పారవశ్యం కలుగుతుంది. చరణకమలాలంటే ఈ పాదాలు కావు. మిత్రులారా! గురుచరణాలు ఎక్కడుంటాయి? అంతరంలో వాటిని దర్శించండి. రాధాస్వామి మతంలో ప్రకాశమే గురుచరణాలు. నీవు గురుచరణాల ధ్యానం చేసి వాటిని దర్శించుకుంటే దాని కంటే గొప్పమాట మరేం ఉంటుంది? మీరు కథ చదువుతారు. ఇంటికి గురువొస్తే పళ్ళెంలో ఆయన కాళ్ళను కడుగుతారు. ఇవి బాహ్యచరణాలు. అంతరంగంలో గురుచరణాల దర్శనం చేసుకోవడం ముఖ్యం. జ్యోతి నిరంజన దర్శనం చేసుకుంటే అన్నీ లభిస్తాయి. ఇది ప్రథమస్థానం. మీ సంకల్ప శక్తి దృఢతరం అవుతుంది. మీ సంకల్పాలన్నీ పూర్తవుతాయి. మంచి విచారాలు పెట్టుకుంటే శుభకర్మలు చేస్తే కోరిక తప్పక నెరవేరుతుంది. ఎందుకంటే మనకు అనేక జన్మలు గడిచాయి. సంచిత కర్మల సంగ్రహం మనతో నడుస్తుంది. కర్మల చెల్లింపులు జరగాలి. కర్మల రుణాలు తీరాలి. దాతా దయాల్ జీ అంటారు.

"మీఠీ వాణీ బోలో ముఖ్ సే మన్ రహే నిర్మల్ శుద్ధ శరీర్ ।
జబబోలే తబ మీఠీ బానీ, బాణీ అధిక స్వాద్ ॥

ఉత్తమ పురుష కా య్హహ్ హై రీతి, రాఖ్ ధర్మ మర్యాద్ ॥

మధురమైన వచనాలనే పలుకుతున్నారు ఋషులు. సత్సంగానికి మహిమ ఉంది. గొప్పదనం ఉంది. మధురంగా మాట్లాడితే చిత్తం నుండి కాఠిన్యం, ఉదాసీనత దూరమవుతుంది. దాతా దయాల్ జీ శబ్దం వినండి.

శక్తీ కి చునర్ పహన్ లీ అవుర్ సుశీలా బన్ గయీ ।
రూఖాపన్ చిత్ సే గయా జబ్ తబ్ రసీలా బన్ గయీ ॥

చిత్ మే పరతీత్ భక్తి, మన్ దయా కా పాత్ర్ హై ।
రంగ్ గురు కా చఢ గయా రంగ్ లే రంగీలా బన్ గయీ ॥

మీఠీబానీ బోల్‌తీ హై, ప్రేమ కే రస్ మే భరీ ।
దుర్‌వచన్ క్యా నికలే ముహ సే జబ ఛబీలా బన్‌గయీ ॥

రాధాస్వామి రాధాస్వామి రాధాస్వామి గావే ।
నిత్ కౌన్ కహ సక్‌తా హై అబ తుఝ్‌కో హటీలా బన్ గయీ ॥

చూడండి, ఇక్కడ డాక్టర్ రామదేవరావు కూర్చొని ఉన్నాడు. డాక్టర్ ఏ రోగమూ లేదని చెబితే రోగికి సగం వ్యాధి దూరమవుతుంది. కానీ డాక్టర్లు అలా చెప్పరు. అలా చెబితే డబ్బులెవరిస్తారు? మిత్రులారా! తీపి అంటే మంచి. మాటలు మాట్లాడడం కూడా భక్తే. మనం చేసే భోజనంతో ఈ శరీరనిర్మాణం జరుగుతుంది. భౌతిక పదార్థంతో శరీరం ఏర్పడుతుంది. భౌతిక పదార్థం ఏర్పడి చెడిపోయినట్లే దీనితో ఏర్పడిన మన శరీరం కూడా ఏర్పడుతుంది. చెడిపోతుంది. శరీరంలో వ్యాపించి ఉన్న చైతన్యధార సమస్తశరీరంలో పని చేస్తుంది. పాలల్లో వెన్న దాగి ఉన్నట్లే దేహంలో చైతన్యశక్తి నిండి ఉంది. సురత్‌ధార శరీరంలో వ్యాపించి ఉంది. జాగ్రద వస్థలో శరీరం పని చేస్తుంది. స్వప్నావస్థలో కేవలం మనసు పని చేస్తుంది. శరీరం కాదు. ఆత్మ శబ్దంలో ఉంటుంది. అది వచ్చింది. శరీరంలో పని చేసింది. స్వప్నం నుండి సుషుప్తిలోకి వెళ్ళి పోయింది. అది మస్తిష్కంలో ఉంటుందని కొందరు, హృదయంలో ఉంటుందని కొందరు అనుకుంటారు. ఆత్మ వెళ్ళిపోతే శరీరంలో ఏదీ ఉంగదు.

ఈ శరీరాన్ని దేవతలు రూపొందించారు. అందుకే మానవ శరీరానికి

గొప్పదనం ఉంది. సమస్త దేవతలు ఇందులో నివసిస్తారు. సూర్యచంద్రులు, సరస్వతి, లక్ష్మి, విష్ణు, పరమేశ్వరుడు, ఇతర దేవతలు నివసిస్తారు. పరమేశ్వరుడు వక్షస్థలంలో వాయురూపంలో, అగ్ని సూర్యచంద్రులు మన కళ్ళలో నివసిస్తారు. ఐదు తత్వాలు సూక్ష్మరూపంలో శబ్ద, స్పర్శ, రూప, రస, గంధరూపాలలో విరాజమానమై ఉన్నాయి. ఈ ఐదు తత్వాలతో ఏర్పడి ఉన్న శరీరం మనది. మనం ఏ దేవతలనైతే పూజిస్తామో వారు రాత్రింబవళ్ళు మన సేవ చేస్తారు. వారి సేవలో పోల్చితే మన సేవ ఎంతటిది? మనం పూజిస్తాం కానీ దానితో పాటే అనాదరణ కూడా చేస్తాం. నీ పూజ ఎక్కడుంది? మనిషి శరీరంలో మన ఉద్ధారం కోసమే దేవతలు కొలువు దీరారు. నీ రక్షణ, సేవ చేస్తున్నారు. దాని వలన వారి ఉద్ధారం జరగాలని. ఏ మనిషైనా తన జన్మను వృధా చేసుకుంటే దేవతలు శాపం పెడతారు.నీవు ఎవరి వస్తువైనా అరువు తెచ్చుకొని మోసగిస్తే వారు తిడతారు. దేవతలతో సేవ చేయించుకొని భోగవిలాసాలలో గడుపుతావు. చేయవలసిన తీరులో యోగం, సద్వ్యవహారం చేయకుంటే దేవతల సేవ వ్యర్థమవుతుంది. మీరు మీ నర జన్మను ఉద్ధరించుకోవాలి. మీ శరీరం దేవతలిచ్చినది. దీనిని దురుపయోగం చేస్తే దీనిని శుద్ధి చేసి తీసుకురమ్మని అంటారు. ఇదే పునర్జన్మకు కారణం. కబీర్ అంటారు.

**ఝీని ఝీనీ ఝీని చదరియా**
**కాహే కా తానా, కాహే కీ భరనా కౌన్ తార్ సే బీనీ చదరియా ॥1॥**
**ఇంగళాపింగళా తానా భరనా సుషుమ్నా తార్ సీ బీనీ చదరియా ॥2॥**
**ఆఠ్ కమల్ దళ్ చర్ఖా డోలే, పాంచతత్వ గుణతీన్ బీనీ చదరియా ॥3॥**
**సాయీం కో సియత్ మాస్ దస్ లాగే ఠోక్ ఠోక్ కర్ బీనీ చదరియా ।4।**
**సో చాదర్ సుర పరముని ఓఢే, ఓఢ్ కే మైలా కర్ దీనీ చదరియా॥5॥**
**దాసీ కబీరా జతన్ సే, ఓఢే జ్యూం కీ త్యూం ధర్ ఝీనీ చదరియా ॥6॥**

దేవతలు, అవతార పురుషులు కూడా ఈ చాదర్‌ను అనగా దుప్పటిని మురికి చేశారు. ఇక మనమెంత? మన పరిస్థితేమిటి? ఇది కర్మఫలం. "నేను నా దుప్పటిని కప్పుకున్నాను. ఎలా యజమాని అనగా భగవంతుడు ఇచ్చాడో అలాగే శుభ్రంగా ఉంచాను" అంటాడు కబీర్. ఆయనే మరో శబ్దంలో ఇలా అంటారు.

**హమ్‌నే భీ నారీ కీ పర్ వికార్ న జానా**

**నటనీ క్యా నయనా మట్‌కావే తోరే కబీరా హాథ్ న ఆవే ॥**

కబీర్ ఎలా అవతరించాడో, ప్రకటమయ్యాడో అలాగే గుప్తమయ్యాడు అంతర్థానమయ్యాడు. పూర్ణిమరోజు కమలపత్రంలో కబీర్ కనిపించాడు.

**చౌదహ సౌ పచ్‌పన్ సాల్ గయే, చంద్రవార్ ఏక్ ఠాఠ్ హుయే ।**
**జ్యేష్ఠ శుద్ధ బరసాయత్ కే దిన్, పూర్ణమాసీ కే తిథి ప్రగట్ భయే ॥**

**లహర్ తలాబ్ మే కమల్ ఖిలే, తహాం భాను కబీరా ప్రకాశ్ భయే ।**
**ఘన్ గరజే అబహమ్ అవగత్ చలే ఆయే ॥**

**ఇస్ మాయా నే జగ్ భర్‌మాయా, మేరా భేద్ న పాయే ।**
**నా మేరే జనమ్ నా గర్భ్ బసేరా బాలక్ హోయె దిఖలాయె ॥**

**కాశీ పుర్ మే జంగల్ డేరా, తహాం జులాహనే పాయే ।**
**నా మేరే గుణ ధర్మ, పుణ్య నాహి మైహూం జ్ఞాన్ అపారా ॥**

**ఆతమ్ రూప ప్రగట్ నిజ జగ్ మే సోయీ నామ హమారా ॥**

**నా మేరే అస్తీ రక్త నహీం చరమా, హమ్ తోశబద్ ప్రకాశీ ।**
**దేహ అపార్ పార్ పురుషోత్తం, కహే కబీర్ అవినాశీ ॥**

కబీర్ సాహబ్‌కు వృద్ధాప్యం వచ్చింది. కాశీలో మరణించేవారికి ముక్తి లభిస్తుందని కాబోలు కబీర్ కాశీలో ఉన్నాడని ఎవరో ఎగతాళి చేశారట. కాశీలో మరణించడం వల్ల ముక్తి ప్రాప్తించేలా ఐతే జీవితమంతా చేసిన రామధ్యానం వృధాయేనా? నేను మగహర్‌కు వెళ్తాను" అని కబీర్ మగహర్‌కు వెళ్ళారు. అక్కడే పాంచభౌతిక దేహాన్ని త్యజించారు. మగహర్‌లో మరణిస్తే గాడిద జన్మ వస్తుందంటారు. రామనామస్మరణ వలన మరుజన్మ ఆధారపడి ఉంటుందే తప్ప కాశీలోనో, మగహర్‌లోనో మృతి చెందడం వలన తేడా రాదని లోకానికి చెప్పాడాయన.

గురునానక్ శబ్దం ఉంది ఇలా–

**"సారీ ఉమర్ తప్ కియో కాశీ । అంత్ భయ్ మగహర్ కే బాసీ ॥**
**కాశీ మగహర్ ఏక్ సమాన్, ముయే కబీరా రమతే రామ్ ॥**

మేం ఆచారాల ప్రకారం కబీర్ కర్మకాండలు నిర్వహిస్తామంటూ హిందువులు, మా రివాజు ప్రకారం ఖననం చేస్తామని ముసల్మానులు వాదించసాగారు.

అంతలో అక్కడి నుండి ఓ వృద్ధ ఫకీర్ వెళ్తూ, "మూర్ఖులారా? హిందూ ముసల్మానుల ఐక్యత కోసం జీవితమంతా కృషి చేసి, ఇరువర్గాలను మేల్కొలిపిన మహానుభావుడు చనిపోతే మీరు కలహించుకుంటున్నారా?" అన్నాడు. కబీర్ దేహం పై కప్పి ఉన్న దుప్పటిని తొలగించారు. అక్కడ పువ్వుల రాశి కనిపించింది. హిందువులు ముస్లిములు వాటిని చెరిసగం పంచున్నారు. కబీర్ సాహెబ్ శరీరమనే దుప్పటిని పవిత్రంగా ఉంచాడు. ఆ అప్పు తెచ్చుకున్న వస్తువును దాని యజమాని ఐన భగవంతునికి యథాతథంగా అప్పగించాడు.

మిత్రులారా ! మన జీవనం సంతోషంగా గడవడానికి నాలుగు అంశాల పై శ్రద్ధ చూపాలి. (1)సత్ భావం (2)సత్ నామం (3) నత్సంగం (4) సత్ గురువు. మనసును పవిత్రంగా ఉంచుకొనండి. శుభ సంకల్పాన్ని ధారణ చెయ్యండి. నీలో వచ్చే ఏ ఆలోచన ఐనా శుభప్రదమైనదై ఉండాలి. ప్రయత్నించండి. మంచి కర్మలు అవుతాయి. శుభవిచారాలతో, శుభ భావాల వలన నీ ప్రాపంచిక జీవనం బాగుంటుంది. నిన్నెవరైనా కష్టపెట్టినా వారి పట్ల నీలో సద్విచారాలు, సత్ భావాలే ఉండాలి. అశుభ చింతన ఉండరాదు. దాతా దయాల్‌జీ పరమ దయాల్ జీ ని మేల్కొల్పడానికిలా చెప్పారు.

**దూజీ కథా సునావూం ఫకీరా, కాన్ ఇధర్ లా భాయీ ।**
**మై ఫకీర్ కా ప్రేమీ సేవక్, త్యాగ్ హృదయ దుచితాయీ ॥**

**సాధూ కోయీ నౌకా చఢ బైఠా, సంగ్ మే నర్ బహు తేరా ।**
**దుష్ట అభాగీ దేఖ కే సాధూ, ఉపజా క్రోధ గంభీరా ॥**

**హన్సీ ఉడాయా ధూమ్ మచాయా, మారా సిర్ పర్ లాఠీ ।**
**ఫటాసిర్ సాధు కా భాయీ, సాజ్ సాజ్ మే ఠాఠీ ॥**

ఒక సన్యాసి నౌక పై కూర్చుని వెళ్తున్నాడు. చాలా మంది యువకులు కూడా కూర్చున్నారు. ఒక యువకుడు సాధువును అపహాస్యం చేయసాగాడు. అవమానించసాగాడు. ఆ సాధువు మౌనంగా సహించాడు. దీని వలన యువకులు సంతృప్తి చెందలేదు. ఒకదు సాధువు చేతిలోని తంబురా లాక్కొని ఆయన తలపై మోదాడు. దెబ్బ గట్టిగా తగిలి రక్తం స్రవించసాగింది.

**హుయీ ఆకాశవాణీ తబ ఐసీ, సాధు హై మూర్ఖ కో ప్యారా ।**
**మై సాధు కా సహజ సనేహీ ఛిన్ పల్ కా రఖ్‌వారా ॥**

ఉలటూం నావ దుబావూం, సబ కో యహ అనర్థ నహీం భావే,
క్యోం కోయీ అపరాధీ బనకర్, మేరా సాధు సతావే ॥

"నేను నౌకను బోర్లా పడేలా చేస్తాను అని ఆకాశవాణి వినిపించింది. నా సాధువుని ఎవరైనా కష్టపెడితే సహించను. సాధువు అవమానాన్ని, కష్టాన్ని నేను భరించను"

వాణీ సున్‌కర్ సాధు దుఃఖీ ఛాయా బోలా చతుర సుజానా
తూ దయాల్ హై మేరా సాంయీ, అగమ అనామ అమానా ॥

జీవ నిబల జ్ఞానీ మూరఖ్ మాయా ఫంద్ ఫంసానే - యహ నహీం
సమఝే సారా తత్వ కో, భూల్ భరమ్ భర్‌మానే ॥

దయా దృష్టికర్ ఉన్‌హే చౌ తాదే భావ జతాదే
అపనా - మేరాజైసా ఉన్హే బనాదే దయాకా దేకర్ కిన్‌కా ॥

సాధూ సంగ్ కా ఫల్ నహీం హానీ, లాభ్ సాధు సంగ్ స్వామీ,
మేట్ భరమ్ అజ్ఞాన్ జీవ కా చరణ సరోజ నమామీ ॥

సన్యాసి వినమ్రంగా వినతి చేశాడు. నావలో మంచీ చెడు వారంతా ఉన్నారు. ఇందుకు నిర్దోషులకు శిక్షపడటం అన్యాయం. నీవు దయతో వీరి బుద్ధిని మార్చు. బుద్ధిని నిర్మలం చేయి. నావను ముంచే అవసరం లేదు.

సున్ ఫకీర్ హోజా ఫకీర్ అబ రూప్ సంభారే అప్నా ।
జగ్ మే ప్రాణీ తేరే రూప హై మేట్ దే ఉన్ కా తపనా ॥

తేరా రూప హై అద్భుత్ అచరజ్ తేరీ ఉత్తమ దేహీ ।
జగత్ కళ్యాణ్ జగత్ మే ఆయా, పరమదయాల్ సనేహీ ॥

మరొక కథ చెబుతాను. విక్రమాదిత్య మహారాజు చాలా సుందర, సద్గుణ, సంపన్నుడు. ధీర వీర గంభీర స్వరూపుడు . అతడి పై మోహం పెంచుకుందొక స్త్రీ. ఆమె తన కోరికను ఆయనతో పరోక్షంగా చెబుతూ "మహారాజా ! నాకు మీ వంటి పుత్రుడు కావాలి" అంది. అంటే ఆయన తనను పెళ్ళాడితేనే గదా ఆయన వంటి పుత్రుడు ఆమెకు కలుగుతాడు. అది అర్థం చేసుకున్న మహారాజు ఎంతో చాకచక్యంగా సమాధానం చెప్పి తప్పించుకున్నాడు. ఎలాగంటే, "నేను నిన్ను వివాహం చేసుకుంటే నా లాంటి పుత్రుడు పుడతాడో లేదో ఏం చెప్పగలం?

కనుక నన్నే నీ పుత్రుడనుకో. కనుక అమ్మా ! నన్ను నీ కొడుకుగా స్వీకరించు" అన్నాడు.

మిత్రులారా ! జీవనాన్ని చక్కదిద్ది నిర్మించడానికి మూలం సద్భావం. ఈ సద్భావం సులభంగా రాదు. దీనికై సత్‌నామం అవసరం. స్మరణ, ధ్యానం చేసి మన మనసును పవిత్రం చేసుకోవాలి. మన సురత్‌ను సుషుమ్నానాడిలో పై మజిలీలపై, స్థానాలపై నిల్పాలి. ఇది మన నామస్మరణ; ధ్యానములలో పవిత్రం అయ్యాక పై నుండి శబ్దం వినిపిస్తుంది. ఆ శబ్దాన్ని వినడం సత్ నామం, భజన. ఎవరైనా వింటారా ?. ఇది సత్సంగంలోనే అర్థమవుతుంది. తనకేదైనా సమస్య వస్తే తను ధ్యానంలోకి వెళ్తానని అంతరవాణిని వింటానని మహాత్మాగాంధీ అనేవాడు. సత్‌నామం వినేవారి మనసులో సత్‌భావం ఉంటుంది. సత్‌నామం యొక్క గుర్తింపు సత్సంగంలో లభిస్తుంది. సద్గురువు సన్నిధిలోకి ఏ సామగ్రి తీసుకువెళ్ళాలి? సత్‌నామం, సత్సంగం, శ్రద్ధ, విశ్వాసం, ప్రేమభావం తీసుకువెళ్ళాలి. ఖాళీ చేతులతో పోరాదు. ఈ పవిత్ర హృదయంలో మనిషి నామం సంపాదన కొంచమైనా చేస్తే అతని జీవితం మారిపోతుంది. మిత్రులారా! జీవనాన్ని మార్చటం వలన సంతోషం లభిస్తుంది. ఆనందం లభిస్తుంది. ఇదీ సాధన. ఒకవేళ మనం నేటివరకు జీవనాన్ని కోల్పోతే ఏం ఫర్వాలేదు. ఇప్పుడు తెలిసింది కనుక ఇప్పటినుండి ఈ నియమాలపై నడిచే ప్రయత్నం చేస్తే మన జీవితంలో సంతోషం అవశ్యం లభిస్తుంది. ఆనందం లభిస్తుంది.

**ఆనంద్ తో ఆనంద్ మే లఖో, ఆనంద్ హై అపనా రూప్ ।**
**ఆనంద్ కా సాధన్ కరో, ఛోడో భరమ్ కా కూప్ ॥**

అందరికీ రాధాస్వామి.

# లక్ష్యం కోసం

## దయాల్ స్వరూప్ ఆనందరావు మహారాజ్ సత్సంగం

## హన్మకొండ - శివరాత్రి 1987

రాధాస్వామి.

సజ్జనులారా! ఈ రోజు శివరాత్రి పర్వదినం. దాతా దయాల్ గారి జన్మదినం కూడా! ఆయన సాహిత్యంలో రత్నాలు, వజ్రాలు నిండి ఉన్నాయి. మన ఆయువు

సమాప్తమవుతుంది. కానీ మనం మొత్తం వాటిని చదవజాలము. అర్థం చేసుకోలేము. వాటిని పూర్తిగా ఆచరించజాలము. నేను ప్రస్తుతం 76 సంవత్సరాలవాడిని. మొత్తంకాదు గదా రూపాయిలో ఒక అణాపాటి సాహిత్యం కూడా చదవలేదు. కానీ ఆ ఒక్క అణాభాగం చదవటం వలన నా జీవితం సంతోషంగా గడిచింది. దాతా నాకు గురుపదవి ఇవ్వలేదు. మధ్యలో గురుపదవి జగడాలలో పడి ఆయన సాహిత్యం చదవడానికి కుదరలేదు. ఆయన ఆజ్ఞను ఉల్లంఘించాను. ఈ గురు పదవిలో ఏం దాగి ఉంది?

**చల్ గిరివర్ కైలాస్ జో తూ సచ్చా పంథాయీ !**

శివరాత్రి ని గురించి దాతాదయాల్ గారి అభిప్రాయాలను మీరు విన్నారు. మహా పురుషులు వెళ్ళిపోతారు. కానీ వారి వాణి మనకు మార్గం చూపిస్తుంది. ఈ రోజు శివుని వ్రతం చేయాలి. అనగా మనిషి తన ఇంద్రియాలతో సద్వ్యవహారం చేయాలి. శబ్ద ఆనందం ఉంది. ప్రియమైన సజ్జనులారా ! మానవుడే భగవంతుని రూపం. దాతా దయాలుని శబ్దం ఒకటి ఉంది. "హమ్ జై సే బన్ ఆయా" మానవుడే దేవత. మానవునికి మార్గదర్శనం లభించకుంటే ఈ మానవుడే దానవుడై భూమిపై ఉత్పాతం చెలరేపుతాడు. నేడు మనిషి పథభ్రష్టుడయ్యాడు. మనిషికి సత్యమైన మార్గం చూపటం, అతని అంతరంలో దాగి ఉన్న అద్భుతశక్తిని చూపించి సాక్షాత్కారం చేయించవలసి ఉంది. నేడు మనం విదేశీ పాశ్చాత్య సభ్యతా ప్రభావంతో ఆకర్షణశీల శక్తి వైపు వాలిపోతాం. కానీ మన ఋషులు చాలా గొప్పవారు. దాతాదయాల్ నాకు నామదానమిచ్చారు. నామదానం ఏమిటి? అంతరంగంలోని శక్తిని వెలికిదీయగల పద్ధతి. శాలువా కప్పి చెవులో ఊదటం నామదానం కాదు. నామదానం తరువాత ఎవరు అడుగుతారు? ఎవరు పట్టించుకుంటారు? నామదానం ఇచ్చేవారికి తనెవరో తెలియదు. నామదానం పొందేవారు తమ అనుభవాలను తరచుగా చెప్పి గురువు ద్వారా మార్గదర్శనం చేయించుకోవాలి. సాధనా సంపన్నులు కావాలి. భగవంతుడు మనను దేవత కంటే ఉత్తములను చేశాడు. కానీ మనం ఆ ఆదర గౌరవాలను నిలబెట్టుకోలేదు. దానవులమవుతూ పోయాం. దేవతలు మన లోపల నివసిస్తారు. మనం వారి పూజను బయట చేస్తాం.

**శివ ద్రోహీ మమ దాస కహావే । సో నర సపనేహు మోహీ న భావే ॥**

శివద్రోహి ఎవరు? ఇంద్రియాలతో సద్వ్యవవహారం చేయనివారు. ఇంద్రియాలతో సద్వ్యవవహారం చేసినవారు శివునికి అభిషేకం చేసే అవసరం లేదు.

**చల్ గిర్‌వర్ కైలాస్ జో తూ సచ్చా పంథాయీ ।**

ఘటం లేక మస్తిష్కం లోపల దారి ఉంది. అది భ్రూమధ్యం నుండి ప్రారంభ మవుతుంది. కైలాసం ఏమిటి? కైల్ =ఆనందం ; అస్ =ఉండటం. అనగా ఆనందంలో ఉండటం కైలాసం. ఋషులు, మునులు ఈ మార్గమునే చూపారు. ఈ మాటే అర్జునునితో శ్రీకృష్ణుడు చెప్పాడు.

నీవు శరీరంలో ఉండి ఆనందంలో ఉండగలుగుతావా? శరీరధారికి ఆనందం లభించగలుగుతుందా? శరీరధారి జంతువు వలె రోజంతా పని చేస్తాడు. అతనికి ఆనందం లభిస్తుందా? సంతులంటారు శరీరంలో ఉండేంత వరకు నీకు ఆనందం లభించదు. సంత్ తుకారామ్ అంటాడు – " ప్రపంచంలో సుఖం లభిస్తుందా? శరీరంలో ఉంటూ ఆనందాన్ని కోరుకుంటే ఈ సుషుమ్ననాడి ద్వారా బ్రహ్మాండంలోకి ప్రవేశించాలి. "జాగ్రదవస్థలో మనం పని చేస్తాం. అలసి నిద్రిస్తాం. స్వప్నావస్థలో శరీరం నిద్రిస్తుంది. మనసు మేల్కొని ఉంటుంది. స్వప్నమును దాటిపోయాక ఘటం యొక్క మార్గం ప్రారంభమవుతుంది. ఈ శరీరానికి తొమ్మిది ద్వారాలు ఉన్నాయి. రెండు కళ్ళు, రెండు చెవులు, రెండు ముక్కు రంధ్రాలు, ఒక నోరు, కింద రెండు ఇంద్రియ గుదా చక్రాలున్నాయి. వీటి ద్వారా శరీరశక్తి నష్టమవుతుంది. కన్నుతో మంచి, చెడు చూస్తాం. నాలుకతో ఎక్కువగా మాట్లాడుతుంటాం, రుచులు చూస్తుంటాం. వీటి వలన శక్తి తగ్గుతుంది. మనసు చంచలం అవుతుంది. స్వామీజీ మహారాజ్ అంటారు.

**చేతో మేరే ప్యారే, తేరే భలే కీ కహూ ।**
**గురు తూ పురా ఢూంఢ్ తేరే భలే కీ కహూం ।**
**జీవ దయా తూ పాల్ తేరే భలే కీ కహూం ॥**

**కడవా బచన్ మత్ బోల్ తేరే భలే కీ కహూం ।**
**వచన్ తాన్ మత్ మార్ తేరే భలే కీ కహూం ॥**

**కామ క్రోధ కో త్యాగ్ తేరే భలే కీ కహూం ।**
**భోజన్ బహుత్ న ఖా తేరే భలే కీ కహూం॥**

**సురత్ శబ్ద మతి లే తేరే భలే కీ కహూం ।**
**దసవే ద్వార్ సమావో తేరే భలే కీ కహూం ॥**

జాగ్రదవస్థలో ఇంద్రియాలతో ఎంత తక్కువగా పని తీసుకుంటే అంత మంచిది. ఇంద్రియాలు బలపూరితమవుతాయి. నీవు నీ అంతరంలోకి వెళ్ళగలుగుతావు. అలసి నిద్రిస్తావు. స్వప్నం, సుషుప్తి స్థితులలోకి వెళ్తావు. ఇక్కడి నుండి మనకు ఆహారం లభిస్తుంది. గుడ్లు తిను మాంసం తిను అని డాక్టర్లు చెబుతారు. వీరు విదేశీ ఏజెంట్లు. బలం ఆహారంతో కాదు. అమీ యొక్క ఆహారంలో లభిస్తుంది.

**గగన్ మండల్ మే ఊర్ధ్వ ముఖ్ కువా భర్ భర్ పియా ॥**

అగస్త్య ఋషి ఏడు సముద్రాల నీళ్ళు తాగాడు. వామనుడు మూడు అడుగులతో సమస్త బ్రహ్మాండాన్ని కొలిచాడు. ఈ శక్తి ఎక్కడినుండి వచ్చింది? దాతా దయాల్ అంటారు. "ఒక లక్ష్యం కోసం తిను. లక్ష్యం కోసం నడువు. ఒక లక్ష్యం కోసం జీవించు" (Eat to the purpose. Walk to the purpose. Live to the purpose) అని. సాధారణ మనిషికి ఈ ద్వారాలను మూసివేసే రహస్యం తెలియదు. వీటిని తక్కువగా ఉపయోగిస్తే మనసు అధిక చంచలం కాదు. మనసుని భ్రూమధ్యంలో నిలిపితే నవద్వారాలు మూసుకుంటాయి. సావన్ సింగ్ జీ మహారాజ్ అంటారు. "తొమ్మిది ద్వారాలు దాటండి. పదవ ద్వారం పై సద్గురువు లభిస్తాడు" అని.

భ్రూమధ్యంలో నామస్మరణ చేయటం వలన, రూపం ధ్యానం చేయటం వలన అంతరంలో పై శబ్దాన్ని వింటే ఈ తొమ్మిది ద్వారాలు స్వయంగా మూసుకుపోతాయి. స్మరణ, ధ్యానం చేయటం వలన ఏ స్థితి వస్తుందో అది హరిద్వారం అయి వుంది. ఆదే సహస్రదళకమలం లేదా సహస్రారం. ఇక్కడ హరిద్వారంలో హరి యొక్క ద్వారంలో స్నానం చేయి సంతోషం ఇచ్చే స్థానం. ఇది కలియుగం. అనాచారాలు చాలా అవుతాయి. మనిషి ఎంతలా తనను తాను ఆపినా కర్మలు జరిగిపోతుంటాయి. ఈ చెడు సంస్కారాల ప్రభావం ఈ మనసుకై పడుతుంది. స్మరణ, ధ్యానం చేసేటప్పుడు ఇవి ముందుకు పోనీయవు. ఎపుడైతే స్మరణ, ధ్యానం పరిపక్వమవుతాయో అప్పుడు పై నుండి అంతర ధ్వని వస్తుంది. ఆ అంతరధ్వనిని వినటమే భజన. ఇది నీ చేతిలో లేదు. ఎవరో

ఒక అదృష్టవంతునికి అంతరంలో ధ్వని వినిపిస్తుంది. ప్రకాశం, శబ్దం వ్యక్తమవుతుంది. ప్రకటమవుతుంది. అతనికి సంతోషమవుతుంది. ఆనందం లభిస్తుంది. ఈ సుఖం లభించగానే ప్రాపంచిక సుఖభోగాల విచారం తొలిగి పోతుంది. దీనితో పాటే సుఖదుఃఖాల ఆలోచనా విచారం కూడా మరిచిపోతాడు. ఒక గంట సేపు అభ్యాసం చేస్తే ఒక సెకను లేక రెండు సెకనుల పాటు ఈ స్థితి వస్తుంది. ఇది మన సుఖదుఃఖాలను మరిపిస్తుంది.

"సర్వ దుఃఖాన్ నివృత్తి పురుష పురుషార్థాః పరమానంద ప్రాప్తిః"

ఇక్కడ అభ్యాసం చేసే వారి చెడులు, లోపాలు, అవమానాలు అన్నీ వదిలిపోతాయి

**చల్ గిరీ వర్ కైలాస్ జో తూ సచ్చా పంథాయీ ।**
**హరి కీ పౌడీ హరిద్వార్ చఢ్ సహస్ కమల్ దల్ ఘాటీ ॥**
**రుద్రనేత్ర కో ఖోల్ అంతర్ మే సమఝ్ లే జగ్ కీ భాటీ ॥**
**ఆజ్ తేరీ బన్ ఆయీ ॥ చల్ ॥**

భ్రూమధ్యంలో స్మరణ ధ్యానం చేస్తూ ముందుకు సాగిపో. సహస్రదళ కమలంలో అభ్యాసం చేసే మనిషి ఎప్పుడూ అనుత్తీర్ణుడు కాలేడు. దాతా దయాల్ తో నామం తీసుకున్న తర్వాత మెట్రిక్ సెకండ్‌క్లాస్‌లో పాసయ్యాను. భ్రూమధ్యంలో సంకల్పం చేసి ప్రయత్నం చేయవలసి వుంటుంది. కానీ సహస్రదళ కమలంలో సంకల్పం చేస్తే చాలు మీ కోరికలు వాటికవే నెరవేరుతాయి. విద్యార్థులకు భ్రూమధ్యం, సహస్రదళ కమలం, త్రికుటి వరకు జ్ఞానం చాలు. సహస్రదళ కమలం సంకల్పశక్తికి కేంద్రం. వైజ్ఞానికులు శాస్త్రవేత్తలు ఇక్కడి నుండే శక్తిని పొంది తమ సిద్ధాంతాలు రాస్తారు. రామకృష్ణ పరమహంస గురుముఖ శిష్యుడు వివేకానందుడు డబ్బులేకున్నా అమెరికాకు వెళ్ళాడు. హిందూ ధర్మ దర్శనమును సమస్త ప్రపంచానికి చాటాడు. ఇక్కడి సాధనతోనే ఈ శక్తి ప్రాప్తించుకున్నాడు. ఋషులు, మునులు ఈ రహస్యాన్ని తెలుసుకొని విగ్రహారాధన సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. ఇది అనుభవ విషయం. నేను సికింద్రాబాద్ లో సత్సంగ హాలు నిర్మించాలని సంకల్పం చేశాను. దాతాదయ సత్సంగీయుల ఉదారత, ప్రేమభావంతో డబ్బు వచ్చింది. భవన నిర్మాణం జరిగింది. కానీ సత్యవంతులమై ఉండాలి.

జగ్‌మగ్ జ్యోత్ ప్రకాశే ఘట్ మే, జ్యోతిర్లింగ ఆకారా ।

జ్యోత్ జ్యోత్ మే జ్యోతి కా దర్శన్ । జ్యోతి మే జ్యోత్ కా పసారా ॥
జ్యోతి మే జ్యోతి సమాయీ ॥చల్॥

దమరూ శబ్ద కీ గూంజ్ పరఖ్ సున్ భ్రూమధ్య ఆసన్ దారీ ।
వ్యాపే జోర్ శూర్ కహాఁ, ఛిన్ పల్ ప్రేమ ప్రతీత్ సంభాలీ ।
ఘంటా శంఖ బజాయీ ॥ చల్ ॥

సురత్ కే అర్ఘ జ్యోతిర్లింగ కా దరస్ పరస్ తత్ కాలా ।
స్మరణ భజన ధ్యాన్ కాలే హాథ్ త్రిశూల్ నే భాలా ।
రూప మే మన్ కో లగాయా ॥ చల్ ॥

కాశీలో విశ్వనాథుడు రాతిలింగరూపంలో ఉన్నాడు. హరిద్వార్‌లోనూ అంతే! ప్రేమశ్రద్ధకోసం ఋషులు ఈ లీలా రచన చేశారు. సాధారణ ప్రజలు ఈ రహస్యాన్ని అర్థం చేసుకోజాలరు. ఎందుకంటే బుద్ధిమంతులు చాలా తక్కువగా ఉంటారు. సామాన్యులను భక్తి మార్గంలోకి తీసుకురావడానికి సగుణ భక్తి మార్గం చూపించి విగ్రహారాధన అనే ఆలోచనా విచారం ఇప్పించారు. దీని వలన లోకులు భక్తి భావనలోకి వచ్చి తమ జన్మ బాగు చేసుకుంటారు.

లింగం ఏమిటి? పై నుండి వచ్చే సురత్ ధార లింగాకారంలో ఉంటుంది. జ్యోతి మరియు ధార మన అంతరంలో ఉన్నాయి. హరి యొక్క ద్వారం మన అంతరంలో ఉంది. సహస్రదళ కమలంలో ఉంది. బ్రహ్మాండం యొక్క జ్యోతిర్లింగం కాశీ, హరిద్వార్‌లలో ఉంది. డాక్టర్‌గారూ ! మీరు సహస్రదళ కమలంలో ఆసనం వేసుకోండి. మీ దర్శనమాత్రం చేత రోగి బాగవుతాడు. వారికి ఉపశాంతి లభిస్తుంది. ఒక సత్సంగి లింగారెడ్డి బంధువు రోగగ్రస్థుడయ్యారు. కాన్సర్‌తో బాధపడుతూ ఆసుపత్రిలో చేరారు. కారు పంపారు. వెళ్ళి అతడిని చూశాను. చేతితో నిమిరాను. తరువాత తెలిసింది అతడు బాగయ్యాడని . ఇదతని విశ్వాసం, అతని శ్రద్ధ. దాతాకృప. ఈ సాధన మానవుని దేవుణ్ణి చేస్తుంది. నేను ఈ రోజు ఉదయం అతని దగ్గరికి వెళ్ళానని ఇక్కడే కూర్చున్న రామకోటిరెడ్డి పొద్దున చెప్పాడు. నేను అలా వెళ్ళలేదు. నా రూపం లో పరమాత్మ దర్శనం అతనికి కలిగింది.

ఉత్తర ప్రదేశ్‌లో చునార్‌లో డాక్టర్ సత్‌నామ్ సింహగారుంటారు. పరమదయాల్ మహారాజ్ ఆయన దగ్గరకి తరచుగా వెళ్ళేవారు. ఆయన ఆదేశానుసారం ఎంతో ప్రేమగల సత్సంగి అయిన ఆ డాక్టర్‌గారు తమ ప్రాంగణంలో నిల్చుంటారు. రోగులు ఆయనను దర్శించుకుంటారు. ఆరోగ్య లాభం పొందుతారు. ఇది ధ్యానం మహిమ. ఆయన దృష్టితో రోగికి లాభం కలుగుతుంది.

శంకరం పేటలో ఓ తల్లి ప్రసవ వేదన పడుతున్నది. నేను రావాలని తన కూతురు అంటోందని ఆమె తండ్రి నాకు ఉత్తరం రాశాడు. ఆశీర్వాదమిచ్చాను. సుఖప్రసవం కలిగింది. ఈ మాటే పరమదయాల్ మహారాజ్ జీవనమంతా వివరించి బోధించారు. మీ శ్రద్ధ, భక్తి మా రూపంలో రక్షిస్తుంది. జన్మ జన్మాంతరాల కర్మలు నశించిపోతాయి. ఎవరైనా త్రికుటిని దాటకుంటే 84 లక్షల చక్రం నుండి తప్పించుకోజాలరు. మన సురత్ త్రికుటిలోకి వెళ్తుంది. కానీ నిలబడదు. కనుకనే ఋషి ఆశ్రమంలో ఉండి ఈ విద్యను ప్రజలు నేర్చుకునేవారు. చిన్నతనంలో జరిగే వివాహం వలన ఇంద్రియాలతో మనం సద్వ్యవహారం చేయలేదు. ఈ సాధన వలన మనకు మరో జన్మ మంచిదే లభిస్తుంది. సాధన చేయకుంటే నీచ యోనులలో 84 లక్షల చక్రంలో చిక్కుబడి ఉండాల్సి వస్తుంది. సాధన వలన మీ మనో కామన పూర్తవుతుంది. ఇంత సాధన చేశాక కూడా పరమదయాల్ జీ మహరాజ్ అనేవారు నేను అక్కడికి వెళ్ళి స్థిరపడలేను అని. ఆయనకు తన బలహీనత తెలుసు. నేనడిగితే అన్నారు. "ఆనంద రావు ! ఇప్పుడు మనం ఋషి జీవనంలో లేం. చిన్నతనంలో రెండేసి పెళ్ళిళ్ళు జరిగాయి. విషయవికారాలనుభవించాం. రెండవది నా జన్మనిచ్చిన తల్లి దండ్రుల ద్వారా వచ్చిన బలహీనతను నేనెలా దూరం చేయగలను?" అనేవారు.

మిత్రులారా! ఇవాళ శివరాత్రి. కళ్ళు తెరవండి. సాధన పెరిగినకొద్దీ కర్మలు నశిస్తాయి. సిరిసంపదలు ప్రాప్తిస్తాయి. సాధన సంపన్నుడే సర్వసంపన్నుడు. మా ఆఫీసులో ఫిదాహుసేన్ ఉండేవాడు. నా మాట విని అతడు మాంసం తినటం వదిలేశాడు. సాధన ప్రారంభించాడు. జ్యోతి కనిపించింది. "ఫిదా హుసేన్! ఈ శరీరం ఇక ఉండదు" అని ఓ రోజు నా నోటి నుండి అప్రయత్నంగా వెలువడింది. "ఎందుకు?" అన్నాడు. "ఇప్పుడిక సాధనకు అనుకూలంగా నీ

శరీరం లేదు. ఇప్పుడిక ఈ శరీరం పనికి రాదు. భగవంతుడు మరో దేహంలో జన్మనిస్తాడు" అన్నాడు. కొన్ని రోజుల తరువాత ఒకటవ తేదీ వచ్చింది. వేతనం దొరకగానే ఎప్పటిలాగే పది రూపాయలు తీసిచ్చాడు. మర్నాడు పుల్లారెడ్డి దుకాణానికి వెళ్ళి మిఠాయి తిందామని. కానీ అతడు చనిపోయాడని రెండవ రోజు తెలిసింది. తన తండ్రి మరణించాడని అతని పుత్రుడు వచ్చి చెప్పాడు. నేనతన్ని ఓదార్చాను. ఆ పది రూపాయలు అతనికి ఇచ్చాను.

**చల్ గిరివర్ కైలాస్ జో తూ సచ్చా పంథాయీ ।**

కైలాసం ఏమిటి? ఇది ఆనందం యొక్క స్థానం. సాధన చేసేవారు ఆనంద సాగరంలో ఉంటారు. స్మరణ ధ్యానం చేస్తూ చేస్తూ నీ అదృష్టం తెరుచుకుంటే అంతరంలో ధ్వని వినిపిస్తుంది. అనహద ధ్వనిని వింటే నీవు ముందుకు పోగలుగుతావు.

హుజూర్ పీరేముగాఁ మహారాజ్ అంటారు

**"బజాయేఁ దగ్ మగానే కీ ఉడ్‌గయా బాలాయే అర్ష్ పర్ష్"**

ఇటూ అటూ వ్యాపించే బదులు అది పైకి ఎగిసిపోతుంది. సంవత్సరాల అభ్యాసం తరువాతనైనా ధ్వని ప్రగటమైతే జన్మ జన్మల సంస్కారాలు నశించవు. మనం ఏం చేయగలం?

**జగమగ్ జ్యోతి ప్రకాశే ఘట్ మే జ్యోతీ లింగ ఆకారా ।**
**జ్యోతి జ్యోతి మే జ్యోతి కా దర్శన్ జ్యోతి మే జ్యోతి కా పసారా ॥**
**జ్యోతి మే జ్యోతి సమాయీ ॥ చల్ ॥**

ధ్వని ప్రగటమైనప్పుడు తళతళమని మెరిసే ప్రకాశం ఘటంలో దర్శనమిస్తుంది. ప్రకాశం వలన ఆనందం కలుగుతుంది. భ్రూమధ్యంలో ఒక జ్యోతి, సహస్రదళ కమలంలో లక్షలాది జ్యోతులు అన్నీ కలసి త్రికుటిలో కలిసి పెద్ద సూర్యుని దర్శనం అవుతుంది. 1923లో నామదానం సమయంలో దాతాదయాల్ దయతో సూర్యదర్శనం లభించింది. మళ్ళీ 1958 లో సూర్యదర్శనం లభించింది. నీవొక వేళ సాధన చేస్తే నీ ఆచరణ కూడా మెరుగుపడుతుంది. ధనం లభిస్తుంది. యశస్సు, కీర్తులు లభిస్తాయి.

అష్టసిద్ధి కా నిధి కీ ఖానీ భక్తిముక్తి సుఖ దాయీ ।

**రాధాస్వామీ నామ్ జో హిత్ సే లేవే, లహే ధన్ ధామ్ బడాయీ ॥**

ఆయన దయవల్ల నేనివాళ సంపన్నుడను. తిండీ, బట్టకు కూడా కరువు ఉండేదొకప్పుడు. కానీ నేడు సుఖంగా ఉన్నాను. మీకు కూడా లభిస్తుంది.

**దమరూ శబ్ద కీ గూంజ్ పరఖ్ సున్ భ్రూమధ్య ఆసన్ డారీ.**
**వ్యాపే జోర్ శోర్ తహాఁ క్షణ్ పల్ ప్రేమ్ ప్రతీత్ సంభాలీ**
**ఘంటా శంఖ బజాయీ ॥ చల్ ॥**

త్రికుటికి పైన ఏ సాధకుడు అభ్యాసం చేస్తాడో అతని మనోకామన పూర్తవుతుంది. సంతోషం లభిస్తుంది. కర్మలు తొలగి నశిస్తాయి. కానీ త్రికుటి నుండి బయటపడటం కష్టం. నేను బయటపడలేదు. కానీ విశ్వాసం ఉంది. ఈ జన్మలో కాకుంటే వచ్చే జన్మలో బయట పడతాను. ఓ సత్సంగీయులారా! నేను సత్సంగం చేయిస్తుంటాను. గురువాజ్ఞను పాటిస్తుంటాను. పరమాత్మ యొక్క అన్వేషణ, చిరునామా నా అనుభవాల ఆధారంగా చెబుతుంటాను. మీ సేవ చేస్తుంటాను. మీ ఆశీర్వాదం వలన త్రికుటిని దాటి ముందుకు వెళ్ళడానికి భగవంతుడు మరో మంచి శరీరం ఇస్తాడు. మృత్యువు వచ్చినా నేను స్థిరంగా ఉన్నాను. ఎప్పుడైనా నేను సత్సంగం దౌరా పై బయల్దేరితే "ఏమైనా అయితే" అని ఇంట్లో అంటారు. "సత్సంగీయులు నా దేహాన్ని ఇంటికి చేరుస్తారు. ఇంట్లో ఉంటే చనిపోనా" అని చెబుతుంటాను. "నా శవాన్ని తీసుకు వెళ్ళి ఇంట్లో చేర్చమని చెబుతుంటాను" సత్సంగీలతో చెబుతాను.. "ఎవరైనా ప్రభుత్వోద్యోగి ఉద్యోగంలో పని చేస్తూ చనిపోతే ప్రభుత్వం అతనికి కొన్ని సౌకర్యాలు, ప్రత్యేక ప్రయోజనాలు ఇస్తుంది. నేను సత్సంగం చేస్తూ చేస్తూ చనిపోతే భగవంతుడు నాకు మంచి శరీరాన్ని ఇవ్వడా? త్రికుటిలోకి చేరాక సాధకుడు అయ్యో! అయ్యో అని ఆందోళన చెందడు. సంతృప్తి, సంతోష ధనం ప్రాప్తిస్తుంది. త్రికుటి లోకి చేరాక అరుణవర్ణంలో ఎర్రని సూర్యుని దర్శనం కలుగుతుంది. భ్రూమధ్యంలో ఘంటా శంఖముల ధ్వనిని విను. సహస్రదళ కమలం పై డమరు, మృదంగం విను. త్రికుటి పై ఓంకార ధ్వని ఉంది. సున్న్ మహాసున్న్ రారంగ్ సారంగ్ ధ్వని అవుతుంటుంది. ఇక మానస సరోవరం, విచారాల, ఆలోచనల సరోవరం. భఁవర్‌గుఫాలో వంశీ ధ్వని, వీణానాదం వినిపిస్తుంది. ఈ శబ్దమును వినటం వలన సత్వగుణం, తమోగుణం, రజోగుణముల త్రిగుణాత్మక ప్రభావం ఆ సాధకునిపై పడదు. సత్వగుణ ప్రభావం ప్రాతః కాలంలో, రజోగుణం యొక్క

ప్రభావం పగటిపూట, తమోగుణం యొక్క ప్రభావం రాత్రిపూట పడుతుంది. సత్వగుణం సమయంలో మనం సాధన చేస్తే సత్వగుణ ప్రభావం పెరుగుతుంది. మనం ఊర్ధ్వముఖులమై పైకి వెళ్ళిపోతాం. తమోగుణం, రజోగుణముల ప్రభావం తగ్గుతుంది. దాని వలనే కామ, క్రోధ, లోభం మొదలైన వాటి ప్రభావం తగ్గుతుంటుంది. ఎవరూ కామ, క్రోధ, లోభం, మోహములను అదుపులో ఉంచరు. తమోగుణం సమయంలో తమోగుణం ప్రభావం జోరుగా ఉంటుంది. సత్వగుణం ప్రభావం ఉన్నా అతడు ఏమీ చేయజాలడు. ఎందుకంటే సత్వగుణముకు స్వాగతం చేయలేదు గనుక.

**సురత్ కో అర్ష్ మే జ్యోతిర్లింగ్ కా దరస్ పరస్ తత్కాలా ।**
**సుమిరణ భజన ధ్యాన్ కర్ లే హాథ్ త్రిశూల్ కా భాలా ॥**
**రూప్ మే మన్ కో లగాయా ॥ చల్ ॥**

త్రిశూలం ఏమిటి? శూలానికి అర్థం నొప్పి. ఆది దైవిక, ఆధ్యాత్మిక, భౌతికములనే మూడురకాల దుఃఖాలే త్రిశూలం. సాధనతో ఈ స్థితి లోకి వచ్చిన తరువాత ఈ మూడు రకాల దుఃఖాలు దూరం అవుతాయి.

**నంది వాహనకర్ ఆసవారీ ఊర్ధ్వ వృత్తి చిత్ లానా ।**
**పర్వత్ కో సాధ్ పార్వతి మతి సంగ్, తబ్ సమఝ్ గురు జ్ఞానా ।**
**రహే సమతా లవ్ లాయీ ॥ చల్ ॥**

శివుని చేతిలో డమరు, త్రిశూలములు ఉన్నాయి. శివుని వాహనం నంది. నీవు డమరు శబ్దం వింటావు. త్రికుటి పై ఓం శబ్దం వింటావు. నీ త్రివిధ తాపాలు, దుఃఖాలు వాటికవే నశించిపోతాయి.

ఇదే శివుని త్రిశూలం. నందివాహనం అంటే అర్థం ఆనందపు పై కూర్చోవటం. సదా ఆనందంలో ఉండాలి. దుఃఖంతో దుఃఖితులం కాకూడదు. సుఖంలో సంతోషపడకూడదు. సుఖం, దుఃఖం సమం అవుతాయి. ప్రపంచం పై మమత నశించి ఆధ్యాత్మిక సమత వచ్చేస్తుంది.

**పర్వత్ కీ ఆకార్ అటల్ బన్, సంగ్ భూత్ బైతాలా ।**
**రాగ్ సుహానా అద్భుత్ సున్ సున్**
**మనోహర్ తానా । అనహద్ ధున్ సుఖదాయీ ॥ చల్ ॥**

శివభగవానుడు భూత, బేతాళుల మధ్య ఉంటాడంటారు. భూత

బేతాళులెవరు? ఇవి పిశాచాలు. పంచభూతాలు. ఆకాశం, జలం, పృథ్వి, వాయువు అగ్ని. పృథ్వి మరియు నీటితో వచ్చే శబ్దం స్వరం, తాళం లేకుండా ఉంటుంది. మనం గాలి నీరు పృథ్వీల మధ్య ఉన్నాం. మన నాలుగు వైపులా ఈ పంచమహాభూతా లున్నాయి. ఆ ధ్వని అనహదం యొక్క ధ్వని కాదు. అనహద ధ్వనిని ప్రగటం చేసుకున్నవారు బ్రహ్మానందాన్ని పొందారు. వారికి బ్రహ్మానందం కలిగింది. అనహద ధ్వని వింటూ వింటూ ప్రాణం ఎగిరిపోతే అది ఉత్తరాయణం అవుతుంది. ఎవరి ప్రాణం చెవుల ద్వారా, కళ్ళ ద్వారా, మలమూత్రాదుల మార్గాల ద్వారా వెళ్ళిపోతే అది దక్షిణాయనం అనవచ్చు. స్వామీజీ మహారాజ్ ధ్యానంలో, సమాధిలో వెళ్ళిపోయారు. సురత్‌ను పైకి అధిరోహింపజేశారు. పరమదయాల్ జీ ఆపరేషన్ సమయంలో ఎన్నోగంటలు తన సురత్‌ను అధిరోహింప జేసి పెట్టాడు. తన మనోవృత్తిని క్రిందికి రానీయలేదు. ఆయన జీవితాంతం చేసిన సాధన అంత్య సమయంలో పనికి వచ్చింది. ఆయన సాధన అభ్యాసం చేశాడు. శరీర శక్తి తోడ్పడితే మరణించేటప్పుడు ఉత్తరాయణంలోకి వెళ్ళిపోతారు. ఈ సాధనలో అమీరస్ అనగా అమృతమును ప్రాప్తింపజేసుకొని సుఖంగా ఉంటావు. ఇహలోకంలో యశస్సు, పరలోకంలో ఆనందం లభిస్తుంది.

అందరికీ రాధాస్వామి

# సూర్య దర్శనం

## దయాల్ ఆనందరావు మహారాజ్-సత్సంగం
## గురుపూర్ణిమ - కరీంనగర్ 1985

**గురుఃబ్రహ్మ గురుఃవిష్ణు గురుఃదేవో మహేశ్వరః**
**గురుర్ సాక్ష్ పరబ్రహ్మ తస్మై శ్రీ గురవేనమః ॥**

**మంత్రమూలం గురుర్వాక్యం పూజామూలం గురుపదం ।**
**ధ్యానమూలం గురుర్మూర్తి మోక్షమూలం గురుకృప ॥**

సఫలత చదువుకున్న అమ్మాయి. మనిషి స్వతంత్రుడా కాదా? అతడేది కావాలనుకుంటే అది చేయగలడా అనే ఆలోచన ఆమెకు కలిగింది. ప్రశ్న చాలా

బాగుంది. మనిషి తను ఏది కావాలంటే అది చేయగలడు. మనసు వశంలో ఉంచుకున్నవారే మనుషులు. ఎవరిలో మానవ శక్తి ఉందో వారు మనుష్యులు.

**గురుపశు వేద పశు, త్రియా పశు, పశు సంసార్ ।**
**మనుష్ తాహి జానియే జా మే వివేక్ విచార్ ॥**

మానవుని సృష్టి ఎలా జరిగిందని మనం ఆలోచిస్తుంటాం. మన తల్లి దండ్రులు ఈ బ్రహ్మాండంలో ఉన్న ఆహారాన్ని భోం చేశారు. ఖనిజ పదార్థాలు వనస్పతి ద్వారా ప్రాప్తించిన శాకాహారాన్ని మనం తింటాం. నక్షత్రాల ప్రభావంతో, సూర్యరశ్మి ప్రభావంతో అన్నం ఉత్పన్నమవుతుంది. పొలాలకు నీరు పెడతాం. దానిపై సూర్యచంద్రుల కిరణాలు, నక్షత్రాల ప్రభావం పడుతుంది. మన తల్లిదండ్రులు ఏ ఆహారం తీసుకున్నారో దానితో రసం ఏర్పడింది. వీర్యం తల్లి గర్భంలో చేరినందున మన పుట్టుక జరిగింది. కనుక మన లోపల సూర్యచంద్రులు, ఆకాశంలో నక్షత్రాలు, గ్రహాల సంస్కారం పడుతుంది. మనం ఏ వాతావరణంలో జన్మిస్తామో, పెరుగుతామో దాని ప్రభావం మనపై ఉంటుంది. ఒకసారి అనుకూల సంస్కారాలు మరోసారి ప్రతికూల సంస్కారాలు పడుతుంటాయి. ఉదాహరణకు తల్లి దండ్రులు సజ్జనులు. గ్రహాల సంస్కారాలు అనుకూలంగా ఉన్నాయి. కానీ వాతావరణంలోని సంస్కారాలు వ్యతిరేకంగా ఉన్నాయి. ఉన్న మంచి సంస్కారాలు చెడుసంస్కారాల కారణంగా అణగి పోయాయి. వాతావరణ ప్రభావం వలన దొంగలతో కలసి బందిపోటు దొంగగా మారాతారు. తినటం, తాగటం వంటి అలవాట్లు కారణంగా చెడు సంస్కారాలు ఉప్పొంగాయి. తల్లిదండ్రులు మంచివారే ! కానీ సమాజం ప్రభావం చెడుగా ఉండడం వలన జీవితంలోని అత్యధికభావం చెడులో వ్యర్థంగా కరిగిపోయింది. మన సాంగత్యం మంచివారితో జరిగినపుడు ఓ మహాపురుషుని సాంగత్యంలోకి వచ్చి సత్సంగం విన్నప్పుడు, ఆ సత్పురుషుడు మనను చేరదీసినపుడు మన చెడు ప్రభావం గురించి తెలుసుకున్నాం. మనం ఎంత పాపులం అని పశ్చాత్తాపపడతాం. మనం ఆ మహాపురుషుని శరణం పొంది కొత్త జీవితం ప్రారంభించాం.

**"ఆప్ ఆప్ కో ఆప్ పహచానో"**

నన్ను చూడండి. నేను చిన్నతనంలో చాలా పోకిరివాడిని. తల్లి దండ్రులు

నాతో విసిగిపోయారు. ఇరుగు పొరుగు స్త్రీలు నీళ్ళ కడవలు తీసుకు వెళ్తుంటే నేను కంకరరాళ్ళతో వాళ్ళ తల పై ఉన్న కుండల్ని పగలగొట్టేవాడిని. "నువ్వు పుట్టకపోయినా బాగుండు" అనేవారు నా తల్లిదండ్రులు. చెడు వాతావరణం, చెడుసాంగత్యం ప్రభావం ఇది.

ఆ తరువాత కొన్నాళ్ళకు దాతాదయాల్ మహారాజ్ వచ్చారు. భాయిజీ మహరాజ్ ఇంట్లో ఆయన సత్సంగం విన్నాను. నాకు చాలా పశ్చాతాపం కలిగింది. సత్సంగం ముగిశాక అలాగే నిల్చున్నాను. "ప్రసాదం దొరక లేదా? నిలబడే ఉన్నావేం?" అన్నారు దాతాదయాల్‌జీ. "మహరాజ్! మీతో మాట్లాడాలి. సందేహాలున్నాయి" అన్నాను. "ఏమిటో చెప్పు" అన్నారు దాతాదయాల్. "మీ సత్సంగాలు మూడు విన్నాను. మనసులో అద్భుతమైన శక్తి ఉందన్నారు. చెడు ప్రభావాల కారణంగా ఆ శక్తి అణగదొక్కబడి ఉందని మీరన్నారు. ఆ చెడు అలవాట్లు ఎలా తొలిగిపోతాయి? వ్యక్తి జీవితం వృధా అవుతుంది గదా! అతని శక్తి వృద్ధి పొందడం లేదు" అన్నాను. దాతాదయాల్‌జీ ముఖం వెలిగింది. "ఆ శక్తిని మనం ఎలా వెలికి తీయగలం అంటే గురువును ఆశ్రయించాలి" అన్నాడాయన మీసాలు సవరించుకుంటూ. "మిమ్మల్నే నా గురువుగా స్వీకరిస్తాను. మిమ్మల్ని ఆశ్రయిస్తున్నాను" అన్నాను. "రేపు పొద్దునే ఐదు గంటలకు రా " అన్నారాయన. మర్నాడు ఉదయం ఐదు గంటల కంటే ముందే ఆయన దగ్గరికి వెళ్ళాను. అక్కడ గోవిందరావు, మాణిక్ రావు, జగదేవరావులున్నారు. మా నలుగురికి దాతాదయాల్ జీ నామదానమిచ్చారు. అప్పుడే నన్ను అభ్యాసానికి కూర్చోబెట్టి సూర్యదర్శనం చేయించారు. మన అంతరంలోనే సూర్యుడున్నాడు. ప్రకాశం ఉంది. శబ్దం ఉంది. నా ముఖం మెరవసాగింది. దాతాదయాల్ నాతో, "రేపటి నుంచి నీకిక ఈ సూర్యుడు కనిపించడు. ఇప్పుడు నీలో శక్తి ఉందని నీకు విశ్వాసం కలిగింది గదా! ఇక పైన నీకు నీ సంపాదనతో అంటే నీ ధ్యాన సాధన వల్లనే నీవు సూర్యదర్శనం చేసుకోగలుగుతావు. ప్రకటం చేసుకోగలుగు తావు. 1935లో నామదానం తీసుకున్నాను. 1958లో నాకు మళ్ళీ సూర్యదర్శనం కలిగింది. అంటే దాదాపు 23 సంవత్సరాలు పట్టిందన్నమాట.

భాయిజీ మహారాజ్ నన్ను ప్రతి అడుగూ నడిపించారు. మొదట్లో నా

అభ్యాసం కుదిరేది కాదు. దాతాదయాల్ కు " మహారాజ్! అభ్యాసం కుదరటం లేదు" అంటూ ఉత్తరం రాశాను. దానికి ఆయన జవాబుగా, "అభ్యాసం చేయడం ఆపేయ్. ఆఫీసు పని మనసు పెట్టి చెయ్యి " అని రాశారు. అలా మూడు సంవత్సరాలు గడిచాక మరో ఉత్తరం రాశాను. "మహారాజ్ నా స్థితి ఏమవుతుంది? నేను మళ్ళీ అభ్యాసం ప్రారంభించనా?" అని అడిగాను అందులో. దాతాదయాల్ అనుమతినిస్తూ ఉత్తరానికి జవాబు రాశారు. అది నా దగ్గర ఇప్పటికీ ఉంది. చెప్పేదేమిటంటే మనకు మంచి, చెడు సంస్కారాలు లభించి ఉన్నాయి. చెడు సాంగత్యం, చెడు సంస్కారాల వలన మనం చెడుగా మారతాం. మంచి వారి సాంగత్యంలో, మంచి సంస్కారాలు వెలికి వచ్చి మనం మంచి వారమవుతాం. ఇప్పుడు మనిషి ఎక్కడ స్వతంత్రంగా ఉన్నాడు?

రత్నాకరుడు ఓ బందిపోటు. నారద మహర్షి వచ్చి అతనికి మంచి సంస్కారాలిచ్చాడు. అతడు వాల్మీకి మహర్షి గా మారాడు. రామాయణం రాశాడు. బిడ్డా! మనం స్వతంత్రులముకామా? అనుకూల వాతావరణం లభించినపుడే మనం మంచి వాళ్ళమవుతాం. చెడు వాతావరణంలో చెడు పరిశీలనలో ఉంటే మనం కూడా చెడువారిగా మారతాం. మనిషి లోపల మంచి, చెడు సంస్కారాలుంటాయి. అనుభవజ్ఞుడైన మహాపురుషుని వెంట ఉండి విచారణ చేస్తే, అంతరశక్తి రహస్యం బోధపడుతుంది. అప్పుడతడు మెల్ల మెల్లగా స్వతంత్రుడు కావడం మొదలవుతుంది.

**ఘట్ మే కర్ దర్శన్ గురు కా, ఘట్ కీ మహిమా జాన్ లే।**
**పిండ్ మే బ్రహ్మాండ్ హై, సత్సంగ్ కర్ పహచాన్ లే ॥**

పిండంలో ఉన్నదంతా సమస్త బ్రహ్మాండంలో ఉంది. బ్రహ్మాండంలో ఉన్నదంతా మనిషిలో ఉందనేదే రహస్యం. పిండంలో బ్రహ్మాండం ఉంది. ఇది దాని నమూనా. ఏదైనా భవనమో, ప్రాజెక్టో నిర్మాణం చేయబోయే ముందు దానికొక నమూనా నిర్మిస్తారు. ఐదుతత్వాలు సూక్ష్మరూపంలో మనసు లో ఉన్నాయి. శరీరంలో మూలాధారం పృథ్వీస్థానం. ఇక్కడి నుంచి మలవిసర్జనం జరుగుతుంది. జననేంద్రియ స్థానం జలస్థానం. ఇక్కడి నుంచి మూత్రవిసర్జనం జరుగుతుంది. తరువాత పైన నాభిస్థానం. ఇక్కడ ఆహారం జీర్ణమవుతుంది. జఠరాగ్ని అంటారు. ఇది అగ్నిస్థానం. తరువాత ఇంకొంచెం పైన వక్షస్థలం వాయుస్థానం. కంఠంలో ఆకాశతత్వం. ఇది శబ్దస్థానం. శబ్దం నుండి తత్వం వెలువడుతుంది. మళ్ళీ తత్వం శబ్దంలో లయమవుతుంది. ఉదాహరణకు ఆకాశం

నుండి వాయువు, వాయువు నుండి అగ్ని, అగ్ని నుండి జలం, జలం నుండి పృథ్వి వెలువడుతుంది. అంత్య సమయం వచ్చినపుడా పృథ్వి జలంలో, జలం అగ్నిలో, అగ్ని వాయువులో, ఇవన్నీ ఆకాశ శబ్దం తత్వంలో విలీనమవుతాయి. ఇదే మన మృత్యువు. మనిషి మరణించే ముందు మూలాధారచక్రపు మట్టి ముద్దవుతుంది. పృథ్వి, జలం అగ్నిలోకి వచ్చి కలుస్తాయి. చంద్రాయణం వస్తుంది. కళ్ళు నిర్జీవమవుతాయి. మనిషి మరణిస్తాడు. ఇవి శరీరంలో స్థూలరూపంలో ఉన్నాయి. మనసులో సూక్ష్మరూపంలో ఉన్నాయి. సూక్ష్మరూపంలో పృథ్విస్థానం భ్రూమధ్యస్థానం. జలస్థానం సహస్రదళ కమలం. అగ్నిస్థానం త్రికుటి. వాయుస్థానం సున్న్, మహాసున్న్‌లు. ఆకాశస్థానం భంవర్ గుఫా భ్రమరేంద్రం. ఆ తరువాత స్థానం సత్యం. కారణ దేహంలో అలఖ, అగమ, అనామ, రాధాస్వామి ధామ స్థానములున్నాయి. ఇదే పరమాత్మ నివాసస్థానం. ఇక్కడికి చేరిన మనిషే స్వతంత్రుడు.

**రవి కో తేజ్ ఘటే నహీ, జో ఘన్ జాయె ఘమండ్ ।**
**సంత్ బచన్ పల్ టే నహీ, పలట్ జాయె బ్రహ్మాండ్ ॥**

ఇక్కడికి చేరుకున్నవారు సద్గురువవుతారు. పరమాత్మ సైతం సద్గురువు ఆజ్ఞ పై నడుస్తాడు. ఇక్కడిదాకా చేరని వారు తమ అలవాట్లకు బానిసలవుతారు. అలాంటి వారు ఏడుస్తారు. నవ్వుతారు. వారికి దుఃఖం కలుగుతుంది. సంతోషం కలుగుతుంది. జన్మిస్తారు. మరణిస్తారు.

**కబీర్ ధారా అగమ కీ సతగురు దయీ లఖాయ్**
**తాహి ఉలట్ సుమిరణ్ కరో స్వామీ సంగ్ లగాయే ॥**

శిఖాస్థానం నుండి చైతన్యధార వస్తున్నది. పరమాత్మ నివాసం ఇదే. వేదాలలో "తత్ శిఖాయా మధ్యే పరమాత్మా వ్యవస్థితే" అని చెప్పబడింది. నీ శిఖా స్థానంలోనే పరమాత్మ నివసిస్తాడు. మరణించినపుడు శరీరం వదిలిపోతుంది. మనసు కూడా వదిలిపోతుంది. అంతరంలో శబ్ద ప్రకాశాలున్నాయి. ఆ శబ్దాన్ని, అనహద నాదాన్ని ఈ చెవులతో వినజాలం. ఆ ప్రకాశాన్ని ఈ కళ్ళతో చూడజాలం. మీరు సాధన చేసినపుడు త్రికుటి పైన ప్రకాశం చూస్తారు. శబ్దం వింటారు. మనం సురత్ చెవులతో ఆ శబ్దాన్ని వింటాం.

గురువు ఆధ్వర్యంలో సాధన చేస్తే అంతరంలో ఆయన చేయూతనిస్తాడు. చెడు అలవాట్లు వాటంతటవే వదిలిపోతుంటాయి. భోగులు, విషయాసక్తత కలవారు, ప్రాపంచిక సంపదలలో, ఆకర్షణలలో మోహం గలవారు ఆ మార్గంలో నడక ప్రారంభిస్తే నెమ్మదినెమ్మదిగా అన్నీ వదిలిపోతుంటాయి. శరీరం వదిలిపోతుంది. త్రికుటి వరకు శరీరం ఉంటుంది. ఇంద్రియాలుంటాయి. త్రికుటి తరువాత మనసే ఉంటుంది. ఆ తరువాత అది కూడా సమాప్తమవుతుంది. స్మరణ చేస్తూ మనసు అలసిపోతుంది. చంచలం నుండి నిశ్చలం అవుతుంది. మనసును పైకి నడిపించే యత్నంలో సురత్ ధార ఊర్ధ్వముఖంగా నడవడం ప్రారంభిస్తుంది. అది సురత్ వశం అయిపోతుంది. మెల్లమెల్లగా దానికి స్వతంత్రం రావటం మొదలవుతుంది. పురాణాలలో అనేక ఉదంతాలు కన్పిస్తాయి. సతీ నర్మద కథ మనకు తెలుసు. ఆమెను ఆమె తండ్రి ఒక కుష్టురోగి కిచ్చి పెళ్ళి చేశాడు. ఆమె పతి పరాయణురాలు. ఆమెకు జ్ఞానం, వివేకం ఉన్నాయి. తన నుదుట కుష్టురోగి రాసిపెట్టి ఉన్నాడు కాబోలు! విధి రాతను ఎవరు తుడిచి వెయ్యగలుగుతారు అనుకుంది. ఆమె అతనికి అన్ని సేవలు చేసేది. ఫలితంగా ఆమెకు సిద్ధిశక్తి చేకూరింది. శుభ విచారం, శుభకర్మ మనిషిని బలవంతుల్ని చేస్తాయి. అశుభవిచారం, అశుభకర్మ బలహీనం చేస్తుంది. మనసు చంచలంగా ఉన్నవారు ఏడుస్తారు. భయపడతారు. ఆత్మబలం కలిగినవారు, మంచి పని చేసే వారు, మంచివారి సాంగత్యంలో ఉండేవారి మనసులో ఒకానొక శక్తి వచ్చేస్తుంది. ఈ మార్గంలో నడిచేవారి చెడు అలవాట్లు తమకు తాముగా వదిలిపోతుంటాయి. నేను సచివాలయంలో పనిచేసేవాడిని. ఫిదాహుసేన్ అనే ఉద్యోగి ఉండేవారు, “కళ్ళజోడు పెట్టుకొని ఫైలు చూస్తున్నా కొన్నిసార్లు మీ ధ్యాస మరెక్కడో ఉంటుంది పిలిచినా పలకరు” అని నన్నడిగాడొకరోజు. “సోదరా ! నన్ను మరిచిపోయిన స్థితిలో ఉంటాను”. అన్నాను. “నాకు కూడా ఆ పద్ధతి సాధన విధానం చూపించండి” అన్నాడతను. “అందుకు ఆహారపుటలవాట్లు మార్చుకోవలసి ఉంటుంది” అన్నాను. “చెప్పండి. మాను తాను” అన్నారు. “మాంసం తినటం మానేయాలి. మాంసాహారులు ఈ మార్గం పై నడవజాలరు” అన్నాను. ఆరు నెలల తరువాత “నేను మాంసాహారం మానేశాను. నాకు దయచేసి సాధన నేర్పించండి” అన్నాడు. పునాది వేయడానికి కొన్ని హితవులు చెప్పాను. 'అల్లాహు' అనే నామం జపస్తూ, స్మరిస్తూ సాధన చేయమని ధ్యాన విధానం

బోధించాను. అతడు సాధనలో నిమగ్నమయ్యాడు. అతని కారణంగా అతని కుటుంబ సభ్యులలోనూ మార్పు వచ్చింది. అతని జీవన విధానం మారింది. కానీ అతని శరీరం సాధనకు అనుకూలంగా లేదు. ఒక రోజన్నాను- "ఫిదాహుసేన్ ! ఇపుడిక ఈ శరీరం ఉండదు. ఐదారు రోజుల తరువాత ఒకటవ తేదీన జీతం దొరికింది. అతడు నాకు పది రూపాయలిచ్చి అన్నాడు. "మనం ఇద్దరం మిఠాయి తిందాం. ఇంటికి వెళ్తే నా భార్య డబ్బు తీసుకుంటుంది. మళ్ళీ రూపాయలివ్వదు" అని అతడు వెళ్ళిపోయాడు. తరువాత తెలిసింది అతడు చనిపోయాడని. అతని వృత్తి స్థానంలో నిమగ్నమైంది శరీరం అనుకూలంగా లేదు. అతడు మరణించ లేదు. అతడు శరీరాన్ని మార్చాడు. ఆత్మ శరీరాన్ని మారుస్తుంటుంది. మన బట్టలు మాసిపోతే కొత్త బట్టలు తొడుగుకుంటాం. ఎవరైతే ఈ మార్గంలో నడుస్తారో మొదట వారి శరీరం వదిలి పోతుంది. ఈ మండలాన్ని వదిలి సత్యంలోకి పోతుంది. మనసు కూడా వదిలిపోతుంది. స్వతంత్రు డవుతాడు. ఎవరైతే తమలో అంతర్ముఖులై శరీరం, మనసులను విడిచి తమలో తాము లయం అవుతారో వారే స్వతంత్రులు. ఇలా చేయజాలని వారు బంధనంలో ఉన్నారు. మనసు యొక్క దాసులు, ఇచ్ఛలకు కామనలకు దాసులు.

అందరికీ రాధాస్వామి.

# 2005లో దాతాదయాల్ సాహిత్య ప్రచురణార్థం ఆర్థిక సహకారం అందించిన వారు

1. శ్రీ మంచిరాల రామదాసుగారు, ఖానాపురం ............................ 250/-
2. శ్రీ ఐతా వీరేశం గారు, దౌల్తాబాద్ ........................................ 200/-
3. శ్రీ జాలి రాజిరెడ్డిగారు, కన్నాపురం ........................................ 116/-
4. శ్రీ మాదా వీరభద్రయ్యగారు, మెట్‌పల్లి ........................................ 116/-
5. శ్రీ ఆచార్య ఈశ్వరయ్యగారు, శ్రీమతి శాంతమ్మగారు, హైద్రాబాద్ ....... 100/-
6. కుమారి కీర్తిగారు, నిజామాబాద్ ............................................ 101/-
7. శ్రీమతి శోభగారు, కోహీర్ ................................................. 101/-
8. శ్రీ గంగారాంగారు, శ్రీమతి శకుంతలగారు, మైలారం ...................... 51/-
9. శ్రీ జె. చంద్రయ్యగారు, నిజామాబాద్ ........................................ 51/-
10. శ్రీమతి ఏ. చంద్రబాయిగారు, నిజామాబాద్ ................................ 51/-
11. శ్రీ దాగోజీరావుగారు, మహబూబ్‌నగర్ ........................................ 51/-
12. శ్రీమతి బద్దెవారు సరోజన, శ్రీ మాధవరావుగారు, ఎడపల్లి ................ 51/-
13. శ్రీమతి లక్ష్మి ఎల్లయ్యగారు, నిజామాబాద్ ................................... 51/-
14. శ్రీమతి విజయలక్ష్మిగారు, కేరాఫ్ చంద్రమ్మ, హైద్రాబాద్ .................. 50/-
15. శ్రీమతి గంగమణి గారు, సైదాబాద్, హైద్రాబాద్ ............................ 51/-
16. శ్రీ జి. నారాయణగారు, కొన్యాల ............................................ 51/-
17. శ్రీ సిరిగాదె కిష్టయ్యగారు, రాజమణిగారు, కోనాపూర్ ..................... 51/-

***

రాధాస్వామి



## శ్రీ దాత్రిక సత్యనారాయణ-శ్రీమతి లక్ష్మమ్మ దంపతులు

శ్రీ దాత్రిక సత్యనారాయణగారు దయాల్ ఆనందరావు మహారాజ్ గారికి సన్నిహితుడు. భక్తుడు. అనేక సంవత్సరాలు ఆయన వెంట ఉండి సత్సంగాలను రికార్డు చేశారు. వాటిని పుస్తకంగా మలచి సత్సంగీయులందరికీ అందించాలన్న శుభసంకల్పంతో ఈ గ్రంథ ప్రచురణ కార్యానికి శ్రీకారం చుట్టారు. లోగడ వినతి ప్రార్థన, దాతాదయాలుని ఏడు వచనములు ప్రచురింపచేశారు. ప్రస్తుతం అత్యంత శ్రద్ధాభక్తులతో, ఉదార హృదయంతో దయాల్ ఆనందరావు మహారాజ్ సత్సంగాలను అనువదింపచేసి, అచ్చు వేయిస్తున్నారు. వారికి సద్గురువు సంపూర్ణ ఆశీస్సులు అందించాలనీ, ఆయురారోగ్యాలను ప్రసాదించాలనీ కోరుకుంటున్నాం.

**- బూరుగు సూర్యప్రకాశ రావు, అధ్యక్షులు**

**శివసాహిత్య ప్రకాశన మండలి**

**ప్లాట్ నెం:7, ఏ.ఓ.సి. గేట్, వెస్ట్ మారేడ్‌పల్లి, సికింద్రాబాద్**

రాధాస్వామి

[illegible] స్వరూప్ ఆనందరావు మహారాజ్

# వాగమృత వర్షిణి

(సత్సంగముల సంకలనం)

అనువాదం

**జ్యోతిరాణి**

ప్రోత్సాహకులు

[illegible] ఆనందరావు మహారాజ్

[illegible] శివమంగళ సింగ్ మహారాజ్